సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

RNI No. APTEL 2015/ 66622

# రాజధాని వార్తలు

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

అమరావతి సోమవారం 19 - ఆదివారం 25 డిసెంబర్, 2016 సంపుటి : 2 సంచిక 13 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | Whatsapp No: 9440662699 | పేజీలు 8 వెల : రూ. 5.00

వివరాలు 2లో...



రైల్వే బాదుడు

వివరాలు 3లో...



రైలు నడిపిన తొలి మహిళ

వివరాలు 4లో...



మాంసాహారాన్ని మానండి

వివరాలు 7లో...



కార్పొరేట్ వర్గాల కోసం ప్రజలు బలి

వివరాలు 8లో...



అంతర్జాతీయ ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సదస్సు



క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఢిల్లీ విమానాశ్రయంలో సంస్థ అధికారులు నెలకొల్పిన క్రిస్మస్‌తాత

# 26కల్లా ఇస్కాను పూర్తిచేయండి

- 170 కోట్ల పనులు జరుగుతున్నాయి
- 26కల్లా పూర్తికావాలి
- మళ్లీ ఆ రోజు వచ్చి పరిశీలిస్తా: ముఖ్యమంత్రి

**తిరుపతి :** తిరుపతిలో జనవరి 3 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించే జాతీయ సైన్స్ కాంగ్రెస్(ఇస్కా) సమావేశాల పనులన్నీ ఈ నెల 26 కల్లా పూర్తి కావాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఒక రోజు పర్యటనలో భాగంగా శుక్రవారం తిరుపతికి వచ్చిన ఆయన ఇస్కా పనుల ప్రగతిపై అన్ని శాఖల అధికారులతో సమీక్షించారు. మొత్తంగా ఇప్పటివరకు జరిగిన పనులపై సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈనెల 26వ తేదీన మళ్లీ తిరుపతి వచ్చి పనులను పరిశీలిస్తానన్నారు. సైన్స్ కాంగ్రెస్ సమావేశాలు ఇక్కడే ఏర్పాటు చేయడం వెనుక రెండు కారణాలు ఉన్నాయని చెప్పారు. దేశంలోని మహా నగరాల్లో తిరుపతి ఒకటిగా గుర్తింపు పొందాలని, ఈ ప్రాంత విద్యార్థులు మంచి శాస్త్రవేత్తలుగా తయారయ్యేందుకు ఈ సమావేశాలు స్ఫూర్తిదాయకం కావాలనే ఉద్దేశంతో వీటికి ఆతిథ్యం ఇస్తున్నామన్నారు. 'శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో జరిగే సమావేశాలకు దేశ విదేశాల నుంచి 1500 మంది శాస్త్రవేత్తలు హాజరవుతారు. 1150 మంది వాలంటీర్లు అతిథులకు సేవలందిస్తారు. దేశవ్యాప్తంగా కళా బృందాలతో నాలుగు రోజుల పాటు సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశామన్నారు. తిరుపతిలో పలు ప్రభుత్వ శాఖలు, టీటీడీ ఆధ్వర్యంలో మొత్తం రూ.170 కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయి' అని చెప్పారు.



మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు నాయుడు

### టాప్ 10లో పద్మావతి మెడికల్ కాలేజీ

దేశంలోని టాప్‌టెన మెడికల్ కాలేజీల్లో శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాలను నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని సీఎం అన్నారు. పద్మావతి మెడికల్ కాలేజీ నూతన భవనాన్ని ప్రారంభించాక విద్యార్థులను, అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడారు. 'మహిళల కోసమే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీలు దేశంలో రెండే ఉన్నాయి. వాటిలో ఒకటి పద్మావతి మెడికల్ కాలేజీ కావడం సంతోషంగా ఉంది. త్వరలో అమ్మాయిలకు ఎదురుకట్నం ఇచ్చే రోజు రాబోతోంది' అన్నారు.

### 2029కల్లా అగ్రగామిగా ఆంధ్రప్రదేశ్

2029 నాటికి ఏపీని అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉంటుందని, అదే సమయానికి ఆనంద ఆంధ్రప్రదేశను చూడాలనేది తన ఆకాంక్షని సీఎం అన్నారు. బర్డ్ ఆస్పత్రిలో రూ.42కోట్లతో ఏర్పాటు చేసిన అధునాతన ఆపరేషన థియేటర్‌ను, ఓపీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఆసియాలోనే అతి పెద్ద ఆర్థోపెడిక్ సెంటర్‌గా బర్డ్ ఆస్పత్రి రూపుదిద్దుకుందన్నారు. త్వరలో దివ్యాంగుల కోసం కృత్రిమ అవయవాల తయారీ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. సీఎం వెంట మంత్రులు కామినేని, నారాయణ, బొజ్జల, మాణిక్యాలరావు, టీటీడీ చైర్మన్ కృష్ణమూర్తి, ఈవో సాంబశివరావు, బర్డ్ డైరెక్టర్ జగదీశ్, స్విమ్స్ డైరెక్టర్ రవికుమార్, ఎస్వీయూ వీసీ దామోదరం, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ఫార్మాస్యూటికల్ రాజధానిగా విశాఖ

**విశాఖ:** రానున్న రోజుల్లో విశాఖ ఫార్మాస్యూటికల్ రాజధానిగా మారుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 68వ భారత ఫార్మాస్యూటికల్ కాంగ్రెస్‌లో పాల్గొన్న సీఎం మాట్లాడుతూ.. ఫార్మారంగంలో పెట్టుబడులకు విశాఖ అనువైన ప్రాంతమని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని రంగాల్లోనూ మేధస్సు కలిగిన యువత, నిపుణులైన అనుభవజ్ఞులు ఉన్నారని తెలిపారు. పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే వారికి అన్ని విధాలుగా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. దేశంలోనే మొట్టమొదటి వైద్య పరికరాల కేంద్రం విశాఖలో ఏర్పాటవుతున్న విషయాన్ని సీఎం గుర్తు చేశారు. భారత ఫార్మాస్యూటికల్ కాంగ్రెస్ విశాఖలో జరుగుతుండటం.. రాష్ట్రంలో ఫార్మా అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందన్నారు. ఫార్మా పరిజ్ఞానంపై ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలను సీఎం ప్రారంభించారు..

## రాజకీయ పార్టీల నిధులకు పన్ను మినహాయింపు



**న్యూఢిల్లీ:** కేంద్రం రాజకీయ పార్టీలకు మరో వెసులుబాటు కల్పించింది. డిసెంబర్ 30లోపల రద్దు చేసిన పాత రూ.500, రూ.1000 నోట్లను తమ తమ పార్టీ బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్ చేస్తే ఎటువంటి పన్నూ ఉండదని తెలిపింది. నల్ల కుబేరుల ఆదాయ వెల్లడి కోసం కొత్త పథకమైన ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన ప్రవేశపెట్టిన సందర్భంగా పార్టీల డిపాజిట్ల గురించి రెవెన్యూ కార్యదర్శి హస్‌ముఖ్ అధియా వెల్లడించారు. పార్టీలు డిపాజిట్ చేసే మొత్తాలపై పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. ఆ మొత్తాలకు సంబంధించి దాతల వివరాలను మాత్రం వెల్లడించాలని పేర్కొన్నారు. పార్టీ ఖాతాలో ఆ మొత్తాన్ని డిపాజిట్ చేస్తే పన్ను చెల్లించాల్సిన అవసరంలేదని, ఆ మొత్తాన్ని వ్యక్తిగత ఖాతాలో జమ చేస్తే మాత్రం పన్ను చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. దశాబ్దాలుగా రాజకీయ పార్టీలు దాతల ద్వారా వచ్చే విరాళాలపైనే ఆధారపడుతున్నాయి. ఎన్నికల్లో నల్లధనం కీలకపాత్ర పోషిస్తోందంటూ ఎన్నికల కమీషన్ పదే పదే ప్రస్తావించింది. పార్టీలకు విరాళాల ద్వారా వచ్చే మొత్తాల్లో ఇవే ఎక్కువ ఉంటున్నాయని పేర్కొంది. 20వేల లోపు విరాళాలుగా వచ్చే మొత్తాలకు సంబంధించి దాతల పేర్లను వెల్లడించాల్సిన అవసరం లేకపోవడంతో పార్టీలు.. ఇప్పటి వరకు విరాళాలుగా వచ్చిన మొత్తాలపై లెక్కలు చూపడం లేదు. ఏది ఏమైనా అన్ని కష్టాలు సామాన్యుడికే అన్నమాట.

## జిల్లాను సెక్యూరిటీ సేఫ్ జోన్‌గా తీర్చిదిద్దుతాం



ఐజీ శ్రీధర్

**తిరుపతి :** ఎస్వీ వర్సిటీ, ఎన్టీఆర్ మైదానంలో జనవరి 3 నుంచి ప్రారంభమవుతున్న ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశాల ఏర్పాట్లను రాయలసీమ ఐజీ శ్రీధర్‌రావు పరిశీలించారు. ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశాల్లో పాల్గొనేందుకు జనవరి 2న ప్రధాని మోదీ తిరుపతి వస్తారని, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని చెప్పారు. అంతర్జాతీయస్థాయి అతిథులతో మెలగాల్సిన తీరుపై పోలీసులకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. తిరుపతి, తిరుమలతోపాటు చిత్తూరు జిల్లావ్యాప్తంగా సెక్యూరిటీ సేఫ్ జోన్‌గా తీర్చిదిద్దుతామని శ్రీధర్‌రావు చెప్పారు.

## ఆర్‌బీఐ నుంచి ఏపీకి రూ.2,500 కోట్లు

**రావాప్రతినిధి, అమరావతి:** నోట్లరద్దు నెలతర్వాత కూడా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో రిజర్వు బ్యాంకు రాష్ట్రానికి రూ. 2500 కోట్లు విడుదల చేసింది. ఇందులో 2000 కోట్లు రూ. 2000 రూపాయల నోట్లు, 500 కోట్లు రూ.500 నోట్లు ఉన్నాయి. జిల్లాల వారీగా విడుదలైన డబ్బు వివరాలు.. శ్రీకాకుళం జిల్లాకు రూ.204 కోట్లు,విజయనగరం రూ.180, విశాఖపట్నం రూ. 380, తూర్పుగోదావరి రూ. 296, పశ్చిమగోదావరి రూ. 250, కృష్ణా జిల్లాకు రూ.306 ,గుంటూరు రూ.344, ప్రకాశం రూ. 220, కర్నూలు రూ.148 ,అనంతపురం రూ.172 కోట్ల చొప్పున కేటాయించారు. స్థానికంగా ఉన్న రూ. 503 కోట్లను నెల్లూరు (రూ.154.40 కోట్లు), కడప (రూ.164.40 కోట్లు), చిత్తూరు (రూ.184.40 కోట్లు) కేటాయించారు.








## ఈవారం రాజధాని

- 23న ' చలో వెలగపూడి ' : రఘువీరా రెడ్డి
- రాజధానికి పూర్తి స్థాయిలో భూసేకరణకు ఆదేశం : జేసీ క్రితికా శుక్ల
- కరెన్సీ కష్టాల పరిష్కారానికి 23న కాంగ్రెస్ ధర్నా : డీసీసీ అధ్యక్షుడు మక్కెన మల్లికార్జునరావు
- బాధితులకు అండగా తెలుగుదేశం పార్టీ : ఎమ్మెల్సీ అన్నం
- 19న విజయనగరంలో వైఎస్సార్‌సీపీ యువభేరి : ధర్మాన కృష్ణదాస్
- 20న కలెక్టరేట్‌ల ఎదుట ధర్నాలు, దీక్షలు :బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు
- 19న ప్రజాసంఘాల ధర్నా : సీపీఎం, ప్రజాసంఘాల నాయకులు
- జాతీయ రహదారి వెంబడి మద్యం దుకాణాలు ఏప్రిల్ 1 నుంచి బంద్ : సుప్రీంకోర్టు ఆదేశం
- 20 నుంచి రాష్ట్ర సాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన : పి.వి.జె.రామారావు



## పవన్ ట్వీట్ల పరంపర

**హైదరాబాద్:** రోజుకో అంశంపై కేంద్ర ప్రభుత్వంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ ట్విట్టర్లో ప్రశ్నల పరంపరను కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ రోజు ఆయన దేశభక్తికి సంబంధించి ఆసక్తికరమైన వ్యాఖ్యలుచేశారు. పార్టీల విధానాల ఆధారంగా దేశభక్తిని అంచనా వేయవద్దని సూచించారు. విలువలతో కూడిన మానవ సంబంధాలే దేశభక్తికి నిజమైన అర్థమని పవన్ పేర్కొన్నారు. అధికారంలోని పార్టీ విధానాలకు భిన్నంగా మాట్లాడినంత మాత్రాన దేశభక్తి లేనట్టు కాదని స్పష్టంచేశారు. రాజకీయ పార్టీలు జాతి, కుల, మత, వర్గ, ప్రాంత, భాషా భేదాలకు అతీతంగా వ్యవహరించడమే నిజమైన దేశభక్తి అన్నారు. రాజకీయ పార్టీలు సమావేశాలను జాతీయ గీతాలాపనతో ఎందుకు ప్రారంభించవని ప్రశ్నించారు. కుటుంబం, స్నేహితులతో కలిసి సినిమా చూడటం దేశభక్తికి పరీక్షావేదిక కావొద్దన్నారు. చట్టాలను చేసేవారు, వాటి గురించి ప్రచారం చేసేవారు.. వారెందుకు ఆచరించరు? ఆచరించి అందరికీ ఆదర్శంగా నిలవొచ్చు కదా.. అని పవన్ ప్రశ్నించారు. ఈ పరిస్థితులు చూస్తే అమెరికన్ ఆర్థికవేత్త థామస్ సొవెల్ మాటలు గుర్తొస్తున్నాయని పవన్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా అంశంపై రేపు ట్వీట్ చేయనున్నట్టు పవన్ వెల్లడించారు.



# రాజధాని వార్తలు

కలం

## గొప్పంతా నాది.. ఫెయిల్యూర్స్ వాళ్లవి...

నాయకుడంటే ఓటమినికూడా ఒప్పుకునే ధైర్యం ఉండాలని మాజీ రాష్ట్ర పతి ఏపీజే అబ్దుల్ కలాం ఆయన జీవిత చరిత్ర "వింగ్స్ ఆఫ్‌ద ఫైర్"లో తెలిపారు. ఆయిన ఆధ్వర్యంలో మొదటిసారి ప్రయోగించిన పీఎస్ఎల్‌వీ ప్రయోగం విఫలం కావడంతో శాస్త్రజ్ఞుల బృంద నాయకుడిగా అది తన ఓటమిగా ఒప్పుకున్నానన్నారు. నాయకుడంటే ఎదురుదెబ్బల నుంచి, అపజయం నుంచి తన బృందాన్ని జయం వైపు తీసుకెళ్లగలిగే దక్షత ఉండితీరాలి, అలాంటివారే చరిత్రలో నిలిచిపోతారనడంలో సందేహం లేదు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, చంద్రబాబునాయుడు తీరు ఇందుకు విరుద్ధంగా ఉంటుంది. ఏదైనా కార్యక్రమం విజయవంతం అయితే తనగొప్పగా అభివర్ణించుకునే ఆయన అపజయం వచ్చిందంటే మంత్రులు, అధికారులు, ఆయా శాఖలను బాధ్యులను చేస్తారు. మొదటి నుంచి ఆయనది అదే తత్వం... ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగిపై ఏదైన ఆరోపణ చేస్తే అంతే ఉద్యోగ్యం నుంచి సస్పెండు చేసి తన ప్రతిభను చాటుకునేవారు. దీంతో ఆయన తనపదవికి 9ఏళ్ల పాటు దూరంగా ఉండవలసిన వచ్చింది. ఆపై ఉద్యోగుల విషయాల్లో కల్పించుకోబోనని అనేకమార్లు హామిలిచ్చి పదవి దక్కించుకున్న ఆయన ఉద్యోగులను ముప్పుతెప్పలు పెట్టడంలో తనకుసాటి లేరనిపించుకుంటున్నారు. మంత్రులను ర్యాంకులిస్తారా... తనకు తాను ఫుల్ మార్కులు వేసుకుంటారు. తను, వారు వేరైనట్లు మాట్లాడతారు. మన రాజధాని నుంచే పరిపాలన సాగించాలని ఉన్నపాటున ఉద్యోగులను తీసుకువచ్చారు. కట్టని బిల్డింగులు, రోడ్లులేని సచివాలయం చూసిన ఉద్యోగులు పారిపోతే, నేను బస్సులో పడుకొని పాలన సాగించాలని గొప్పలు చెప్పుకున్నారు. అదే నిజమైతే గేట్‌వే హాల్‌కు అన్ని బిల్లుల ఎందుకయ్యాయి? ఎవరూ చూడకుండా ఓటుకు నోటు కేసులో ముత్తయ్యను కలవడానికి అలా చేశారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. మంత్రులు ఎమ్మెల్యేల అవినీతి తెలుసని అంటారు, కాని నిరోధించరు. విద్యా ఏడాది చివరివరకు ఆగకుండా అనేక తాయిలాలు ఆశచూపి సచివాలయ ఉద్యోగులను ఇక్కడకు తెప్పించారు. అక్కడ పిల్లలు, ఇక్కడ తల్లిదండ్రులు.. హైదరాబాద్ విజయవాడ తిరగలేక, జీతం చాలక ఇబ్బంది పడుతుంటే మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు మధ్యలో పెద్దనోట్లరద్దు ఒకటి.

నా లేఖతోనే స్పందించారని గొప్పలు చెప్పుకునే చద్రంబాబు ఏటిఎంలు, బ్యాంకుల ముందు క్యులు చూసి, రద్దు మంచిదే కాని అమలు సరిలేదు అన్నారు. కేంద్రం తీసుకున్న నిర్ణయంతో వ్యతిరేకత ఎక్కడ వస్తుందో అన్న సంషయంతో బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటుచేశారు. యధాప్రకారం బ్యాంకుల సేవలు బాగోలేదని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారిపై ఆగ్రహం వెళ్లగక్కారు. దీంతోరెండో రోజు బ్యాంకు సంఘాలు ఆవేదన, ఆవేశం వెళ్లగ్రక్కతూ ఆర్‌బీఐ నోట్ల సరఫరా చేయకపోతే కూడా మాదేనా భాద్యత అంటూ, ఉద్యోగులను పార్టీ కార్యకర్తల్లా చూడొద్దని హెచ్చారించారు. ఒక వైపు ప్రజలు, మరోవైపు ప్రభుత్వం మధ్య మేం నలిగిపోతున్నామన్నారు. ప్రతిరోజు సమావేశాలకు సమీక్షలకు హాజరవ్వడం కుదరదని కూడా తెగేసిచేప్పారు. అయినా ఆయన ధోరణి మారలేదు. బ్యాంకులు సేవలు సంతృప్తికరంగా లేవని అందువల్లే ప్రజలు కష్టాలు పడుతున్నారని చెబుతుండుటం గమానార్హం. ఏడాదిన్నర క్రితల తెలంగాణ ప్రభుత్వం అర్ధంతరంగా ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉద్యోగులను తొలగించింది. వారిస్థానే స్థానికులకు పదోన్నతి కల్పించింది. అకస్మాత్తుగా ఉద్యోగం పోవడంతో వారంతా కోర్టును ఆశ్రయించారు. కోర్టు వారిని ఉద్యోగాల్లోకి తీసుకురావాలని కోరింది. అయితే తెలంగాణ ప్రభుత్వం అందుకు సమ్మతించలేదు. దాంతోవారు సుప్రీంకోర్టులో కేసునమోదు చేయగా,48 :52 నిష్పత్తిలో జీతాలను ఇవ్వలని కోర్టు ఆదేశించింది. దీంతో తెలంగాణ ప్రభుత్వం 48 శాతాన్ని ఉద్యోగులకు జీతాలుగా చెల్లిస్తున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటివరకు వారి వేతనాన్ని చెల్లించకుండా, వారిని రాష్ట్రప్రభుత్వం సర్వీసుల్లోకి తీసుకోకుండా వేధిస్తోంది. మంత్రుల బృందాలు, వారివెంట అధికారులు దుబారా ఖర్చు చేస్తూ మన రాష్ట్ర ఉద్యోగులను పట్టించుకోకపోవడం శోచనీయం... అంతే కాదు అమెరికా కంపెనీలకు కోట్ల లాభాలు తెచ్చిపెట్టే నగదు రహిత లావాదేవీలు జరపని అధికారులను మీకన్నా తాగుబోతులే నయం అని తిట్టారు. మొత్తానికి చంద్రబాబునాయుడు ఉద్యోగులను హింసపెట్టడానికి, అవమానించడానికి కొంచెంకూడా వెనుతీయడం లేదు. ఇప్పటికైనా చంద్రబాబు తననైజాన్ని విడనాడి ప్రభుత్వం, ఉద్యోగులు, అధికారులు మంత్రులు సమన్వయంతో పనిచేసేలా కార్యక్రమాలను రూపొందించి, ప్రజల సాధాకబాధాకాలు పట్టించుకోవాలి. లేదంటే వచ్చే ఎన్నికల్లో చరిత్ర పునరావృతం అవుతుంది.


బ్యాంకు ఉద్యోగి





# రేయింబవళ్లు ఇసుక తవ్వకాలు

**ఎర్ర కాల్వ ప్రాజెక్టు కుడి ప్రధాన కాల్వ – ఉపకాల్వను పూడ్చి వేస్తున్న మాఫియా**





ఎర్రకాల్వ నుంచి పట్టపగలే ఇసుకను అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లు

**అన్నంరెడ్డి సుబ్బారావు, రాజధాని ప్రతినిధి, కొయ్యలగూడెం :** కొయ్యలగూడెం మండలంలోని రాజవరం, గంగవరం, గ్రామాల మధ్య ప్రవహిస్తున్న ఎర్రకాల్వ నుంచి ఇసుక అక్రమ తవ్వకాలు రవాణాలు యధేచ్ఛగా రాత్రింబవళ్లు సాగిపోతుంది. ఇసుక మాఫియా పేట్రేగి పోయి కాల్వలోని ఇసుకను తోడేస్తున్నా గత రెండున్నర సంవత్సరాలుగా అదుపుచేసే యంత్రాంగం చేష్టలు డిగి చోద్యం చూస్తొందని రాజవరం గ్రామస్థులు వాపోతున్నారు. రాజవరం, గ్రామానికి చెందిన ప్రజలు ఇల్లు నిర్మించుకోవటానికో, మరుగుదొడ్లు నిర్మించుకోవటానికిగాని ట్రాక్టరు ఇసుకను కూడ తీసుకురానివ్వని అధికార్లు ఇసుక అక్రమ రవాణా దారులకు మాత్రం పచ్చ తివాసే పరచేసారని ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విమర్శలకు ప్రభుత్వము, ఉన్నతాధికారులు కూడా అతీతులు కారని ప్రజలు అగ్రహిస్తున్నారు.కాల్వకు రహదారికి మధ్య 100 మీటర్ల నుంచి 150 మీటర్ల వెడుల్పుకు రైతులు పంటభూములు, పండ్లతోటలు వాటి మధ్య బండిబాట పుంతలు ఉన్నాయి. బండిబాట, పుంతలు,గంగవరం పోతినూడుపాలెం రోడ్డు నుంచి ఎర్రకాల్వ ఒడ్డు వరకు ఉండటంతో అక్కడ కాల్వలోకి బాటలు వేశారు. పగటిపూట బాటలు కనిపించకుండా రోడ్డు వైపున ముళ్ల తడికెలలో గేట్లు ఏర్పాటు ఉంటుంది. రాత్రిల్లో గేట్లు తెరచి రవాణాచేస్తారు. కొందరు రైతులు తమ పొలాల్లో బాటలు, గేట్లు అమర్చి రాత్రిళ్లు ఇసుకను అక్రమంగా రవాణా చేసే ట్రాక్టర్ల నుంచి 100 రూపాయల నుంచి 300 రూపాయలు వరకు డిమాండ్‌ను బట్టి టోలుగేటు వసూలు చేస్తున్నారు. ఎర్రకాల్వ ప్రాజెక్టు కుడి ప్రధాన కాల్వ నుంచి తవ్విన ఎల్–1 సబ్‌ఛానల్‌కు ఉపకాల్వను గంగవరం నుంచి గంగవరం – పోతినీడుపాలెం రోడ్డు పక్కగా పొలాల అంచున రూ.1.70 కోట్లతో గత కొద్ది రోజులుగా వ్యవసాయ భూములకు సాగునీరరందించటానికి ఉపకాల్వను తవ్వు తున్నారు.రోడ్డు మీద నుంచి పొలాల మీదుగా. ఎర్రకాల్వలోకి ఇసుక రవాణా ట్రాక్టర్లు నడవటానికి ఈ ఉపకాలువ ఇసుక మాఫియాకు అవరోధంగా నిలిచింది. అందువల్ల కాల్వ నుంచి ట్రాక్టర్లతో ఇసుకను తెచ్చి తవ్విన ఉపకాల్వను ఇసుకతోను, తవ్విన కాల్వ మట్టితోను కప్పి పూడ్చి వేస్తున్నారు. గంగవరం రెవెన్యూ గ్రామానికి ఒక వి.ఆర్.ఓ. ఉన్నారు. రెండు గ్రామాలు రాజవరం పంచాయితీలోనివే.అయినా ఇసుక మహారాజులు అక్రమంగా తరలిపోతానే ఉంది. ప్రభుత్వం ప్రకటించిన గడచిన రెండున్నర సంవత్సరాలుగా ఇక్కడ ఇదే తంతు. ఎర్ర కాల్వ నుంచి ఇసుక తవ్వకాలకు, రవాణాకు గత రెండున్నరేళ్లగా ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. అయినా కోట్లాది రూపాయలు విలువ గల ఇసుక అక్రమంగా తరలిపోతూనే ఉంది. పత్రికల్లో వార్తవచ్చిన రెండు రోజులు అధికారులు హంగామా ఉంటుంది. దీనికి అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

## బందరులో అంతర్జాతీయ స్టేడియం



**రాజధాని ప్రతినిధి ,(మచిలీపట్నం) :** చారిత్రాత్మక పట్టణం బందరులో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు పలు రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు బిసి సంక్షేమం, చేనేత, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. 62వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బాలుర, బాలికల అండర్ 19 క్రికెట్ స్టేట్ మీట్‌ను మంత్రి స్థానిక పద్మావతి హిందూ జూనియర్ మహిళ కళాశాల గ్రౌండ్స్‌లో ప్రారంబించారు. విద్యార్ది దశ నుండే ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని సూచించారు. భారతదేశం మొట్టమొదటి ఇండియన్ క్రికెట్ టీమ్ కెప్టెన్ సి.కె.నాయుడు బందరు నివాసి అన్నారు. 22 ఎకరాలలో మచిలీపట్నంలో బ్రహ్మాండమైన అంతర్జాతీయ స్థాయిలో క్రీడా స్టేడియం,(స్పోర్ట్సు కాంప్లెక్సు) ఏర్పాటుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. భారత క్రికెట్ టీమ్ మాజీ కెప్టెన్ అజారుద్దీన్ ఇక్కడ జరిగిన రంజీట్రోఫీలలో ఆడి మన దేశ టీమ్‌నకు నేతృత్వం వహించారని అన్నారు. 2017 మే 8వ తేది నుండి 12 వతేది వరకు మంగినపూడి బీచ్‌లో జాతీయ స్థాయి బీచ్ కబాడి పోటీలు నిర్వహించాలని ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనడానికి 13 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులను మంత్రి అభినందించారు. ఇండోర్‌లో జరిగే జాతీయ పోటీలలో మన రాష్ట్ర తరపున పాల్గొనేందుకు ఈ పోటీలలో ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో బందరు జడ్‌పిటిసిలంకె నారాయణ ప్రసాద్, రాష్ట్ర పార్టీ నాయకులు గొర్రెపాటి గోపిచంద్, కౌన్సిలరు వెంకట స్వామి, పార్టీ నాయకులు ఎ.రాజా, బొలెం హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్‌పోర్టు రన్‌వే విస్తరణ పనులకు జనవరి 12న భూమిపూజ

**రాజధాని ప్రతినిధి, విజయవాడ :** విజయవాడలో ఎయిర్‌పోర్టు రన్‌వే విస్తరణ పనులకు జనవరి 12న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు టెర్మినల్ బిల్డింగ్ ప్రారంభించనున్నారు. ఇదే సమయంలో రన్ వే పనులకు శంకుస్థాపన చేయించాలని అధికారులు భావిస్తున్నారు. రన్‌వే విస్తరణ, అనుబంధ పనులను రూ.143 కోట్ల వ్యయంతో చేపట్టడానికి పిలిచిన టెండర్లకు కాంట్రాక్టర్ల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. దేశవ్యాప్తంగా పేరొందిన బడా కాంట్రాక్టు సంస్థలు రన్‌వే విస్తరణ పనులను దక్కించుకునేందుకు బిడ్లు వేశాయి. ఢిల్లీ స్థాయిలో ఏఏఐ అధికారులు టెండర్ల వ్యవహారాన్ని చూస్తున్నారు. ఈ టెండర్ల ప్రక్రియను అత్యంత రహస్యంగా నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ప్రీ క్వాలిఫికేషన్ ప్రక్రియ జరుగుతోందని సమాచారం. టెండర్లు వేసిన సంస్థల అర్హతలను నిర్ణ యించేది ప్రీ క్వాలిఫికేషన్ ప్రక్రియ. ఎయిర్‌పోర్టు అథారిటీ (ఏఏఐ) నిర్దేశించిన అర్హతలు ఉన్న వాటినే ప్రీ క్వాలిఫికేషన్‌లో ఎంపిక చేస్తారు. టెండర్ల ప్రక్రియ ఇలా ఉంటే.. రన్‌వే విస్తరణ పనులకు సంబంధించిని ప్రక్రి యపై విజయవాడ అధికారులు దృష్టి సారించారు. జనవరి 12వ తేదీన రన్‌వే పనులకు భూమి పూజ చేయాలని భావిస్తున్నారు. విమానాశ్రయంలో రూ. 163 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టిన నూతన టెర్మినల్ బిల్డింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమం కూడా జనవరి 12నే నిర్వహిస్తున్నందున.. రన్‌వే పనులకు కూడా అదే రోజు శంకుస్థాపన చేయించాలని భావిస్తున్నారు. రెండింటికీ ఒకేరోజు అటు ప్రారంభోత్సవం.. ఇటు శంకుస్థాపన చేయించటం ద్వారా ఎయిర్‌పోర్టును అంతర్జాతీయ స్థాయి సరసన నిలబె ట్టాలని ఏఏఐ అధికారులు భావిస్తున్నారు.


**జనవరి 9న ప్రజాభిప్రాయ సేకరణ**

రన్‌వే విస్తరణ పనులు అనుకున్న సమయాన్నే ప్రారంభించే విషయమై స్వల్ప అనుమానాలు ఉన్నాయి. అందుకే విమానాశ్రయ అధికారులు అధికారికంగా ప్రకటించడం లేదు. రన్‌వే విస్తరణ పనులు ప్రారంభించాలంటే పర్యావరణ అనుమతులు కూడా రావాల్సి ఉంది. కాలుష్య నియంత్రణ మండలి బోర్డు కొద్ది రోజుల కిందట రన్‌వే విస్తరణ భూములకు సంబంధించి పర్యావరణ హితానికి సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటనను జారీ చేసింది. జనవరి 9వ తేదీన గన్నవరంలోని ఎయిర్‌పోర్టు ఆవరణలోనే ప్రజాభిప్రాయ సేకరణ ఉంటుంది. ప్రత్యక్షంగా ప్రజాభిప్రాయ సేకరణతో పాటుగా.. పరోక్షంగా ఈ మెయిల్ ద్వారా కూడా ప్రజాభిప్రాయాన్ని తీసుకుంటారు. ప్రజాభిప్రాయ సేకరణ 9వ తేదీతో ముగిసినా.. రెండు రోజుల్లో రిపోర్టు వస్తే భూమిపూజ చేయటానికి ఎలాంటి అడ్డంకి ఉండదు.

**జనవరి 10 లోపు కాంట్రాక్టర్‌ను ఎంపిక..**

రన్‌వే పనులకు సంబంధించి జనవరి 12వ తేదీన భూమి పూజ చేయాల్సి ఉన్న నేపథ్యంలో, పదో తేదీ నాటికే కాంట్రాక్టర్‌ను ఎంపిక చేయాల్సి ఉంటుంది. పర్యావరణ – కాలుష్య అనుమతులు వచ్చే వరకు వేచి చూడకుండా సమాంతరంగా టెండర్ల ప్రక్రియకు ఎక్కడా అవాంతరాలు లేకుండా ఏఏఐ అధికారులు చూస్తున్నారు. ప్రస్తుతం ప్రీ క్వాలిఫికేషన్ దశలో ఉన్నందున.. తర్వాత టెక్నికల్ దశ ఉంటుంది. ఇది పూర్తి అయిన తర్వాత సీల్డ్ బిడ్స్ ఓపెన్ చేస్తారు. అంతిమంగా కాంట్రాక్టర్‌ను ఎంపిక చేస్తారు. జనవరి 10 వ తేదీ లోపు కాంట్రాక్టర్‌కు అవార్డు ఇవ్వనున్నారు.

## రైల్వే బాదుడు



**న్యూఢిల్లీ:** రైల్వే శాఖ అభివృద్ధికి భవిష్యత్తు పరిస్థితులు ఆశాజనకంగా కనిపించడం లేదు. ఇప్పటికే దేశంలో అనేక ప్రాజెక్టులు నత్తనడక నడుస్తున్న క్రమంలో నిధుల లేమి ఆ శాఖను పట్టిపీడిస్తోంది. దీనికితోడు వచ్చే ఏడాది నుంచి రైల్వే బడ్జెట్ కూడా లేకపోవడం కలవరపరుస్తోంది. ఈ నేపథ్యంలో భద్రతా చర్యలు చేపట్టేందుకూ ఆర్థిక శాఖ వద్ద చేతులు చాపి తిరస్కరణకు గురి కావాల్సిన దుస్థితి దాపురించింది. ఈ పరిణామాలన్నీ రైలు ప్రయాణికులపై భారం పెంచేందుకు దారితీస్తున్నాయి. రైల్వే విభాగం తన నిర్వహణా అవసరాల కోసం వివిధ రూపాల్లో ఆదాయ వనరుల పెంపుపై దృష్టి సారించింది. ప్రత్యేక భద్రతా నిధి ప్రతిపాదనకు ఆర్థిక మంత్రిత్వ శాఖ తిరస్కరించిన తర్వాత ప్రయాణీకుల చార్జీలు పెంచే యోచన చేస్తుంది. ప్రమాదాల నివారణ భద్రతాపరమైన పనులతోపాటు కాపలా లేని లెవెల్ క్రాసింగ్‌ల తొలగింపు, సిగ్నలింగ్ వ్యవస్థ ఆధునీకరణ, పట్టాల సామర్థ్యం పెంచేందుకు నిధుల సమీకరణకు భద్రతా పన్ను విధించాలని రైల్వే శాఖ ప్రతిపాదన చేసింది. రైల్వేలో వేర్వేరు భద్రతా పనులు చేపట్టేందుకు రాష్ట్రీయ రైల్ సంరక్ష కోష్‌ను ప్రత్యేకంగా ఏర్పాటుచేసి రూ.1,19,183 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీకి ఇంతకుముందు రైల్వే మంత్రి సురేష్ ప్రభు ఒక లేక రాశారు. అయితే ఈ ప్రతిపాదనకు ఆర్థిక మంత్రి సుముఖత వ్యక్తం చేయలేదు. చార్జీలను పెంచుకోవడం ద్వారా సొంతంగా వనురులను పెంచుకోవాలని ఆయన రైల్వేలను కోరారు. కేవలం 25 శాతం నిధి ఏర్పాటుకు జైట్లీ అంగీకరించాను. ప్రత్యేక భద్రతా నిధి కోసం సొంతంగా 75 శాతం వనురులను రైల్వేలు పెంచుకోవాలని సూచించినట్లు ఆ వర్గాలు తెలిపాయి. ప్రయాణికుల సంఖ్య పడిపోయిన క్లిష్ట పరిస్థితుల్లో చార్జీల పెంపునకు రైల్వే మంత్రి సుముఖంగా లేరు.ఏసీ–2,ఏసీ–1 చార్జీలు ఇప్పటికే అత్యధికంగా ఉన్నాయి. ఉద్దీపన నిధుల ఏర్పాటుకు కూడా ఆర్థిక మంత్రి అయిష్టంగానే అంగీకరించారని, అంతకుమించి మరో అవకాశం లేదని మంత్రి చెప్పారని, ఆ వర్గాలు చెప్పాయి. ఇదిలా ఉండగా ఏసీ–1, ఏసీ–2 లపై స్వల్పంగా చార్జీలు పెంచాలని, అలాగే స్లీపర్ క్లాస్,సెకండ్ క్లాస్, ఏసీ–2 లపై భారీగా పెంచాలని ప్రణాళిక రచిస్తున్నారు. చార్జీల పెంపుపై తుది నిర్ణయం తీసుకునేందుకు విధివిధానాల ఖరారుకు కసరత్తు జరుగుతుందని వివరించారు. ఇటీవల రైళ్లు పట్టాలు తప్పడం వంటి ఘటనలు తరచూ చోటు చేసుకుంటున్న క్రమంలో రెండు ప్రమాదాల్లో భారీ సంఖ్యలో ప్రయాణీకులు మృతి చెందారు. సిగ్నలింగ్ వ్యవస్థ, పట్టాల నిర్వహణ సరిగా లేకపోవటం, ఆధునికీకరించక పోవడంతోనే ఇటువంటి దుర్ఘటనలు జరుగుతున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రమాదాల నివారణకు కాపలాలేని లెవెల్ క్రాసింగ్‌ల తొలగింపు, సిగ్నలింగ్ వ్యవస్థ ఆధునీకరణ కోసం రాష్ట్రీయ రైల్ సంరక్ష కోష్ ప్రతిపాదనపైనే రైల్వే శాఖ విశ్వాసం పెట్టుకుంది. అత్యధిక సంఖ్యలో ప్రమాదాలు కాపలా లేని లెవెల్ క్రాసింగ్‌ల వల్లే జరుగుతుందన్న వాటిని తొలగించాల్సిన అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఆ గేట్ల వద్ద పై వంతెన, అండర్ గ్రౌండ్ వంతెనలు ఏర్పాటుకు ప్రతిపాదన చేశారు. రైళ్ల కనీస వేగాన్ని పెంచాలని రైల్వే శాఖ నిర్ణయించిన వాటి నుంచి రైలు ట్రాక్‌లు, వంతెనలను పటిష్టం చేయడంతోపాటు ఆధునీకరణ పనులు చేపట్టేందుకు ప్రాధాన్యత ఇస్తోంది.అలాగే 25 టన్నుల యాక్సిల్ లోడుతో సరుకు రవాణా రైళ్లను నడిపేందుకు కూడా ట్రాక్‌లు, వంతెనలను పటిష్టపరచటం అవసరంగా రైల్వే శాఖ భావిస్తోంది.

## నగదురహిత లావాదేవీల్లో పశ్చిమగోదావరి ఫస్టు

**రాజధాని ప్రతినిధి ,(ఏలూరు) :** బ్యాంకింగ్ టెక్నాలజీ అమలులో భారతదేశంలోనే పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరు డా. కాటంనేని భాస్కర్ నెంబర్ వన్ స్ధానాన్ని ఆక్రమిస్తారని లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజరు శ్రీ సుబ్రహ్మణేశ్వరరావు చెప్పారు. స్థానిక జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సమావేశం మందిరంలో నగదు రహిత సేవలపై బ్యాంకు మేనేజర్లు, కోపరేటివ్ సొసైటీ కార్యదర్శులకు అవగాహనా సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. డా. భాస్కర్ ఏడాదిక్రితమే జిల్లాలోని ప్రజలందరికీ బ్యాంకు ఖాతాలు తెరిపించడంలోనే కాకుండా ఆన్‌లైన్ ద్వారా బ్యాంకింగ్ కార్యక లాపాలను ఏవిధంగా వినియోగించుకోవాలో స్పష్టమైనా వగాహన కలిగించారని ఆయన చెప్పారు. పెద్ద నోట్ల రద్దు అనంతరం చిల్లర నోట్ల సమస్య తలుత్తడంతో దేశంలోనే తొలిసారి మార్కెట్ యార్డులలో నగదు రహిత కూరగాయల కొనుగోళ్లకు చర్యలు తీసుకున్నారని ఆవిధానం నేడు దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నారని అంతేకాకుండా బ్యాంకింగ్ టెక్నాలజీని సామాన్య ప్రజలకు అందించడానికి జిల్లాను డిజిటల్ కరెన్సీ వైపు నడిపించడానికి డా.భాస్కర్ నిరంతరం శ్రమిస్తున్నారని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరరావు చెప్పారు. అయితే క్రొత్తలో సాంకేతికపరంగా కొన్ని ఇబ్బందు లెదురైనా భవిష్యత్తు దృష్ట్యా ప్రతీ ఒక్కరూ నగదురమిత లావాదేవీ లకు అలవాటుపడాలని ఆయన కోరారు. నాబార్డు ఎజియం శ్రీ బివియస్. రామప్రభు మాట్లాడుతూ నగదు రహిత లావాదేవీలు విస్తృతం చేయడానికి రూపేకార్డులు , డెబిట్, క్రెడిట్ కార్డులను ప్రతీ ఖాతాదారునికీ ఇవ్వడం జరిగిందని స్వైపింగ్ మిషన్లు ద్వారా సరుకులు పొందవచ్చునని 2 వేలు రూపాయల వరకూ నగదును కూడా తీసుకునే అవకాశం పాయింట్ ఆఫ్ సేల్ మిషన్లనందు కల్పించడం జరిగిందని ఆయన చెప్పారు. జిల్లా సహకార కేంద్రబ్యాంకు సిఇఓ శ్రీకె. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ సేవింగ్స్ ఖతాను ప్రారంభించి నగదు రహిత లావాదేవీలను జరుపుకోవడానికి ఇది ఒక మంచి అవకాశమని చెప్పారు. సమావేశంలో ఆంధ్రాబ్యాంకు జోనల్ ఐటి ఆఫీసరు యన్.రమ్య, డిసిసిబి ఆర్థిక అక్షరాస్యతా కౌన్సిలర్ శ్రీ వర్మ పాల్గొన్నారు.

## తెదేపా అరాచక పాలన ఆట కట్టించండి

- నరసరావుపేట బహిరంగ సభలో ప్రజలకు జగన్ పిలుపు
- వైకాపా తీర్థం తీసుకున్న కాసు కుమారుడు



**రాజధాని ప్రతినిధి–గుంటూరు :** తెదేపా పాలనతో రాష్ట్ర ప్రజలు విసుగెత్తిపోయారని, అందరూ ఒక్కటై అరాచక పాలన ఆటకట్టించాలని వైకాపా అధ్యక్షుడు, శాసనసభ ప్రతిపక్ష నేత వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. మాజీ మంత్రి కాసు వెంకటకృష్ణారెడ్డి(కాంగ్రెసు) కుమారుడు మహేష్‌రెడ్డి వైకాపాలో చేరుతున్న సందర్భంగా గుంటూరు జిల్లా నరసరావుపేటలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చిన తెదేపాను బంగాళాఖాతంలో కలిపేయడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. ఓటుకు నోటు కేసులో జైల్లో పెడతారనే భయంతోనే నీళ్లన్నీ తెలంగాణ రాష్ట్ర తోడేస్తున్నాం అడ్డుకోలేనిస్థితిలో సీఎం చంద్రబాబు ఉన్నారని ధ్వజమెత్తారు. రైతులు, మహిళలు, యువతను మోసం చేసి పాలన సాగిసున్న ప్రభుత్వాన్ని అందరూ ఏకమై ఎదుర్కొవాలని, తోడుగా రావాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో కాసు మహేష్‌రెడ్డి పక్క నియోజకవర్గమైన గురజాల నుంచి పోటీ చేస్తారని, తాను ముఖ్యమంత్రి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆరు నెలల్లో గురజాల మాజీ ఎమ్మెల్యే జంగా కృష్ణమూర్తిని చట్టసభల్లోకి తీసుకుంటానని జగన్ హామీ ఇచ్చారు.

**స్దుదపల్లి రైతులకు అండగా ఉంటా**

సుద్దపల్లి రైతులకు అండగా ఉంటానని వైకాపా అధినేత వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అన్నారు.చెరువులో మట్టి తవ్వకాలకు నిరసనగా రెండు రోజుల నుంచి రైతులు కొనసాగిస్తున్న నిరసన గురించి నియోజవర్గ, స్థానిక వైకాపా నాయకులు జగన్ దృష్టికి తీసుకెళ్లటంతో ఆయన నేరుగా సుద్దపల్లి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్యేలు మూకుమ్మడిగా అభివృద్ధి పేరుచెప్పి 'నీకిది నాకది' అని పంచుకుంటున్నారన్నారు. చేబ్రోలు మండలంలోని సుద్దపల్లి గ్రామంలో పంచాయితీకి చెందిన 25.18 ఎకరాల పెద్ద చెరువులో ఏడాది కాలంగా 'నీరు–చెట్టు' కార్యక్రమంలో మట్టి తవ్వే విషయంలో తెదేపా, వైకాపా నాయకుల మధ్య వివాదం కొనసాగుతోంది. డబ్బుల కోసం ఇష్టం వచ్చినట్లు చెరువులను తవ్వకంటే ఉపేక్షించే పరిస్థితి లేదని జగన్ హెచ్చరించారు.

# రైలు నడిపిన తొలి మహిళ


ఆమె

పురుషుల మాదిరిగా మహిళలు అన్ని రకాల ఉద్యోగాలు చేయలేరనే భ్రమలను తొలగించింది మహారాష్ట్రకు చెందిన సురేఖా యాదవ్ (51). మగవాళ్లు మాత్రమే పనిచేస్తున్న రైలు డ్రైవింగ్ పనిలో మూడు దశాబ్దాల క్రితమే అడుగుపెట్టింది. ఆసియాలోనే తొలి మహిళా రైలు డ్రైవర్‌గా చరిత్ర సృష్టించింది. 1988లోనే ఈ ఉద్యోగంలో చేరిన ఆమె అంచెలంచెలుగా ఎదిగింది. ప్రస్తుతం సీనియర్ ట్రైనర్‌గా ఎందరికో శిక్షణనిస్తూ, పదుగురి చేత శభాష్ అనిపించుకుంటోంది. హాట్సాఫ్ టు సురేఖా యాదవ్ అనకుండా ఉండగలమా ! ఆమె గురించి మరికొన్ని వివరాలు......2000 సంవత్సరం ఏప్రిల్‌లో మమతా బెనర్జీ రైల్వే మంత్రిగా ఉన్నప్పుడు సెంట్రల్ రైల్వేస్ ప్రవేశపెట్టిన 'లేడీస్ స్పెషల్' స్థానిక రైలుకు తొలి డ్రైవర్‌గా బాధ్యతలు స్వీకరించింది సురేఖా యాదవ్. 2011, మార్చి 8వ తేదీన ఆమె ఈ ఘనతను సాధించడం విశేషం. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ఆమె డెక్కన్ క్వీన్ నుంచి సీఎస్‌టీ వరకూ అత్యంత కఠినమైన భౌగోళిక పరిస్థితుల్లో రైలుని విజయవంతంగా నడిపి చూపింది. ట్రైనీ అసిస్టెంట్ డ్రైవర్‌గా 1986లో సురేఖా యాదవ్ సెంట్రల్ రైల్వేలో చేశారు. ఆరు నెలల పాటు కళ్యాణ్ ట్రైనింగ్ స్కూల్‌లో శిక్షణ తీసుకున్నారు. మూడేళ్లల్లోనే అంటే 1989లో రెగ్యులర్ అసిస్టెంట్ డ్రైవర్ అయ్యారు. వడి బందర్ నుంచి కళ్యాణ్ మధ్య తొలిసారిగా లోకల్ గూడ్స్ రైలుని నడిపారు. అప్పుడే ఆమెకు మొట్టమొదటిసారిగా రైలు ఇంజన్, సిగ్నల్స్, సంబంధిత పనుల పరిస్థితిని తనిఖీ చేసే పనిని అప్పగించారు. తర్వాత 1996లో గూడ్స్ రైలు డ్రైవర్ బాధ్యతలు నిర్వహించారు. 1998లో పూర్తిస్థాయిలో గూడ్స్ రైలు డ్రైవర్ అయ్యారు. 2010లో వెస్టర్న్ ఘాట్ రైల్వే లైన్‌లో ఘాట్ డ్రైవర్ అయ్యారు. పశ్చిమ కనుమల్లోని ఘాట్ సెక్షన్‌లో (కొండ ప్రాంతంలో) ఘాట్ లోకోగా (కొండ ప్రాంత డ్రైవర్‌గా) డ్రైవింగ్ చేశారు. పశ్చిమ మహారాష్ట్రలోని కొండ ప్రాంతాల్లో రెండు ఇంజన్లతో కూడిన ప్రయాణికుల రైలును నడిపేందుకు ఆమె ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. 2011, మే నెలలో ఆమె ఎక్స్‌ప్రెస్ మెయిల్ డ్రైవర్‌గా ప్రమోషన్ పొందారు. ప్రస్తుతం ఆమె సీనియర్ ఇనస్ట్రక్టర్‌గా కళ్యాణ్‌లోని డ్రైవర్స్ ట్రైనింగ్ సెంటర్‌లో బోధన చేస్తున్నారు. ఇండియన్ రైల్వేస్‌లో ఆమె సర్వీసులో చేరేటప్పటికి మహిళా డ్రైవర్లు అంటూ ఎవరూ లేరు. దేశంలో ట్రైన్ నడిపిన తొలి మహిళా డ్రైవర్ ఆమే. అప్పటి వరకూ అక్కడ అంతా మగాళ్ల రాజ్యమే. రైలు డ్రైవింగ్‌లో ఆమె ఇతర మహిళలు లోకోమోటివ్ డ్రైవర్లుగా ఉన్నారు. వారంతా సబర్బన్ రైళ్లు, గూడ్స్ రైళ్లలో అసిస్టెంట్ డ్రైవర్లుగా పనిచేస్తున్నారు. ఆమె రైలు డ్రైవర్‌గా ఉద్యోగంలో చేరడానికి ముందు టూ వీలర్ గానీ, ఫోర్ వీలర్ గానీ నడిపిన అనుభవమే లేదు. శిక్షణ తర్వాత ఉద్యోగంలో క్రమేణా ఎదిగిన ఆమె 4,500 మంది ప్రయాణించే, తొమ్మిది లేదా 12 బోగీలు ఉండే సబర్బన్ రైలును అవలీలగా నడిపించారు. తను అనుకున్నది సాధించేందుకు ఆమె రోజుకి 10 గంటలు కష్టపడ్డారు. ఇక ఆమెకున్నది ఒక్కటే లక్ష్యం... అది సుదూరానికి వెళ్లే ప్రయాణికుల రైలుని నడపడం.



## ఈ కష్టాలు తీరడానికి ఏడాది పడుతుంది

**నోట్ల రద్దుపై అఖిలేశ్‌యాదవ్**



**లక్నో :** నోట్ల రద్దు వల్ల ఏర్పడిన సమస్యలు పరిష్కారం కావాలంటే సుమారు ఏడాది సమయం పడుతుందని ఉత్తరప్రదుశ్ ముఖ్యమంత్రి అఖిలేశ్‌యాదవ్ అన్నారు. 50 రోజుల సమయం ఇవ్వండి సమస్యలు సద్దుమణు గుతాయని, పాధారణ పరిస్థితి నెలకొంటుదని ప్రధానిమోడీ పలుమార్లు బహిరంగ సభల్లో పేర్కొన్న సంగతి తెలిసిందే. దీనిపై స్పందిస్తూ అఖిలేశ్ దేశంలో అవినీతిని రూపుమాపి, నల్లధనాన్ని నిరోధించడమే తమకూ కావాలని, కానీ అందుకోసం సరైన ప్రణాళిక, ముందస్తు చర్యలు లేకుండా నిర్ణయంతీసుకున్నారని ఆరోపించారు. పరిస్థితిలో మార్పు వచ్చిందని అంటున్నారు. కానీ, ఇప్పటికీ ప్రజలు చలిలో ఏటీఎంల ముందు క్యూల్లో నిలబడటం తానుచూస్తున్నానని సీఎం తెలిపారు. డబ్బుల కోసం ఎవరైతే ప్రజలు క్యూల్లో నిలబడుతున్నారో.. వాళ్లు మళ్లీ ఎన్నికల సమయంలో కేంద్రంలోని ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓట్లు వేసేందుకు క్యూల్లో నిలబడతారని అఖిలేశ్ అన్నారు. వచ్చే ఏడాది యూపీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే.

## పట్టణ స్థానిక సంస్థల అధికారాలు కాపాడాలి : మధు



**రాజధాని ప్రతినిధి ,(విజయవాడ) :** రాష్ట్రంలో రాజ్యాం గబద్ధంగా ఎన్నికైన పట్టణ స్థానిక సంస్థల అధికారాలను నిర్వీర్యం చేసే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏపీ అర్బన్ ఇన్‌ఫ్రాస్టక్చర్ మేనేజిమెంట్ లిమిటెడ్ కంపెనీని తక్షణమే రద్దు చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ డిమాండు చేసింది. ఈమేరకు ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి పి మధు ప్రకటన చేశారు. పట్టణాల్లో సంస్కరనణలు, పన్నుల వసూళ్లు, వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం వంటి అధికారాలన్నీ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన పాలకమండలిని కాదని కంపెనీకి కట్టబెట్టడం గర్హనీయమన్నారు. ఈ విధానం 72,73 రాజ్యాంగ సవరణలు స్పూర్తికి విరుద్ధమన్నారు. ఈ కంపెనీ ఏర్పాటు ద్వారా పట్టణాల్లో అందిస్తున్న పౌర సేవలన్నీ ప్రైవేటీకరించడం జరిగిందన్నారు. కొత్త పన్నులు, యూజర్ చార్జీల పేరుతో ప్రజలపై భారాన్ని మోపేందుకే ప్రభుత్వం ఈ కంపెనీని ఏర్పాటు చేసిందని ఆయన విమర్శించారు. సంస్కరణల పేరుతో స్థానిక సంస్థలపై రాష్ట్ర ప్రభుత్వం పెత్తనం చేయడం సరైన విధానం కాదని, తక్షణమే ఈ చర్యను ఉపసంహరించుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండు చేశారు.

# నోట్ల రద్దుపై దర్యాప్తు జరపండి

**సీతారాం ఏచూరి**

**రాజధాని ప్రతినిధి-విజయవాడ:** నోట్లరద్దుపై దర్యాప్తు జరిపేందుకు పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయాలని సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి డిమాండు చేశారు. పెద్దనోట్ల రద్దు భారీ కుంభకోణమని ఆయన వ్యాఖ్యానించారు. బీజేపీ రాష్ట్ర శాఖలు, ఆ పార్టీ నేతలు ప్రధానమంత్రి పెద్దనోట్ల రద్దు ప్రకటన చేయడానికి ముందు పెద్ద మొత్తంలో కరెన్సీని డిపాజిట్ చేశారు. అలా ఎలా చేయగలిగారు? ఇదంతా పెద్ద కుంభకోణమని చెప్పవచ్చు. కుంభకోణాన్ని బయటపెట్టేందుకు పార్లమెంటరీ కమిటీ దర్యాప్తును కోరుతున్నామని ఆయన అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికాకు జూనియర్ భాగస్వామిగా మారి సామ్రాజ్యవాదానికి దాసోహమయ్యారని సీపీఎం జాతీయ ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి విమర్శించారు. సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కీ.శే. మాకినేని బసవపున్నయ్య పేరుతో విజయవాడలో నిర్మించిన విజ్ఞానకేంద్రాన్ని (ఎంబీ భవనం) ఆయన ప్రారంభించారు. గడికోట కోటేశ్వరరావు పేరిట ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, చుక్కపల్లి పిచ్చయ్య పేరుతో ఏర్పాటైన ఆడిటోరియంను ప్రజాశక్తి సంపాదకులు పాటూరు రామయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంబీవీకే ట్రస్టే, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు అధ్యక్షతన జరిగిన సభలో ఏచూరి మాట్లాడుతూ, మోడీ అనుసరించే విధానాలన్నీ పెట్టుబడిదారీ, సామ్రాజ్యవాద శక్తులకు అనుకూలంగా వుంటున్నాయన్నారు. పెద్దనోట్ల రద్దు కూడా దీనిలో భాగమేనన్నారు. పెద్దనోట్ల రద్దుతో భారత ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందని, చిన్న వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు.



అలాగే రైతులు, కార్మికులు, పేదలు తీవ్ర ఇబ్బందుల పడుతున్నారన్నారు. పెద్దనోట్ల రద్దు వల్ల అవినీతి అరికట్టబడుతుందని, నల్లధనం బయటకొస్తుందని, టెర్రరిస్టులకు ఫండింగ్ నిల్చిపోతుందని, నకిలీ బెడదతప్పుతుందని నాలుగు కారణాలు చెప్పారని, ఆచరణలో ఇవేమీ జరగలేదన్నారు. నవంబరు 8వతేదీ పెద్దనోట్ల రద్దు నాటికి దేశంలో 15 లక్షల 44వేల కోట్ల రూ.500, రూ.1000 నోట్లు చెలామణిలో వున్నట్లు ఆర్బీఐ గవర్నర్ చెప్పారని, అదే గవర్నర్ వారం క్రితం దీనిలో 80 శాతం వెనక్కి వచ్చినట్లు ప్రకటించారని గుర్తు చేశారు. ఇవిగాక బ్యాంకుల్లో ఖాతాదారులకు సంబంధించిన డిపాజిట్లు రూపంలో మరో 10శాతం వుంటాయని కూడా తెలిపారని, అంటే దీనిని బట్టి నకిలీ, నల్లధనం తెల్లబోయినట్లు స్పష్టమైందన్నారు. అలాగే సామాన్యుడు రోజంతా ఏటీఎం ముందు నిలడితే రెండు వేల నోటు దొరకడం కష్టమవుతుందడగా, బడా బాబుల చేతుల్లో వందల కోట్లు కొత్త నోట్లు వెలుగుచూస్తున్నాయంటే అవినీతి ఆగలేదని తేలిపోయిందన్నారు. ఇక టెర్రరిస్టులకు సంబంధించి గతంలో కంటే వారి కార్యకలాపాలు మరింత పెరిగాయన్నారు. మోడీ చెప్పిన నాలుగు కారణాలు విఫలం కావడంతో సమాధానం చెప్పలేక పార్లమెంటుకు ముఖం చాటేసారని, పైగా తనను ప్రతిపక్షాలు సభలో మాట్లాడనివ్వడం లేదని విమర్శిస్తూ ఇప్పుడు నగదు రహిత లావాదేవీలంటూ కొత్త పల్లవి అందుకున్నారని ఏచూరి విమర్శించారు. ఇది కూడా కార్పోరేట్ సంస్థల ప్రయోజనాలకోసమేనని ఆయన స్పష్టం చేశారు. రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా లెక్కల ప్రకారం దేశంఓల 98శాతం ప్రజలు నగదు రూపంలో లావాదేవీలు నిర్వహిస్తున్నారని, చైనాలో 80శాతం, అమెరికాలో 48శాతం నిర్వహిస్తుండగా భారత్‌లో క్యాష్‌లెస్ ఎలా సాధ్యమని ప్రశ్నించారు. పెద్దనోట్ల రద్దు కారణంగా చిన్న పరిశ్రమల రంగంలో దాదాపు 32 మిలియన్ల మంది దెబ్బతిన్నారన్నారు. ప్రపంచంలో క్యాష్‌లెస్ దేశంలో చెప్పుకుంటున్న స్వీడన్ సైతం నగదు లావాదేవీల వైపుమొగ్గుచూపుతోందన్నారు. అయినా అది చాలా చిన్న దేశమన్నారు. ప్రజలను ఇబ్బందిపెట్టడం తప్ప భారత్‌లో నగదు రహిత లావాదేవీలు అసాధ్యమని ఏచూరి స్పష్టం చేశారు. సహజంగా పార్లమెంటు సమావేశాలు జరిగే రోజుల్లో ఏ ప్రధాని కూడా విధానపరమైన పాలసీ నిర్ణయాలు బయట తీసుకోరని, కాని అందుకు పూర్తి విర్ధుంగా వ్యవహరించిన మోడీ ఆతర్వాత కూడా సభకు రాకుండా జన్‌ధన్ ఖాతాల్లో డబ్బులన్నీ మీవేనంటూ ప్రజలను భ్రమల్లో పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. గత రెండున్నర సంవత్సరాల మోడీ పాలనలో అనేక రంగాలు తీవ్రంగా దెబ్బతిని సంక్షోభంలో కూరుకున్నాయన్నారు.

# అమరావతికి సెమీ హైస్పీడ్ రైలు

- విజయవాడ వరకూ బెంగళూరు – చెన్నై కారిడార్ పొడిగింపు
- మలి దశలో విశాఖపట్నం వరకూ విస్తరణ
- సగానికి తగ్గనున్న ప్రయాణ సమయం
- ఎంపీలకు రైల్వేశాఖమంత్రి సురేష్ ప్రభుహామీ

**రాజధాని ప్రతినిధి ,(విజయవాడ) :** నవ్యాంధ్ర రాజధానికి సెమీ హైస్పీడ్ రైలు రానుంది. ప్రస్తుతం మైసూరు – బెంగళూరు – చెన్నై సెమీ హైస్పీడ్ రైల్ కారిడార్‌ను విజయవాడ వరకూ పొడిగించాలని రైల్వేశాఖ నిర్ణయించింది. ఈ మేరకు రైలేశాఖ మంత్రి సురేష్‌ప్రభాకర్ ప్రభు ఇటీవల తనను కలసిన ఏపీ ఎంపీలకు హామీ ఇచ్చారు. రాజధానికి అత్యంత చేరువలో ఉన్న అతి పెద్ద రైల్వే జంక్షన్‌గా ఉన్న విజయవాడ వరకూ చెన్నై కారిడార్‌ను పొడిగిస్తామని, తర్వాత దశలో దీనిని విశాఖపట్నం వరకూ విస్తరిస్తామన్నారు. కాగా గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ అందచేసిన వినతి పత్రంలో సెమీ హైస్పీడ్ రైలు సదుపాయాన్ని రాజధాని అమరావతికి కూడా కల్పించాలని కోరారు. ఒకవైపు హైదరాబాద్, మరోవైపు చెన్నైలకు సెమీ హైస్పీడ్ రైలు సదుపాయం కలిగినట్లవుతుంది. దేశవ్యాప్తంగా పలు ప్రధాన నగరాలను అనుసంధావిస్తూత హైస్పీడ్, సెమీ – హైస్పీడ్ రైళ్లను నడపాలని కాంగ్రెస్ హయాంలోని యూపీ ఏ ప్రభుత్వం నిర్ణయించింది. అయితే తర్వాత అధికా రంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం 2014లో పలు కరిడార్లను ప్రకటించింది. వీటిలో ఢిల్లీ – ముంబై, ముంబై –చెన్నై, ఢిల్లీ – కోల్‌కత , ఢిల్లీ – నాగపూర్ , ముంబై – నాగపూర్ కారి డార్లలో హైస్పీడ్ రైళ్లను ప్రవేశపెట్టాలని ప్రతిపాదించింది. వీటిని ఫ్రాన్స్, చైనా , జపాన్, స్పెయిన్ తదితర దేశాలకు చెందిన సంస్థలతో రైలు మార్గ నిర్మాణాల సాధాసాధ్యాలపై అధ్యయనం చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా తొలి హైస్పీడ్ కారిడారైన ముబై – అహ్మ దాబాద్‌ల మధ్య జపాన్‌కు చెందిన జపనీస్ ఇంట ర్నేషనల్ కార్పోరేషన్ ఏజెన్సీ (జైకా)తో ఒప్పందం కుదుర్చుకుంది. దీనిపై అధ్యయనం చేసిన జైకా ఇప్పటికే నివేదికను రైల్వే శాఖకు అందచేసింది. గంటకు 350 కిమీ వేగంతో ప్రయాణించేందుకు వీలుగా నిర్మించే ఈ మార్గంలో గంటకు 320 కిమీ వేగంతో హైస్పీడ్ రైళ్లను నడపవచ్చని జైకా తన నివేదికలో పేర్కొంది. ప్రస్తుతం ఈ రెండు నగరాల మధ్య ప్రయాణ సమయం 6 గంటలుగా ఉండగా, హైస్పీడ్ రైలు వలన సగానికి తగ్గించవచ్చని తెలిపింది. ప్రత్యేకంగా నిర్మించే ఈ రైలు మార్గంలో సొరంగాలు కూడా నిర్మించనున్నారని, ఈ ప్రాజెక్టు 2023 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో రైల్వేశాఖ ముందుకు వెళుతోంది. హైస్పీడ్ రైళ్లతోపాటు



మరికొన్ని మార్గాల్లో సెమీ హైస్పీడ్ రైళ్లను ప్రవేశపెట్టాలని కూడా రైల్వేశాఖ నిర్ణయించింది. తొలిదశలో 9 సెమీ హైస్పీడ్ కారిడార్లను ప్రకటించింది. వీటిలో ఢిల్లీ – ఆగ్రా , ఢిల్లీ – చండీఘర్, చెన్నై – బెంగళూరు –మైసూర్, ఢిల్లీ –కాన్పూర్, నాగపూర్ –బిలాస్‌పూర్, ముంబై – గోవా, ముంబై – అహ్మదాబాద్, చెన్నై – హైదబాద్, నాగపూర్ – సికింద్రాబాద్ ఉన్నాయి. ఈ కారిడార్లలో చెన్నై –హైదరాబాద్ కారిడార్ విజయవాడ మీదుగా వెళ్లనున్నట్లు రైల్వే అధికారులు చెబుతున్నారు. ఈ కారిడార్ పూర్తయితే చెన్నై – హైదరాబాద్ మధ్య ప్రస్తుతం ఉన్న ప్రయాణ సమయం కూడా సగాని తగ్గిపోతుందంటున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీ – ఆగ్రా మధ్య ప్రవేశపెట్టిన 'గతిమాన్ ఎక్స్‌ప్రెస్' సెమీ హైస్పీడ్ కేటగిరికి చెందినదేనని, ఇది గంటకు 160 కిమీ వేగంతో నదుస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం దేశంలో శతాబ్ధి, రాజధాని ఎక్స్‌ప్రెస్ అగ్రస్తానంలో నిలిచిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఇదే తరహాలో ముంబై –గోవా మధ్య కూడా సెమీ హైస్పీడ్ ప్రస్తుతం దేశంలో శతాబ్ధి, రాజధాని ఎక్స్‌ప్రెస్‌ల కంటే అత్యంత వేగంగా నడిచే రైలుగా గతిమాన్ ఎక్స్‌ప్రెస్ అగ్రస్థానంలో నలిచిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఇదే తరహాతో ముంబై –గోవా మధ్య కూడా సెమీ హైస్పీడ్ రైలును సంగతి తెలిసందే.

**ప్రకటనలతో సరిపెడితే చాలదు.**

మైసూర్ – బెంగళూరు –చెన్నై సెమీ హైస్పీడ్ రైలు కారి డార్‌ను విజయవాడ వరకూ పొడిగిస్తామని రైల్వేమంత్రి హామీ ఇవ్వడంపై రాష్ట్రంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ రైళ్లను ప్రవేశపెట్టినట్లయితే తక్కువ సమయంలోనే గమ్యాన్ని చేరుకునేందుకు అవకాశం కలుగుతుందంటున్నారు. ప్రస్తుతం బెంగళూరుకు వివిధ మార్గాల్లో 13 నుండి 16 గంటల సమయం పడుతోందని చెబుతున్నారు. అదే హైస్పీడ్ రైలు కారిడార్ ఏర్పాటైతే ఆరేడు గంటల్లోనే బెంగళూరు చేరుకోవచ్చంటున్నారు. అలాగే హైదరాబాద్‌కు కూడా రెండున్నర నుండి మూడు గంటల వ్యవధికి ప్రయాణ సమయం తగ్గిపోతుందని పేర్కొంటున్నారు. కాగా చెన్నై – హైదరాబాద్ సెమీ హైస్పీడ్ రైళ్లను 2020 నాటికి నడపాలని రెండేళ్ల క్రితమే నిర్ణయించిన రైల్వేశాఖ ఇంతవరకూ మార్గం నిర్మాణంపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఉత్తరాదిలో అనేక ప్రాజెక్టులపై ఇప్పటికే అధ్యయనం పూర్తి కాగా, దక్షిణాదిలో ఇంకా చేపట్టకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దేశంలోని వివిధ ప్రాంతాలను అనుసంధానం చేయడంలో కీలకమైన పాత్రను పోషించే విజయవాడ జంక్షన్ ఈ రెండు కారిడార్లు ఏర్పాటైతే మరింత వేగవంతమైన ప్రయాణానికి దోహదం చేస్తుందన్న అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. అదీకాక హైస్పీడ్ రైల్ కారిడార్లకు ప్రత్యేకంగా ఎలివేటెడ్ సదుపాయంతో కూడిన మార్గాన్ని నిర్మించాల్సి ఉందని, దీనికి చాలా వరకూ ఖర్చవుతుందని రైల్వే అధికారులు చెబుతున్నారు. అదే సెమీ హైస్పీడ్ రైల్ కారిడార్లకు ప్రాధాన్యతను ఇచ్చి, భవిష్యత్తులో హైస్పీడ్ రైళ్లను నడిపేందుకు చర్యలు తీసుకుంటే సబబుగా ఉంటుందన్న అభిప్రాయాలను సీనియర్ అధికారులు వ్యక్తం చేస్తున్నారు.


## మన కోసం

**జనరల్ స్టోర్స్**

| | | | |
|---|---|---|---|
| శ్రీ విజయలక్ష్మి | తుళ్ళూరు | చందోలు సత్యనారాయణ | 9441411432 |
| ఎపి.ఎస్.ఆర్. | తుళ్ళూరు | పురపాటి శ్రీనివాసరావు | 94411 28030 |
| ఖాజా ఖాదార్ | రాయపూడి | షేక్ జానీ | 9948450761 |
| తేజశ్వి | మందడం | నన్నపనేని నరేష్ | 9063631234 |
| దాదా | రాయపూడి | కౌసర్ | 99890 35143 |

**రియల్ ఎస్టేట్**

| | | | |
|---|---|---|---|
| శ్రీ సాయిరామ్ | తుళ్ళూరు | పి. పోతురాజు | 9985853188 |
| వంశీకృష్ణ | పెదపరిమి | ఎ.రాము | 9848551688 |
| క్యాపిటల్ | తుళ్ళూరు | వి.వీరాంజనేయులు | 9346229631 |
| నాగార్జున | రాయపూడి | చెరుకూరి బాబి | 7287098458 |
| రియల్‌టర్స్ | రాయపూడి | ఎండి ఆదామ్ | 9441754056 |

**సెలూన్ షాప్**

| | | | |
|---|---|---|---|
| వెస్ట్రన్‌లుక్ | పెనుమాక | గోపి | 9908183377 |

**రెస్టారెంట్స్**

| | | | |
|---|---|---|---|
| గోదావరి రుచులు | తుళ్ళూరు | యన్.రామరాజు | 9703908055 |
| బిర్యానిస్ | విజయవాడ | ------ | 7032202222 |
| శ్రీ విజయ గణపతి బ్రాహ్మణ | విజయవాడ | కె.లక్ష్మి,గణపతి | 9948462515 |
| అతిధి | వెలగపూడి | సందీప్ | 9441 228460 |
| చినస్వామి రాజధాని | సచివాలయం ప్రాంతం | | 9963441052 |
| శ్రీ దుర్గావిలాస్ | మల్కాపురం | కె.వి.రాజు | 94908 50243 |
| అయ్యప్పభోజనం | వెలగపూడి | | 99084 57372 |

**జ్యూయలర్స్**

| | | | |
|---|---|---|---|
| లలిత | తుళ్ళూరు | నాలమాలు మధు | 7905505854 |
| రాజా | తుళ్ళూరు | ప్రభురాజా | 9581500500 |

**షాప్స్**

| | | | |
|---|---|---|---|
| రేమాండ్స్‌టైలర్స్ | తుళ్ళూరు | ఎస్.కె. జాని | 9492470426 |
| వర్షిత ఫోటోస్టాట్ | రాయపూడి | పోతురాజు | 9985853188 |
| రాయల్ ఫర్నిషింగ్స్ | తుళ్ళూరు | కె. సుబ్బారావ | 9492485385 |
| బిస్మిల్లా పెయింటింగ్ వర్క్స్ | రాయపూడి | షేక్. మజీదు | 7095880828 |
| కె.జి .ఎన్. కారు ట్రావెల్స్ | రాయపూడి | ఎస్.కె.సుబాని | 97040 74820, |
| సి .ఓ వైభవ్ డ్రస్సెస్ | తుళ్ళూరు | వెంకట పున్నారావు | 08645-244484 |
| చైతన్య గోదావరి | | | |
| గ్రామీణ బ్యాంకు | రాయపూడి | | 08645244266 |
| శైవక్షేత్రము | తాళ్ళాయపాలెం | శివస్వామిజీ | 08863297856 |
| ఉంగరాల హుస్సేన్ టెంట్‌హౌస్ | రాయపూడి | ఉంగరాల . ఖాజ | 9441275466 |
| అంజుమన్ టెంట్ హౌస్ | రాయపూడి | పఠాన్ బాషా ఖాన్ | 9502085516 |
| లాస్య డిజిటల్ స్టూడియో | రాయపూడి | రవికుమార్ | 9491647400 |
| స్టైల్ ఫర్ మెన్ | తుళ్ళూరు | ఎస్.ఎమ్.జాని | 94403 07123 |

**ట్రేడర్స్**

| | | | |
|---|---|---|---|
| సాయి గణేష్ | వెలగపూడి | జొన్నలగడ్డ మనోజ్ కుమార్ | 7382371111 |
| శ్రీ చంద్రిక | రాయపూడి | కోలా శ్రీనివాసరావు | 9908073516 |

**ఎలక్ట్రికల్ వర్క్**

| | | | |
|---|---|---|---|
| ఫయాజ్ | రాయపూడి | షేక్. కలాం | 9440521023 |
| న్యూస్టార్ | రాయపూడి | షేక్. ఖాజా | 9553741230 |
| స్టార్ | విజయవాడ | ఎస్.కె.షరీఫ్ | 97038 14862 |
| గ్రీన్ అండ్ కూల్ | తుళ్ళూరు | ఎస్. జాని | 96031 06678 |


## దేవుడి లాకెట్లూ ఎగబడి కొన్నారు

**రాజధాని ప్రతినిధి ,(విజయవాడ) :** నోట్ల రద్దు నిర్ణయం నేపథ్యంలో తమ నల్లడబ్బును తెల్లగా మార్చుకునేందుకు నల్లకుబేరులు జువెలరీ షాపులనే కాదు. ఆలయాలనూ వదల్లేదు. దేశంలోని ప్రముఖ ఆలయాల్లో ఆయా దేవతల రూపాలతో బంగారు నాణేలు, లాకెట్లు ముద్రించడం కద్దు.నల్ల బాబులు వాటినీ టార్గెట్ చేసుకున్నారు. ఉదాహరణకు ... కేరళలోని ఒక్క చోటా నిక్కర ఆలయంలోనే నవంబరు 9 –10 తేదీల్లో 900 గ్రామాల బంగారు లాకెట్లు కొనుగోలు చేశారు. ఆ ఆలయంలో సాధారణంగా అమ్ముడయ్యే లాకెట్లతో పోలిస్తే చాలా ఎక్కువ. ఏడాది మొత్తం విక్రయాలు జరిపినా అందులో సగం కూడా అమ్ముడయ్యేవి కావని ఆలయ అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో నిఘా అధికారులు ఆరెండు రోజుల్లో లాకెట్లు కొన్న వారి వివరాలను ఆలయ అధికారుల నుంచి సేకరిస్తున్నారు. ఆ రెండు రోజుల్లో మొత్తం 40 మంది ఆ లాకెట్లను కొన్నట్లు కనుగొన్నారు. కానీ.. కొన్నవారి వివరాలు మాత్రం ఇంకా తెలియలేదు. ఐటీ అధికారులు కూడా దీనిపై దర్యాప్తు చేస్తున్నారు.

## జనవరిలో చంద్రబాబు స్విట్జర్లాండ్ పర్యటన

**పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం**


**రాజధాని ప్రతినిధి-అమరావతి :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదటిసారి స్విట్జర్లాండ్ దేశంలోని దావాస్ నగరానికి వెళుతున్నారు. ఆయన పర్యటన ఖరారైంది. జనవరి 16 నుంచి 21వ తేదీ వరకు ఆయన స్విట్జర్లాండ్‌లో పర్యటించి, ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సమావేశాల్లో పాల్గొంటారు. గత జనవరిలో కూడా ఆయన దావోస్‌లో పర్యటించారు. ప్రత్యేక విమానంలో స్విట్జర్లాండ్‌కు వెళ్లనున్న చంద్రబాబు పెద్ద ఎత్తున పెట్టుబడులను రూపొందించేందుకు కార్యాచరణ రూపొందించుకున్నారు. గతంలో కూడా పలు బహుళజాతి పరిశ్రమలతో పెట్టుబడుల కోసం గట్టిగా కృషి చేసిన చంద్రబాబు ఈసారి కూడా పెట్టుబడుల వైపు దృష్టిసారించారు. గత పర్యటన కొనసాగింపులోనే తాజా పర్యటన జరుగనుంది. అదే విధంగా పెట్టుబడుల ఆకర్షణలో భాగంగా చంద్రబాబునాయుడు అబుదాబీలో కూడా పర్యటించనున్నారు. ఈనెల డిసెంబరు20వ తేదీన అబుదాబీలో పర్యటించేందుకు షెడ్యూల్ ఖరారైందని సమాచారం. ఇదిలా ఉండగా ఇప్పటికే జపాన్,అమెరికా వంటి పలు దేశాల్లో పర్యటించిన చంద్రబాబు పెట్టుబడుల ఆకర్షణలో దాదాపు కృతకృత్యులయ్యారు. విశాఖట్నంలో నిర్యహించిన జాతీయ, అంతర్జాతీయ పరిశ్రమల ప్రదర్శనలో లక్ష కోట్ల పెట్టుబడులను సాధించారు. పలు కంపెనీలతో ఒప్పందం కూడా చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా అబుదాబీ, స్విట్జర్లాండ్‌లో పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పర్యటనల కోసం ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు కసరత్తు చేస్తోంది. పలు స్విట్జర్లాండ్ కంపెనీలతో మంతనాలు కూడా సాగించింది. పెట్టుబడుల కోసం ఏయే కంపెనీలతో చర్చలు నిర్యహించాలో నివేదికను సిద్ధం చేసింది.

## క్యాంపస్‌ను జల్లెడపట్టండి ...

**అదృశ్యమైన జేఎస్‌యూ విద్యార్థి కోసం ఢిల్లీ హైకోర్టు ఆదేశం**

**న్యూఢిల్లీ :** సుమారు రెండు నెలల క్రితం అదృశ్యమైన జేఎన్‌యూ విద్యార్థి నజీల్ అహ్మద్ ఆచూకీ కోసం క్యాంపస్‌ను జల్లెడపట్టాలని ఢిల్లీ హైకోర్టు పోలీసులకు ఆదేశాలు జారీచేసింది. స్నిఫర్ డాగ్స్‌తో వర్సిటీ హాస్టళ్లు, తరగతి గదులు, భవనాల పైకప్పులను సూక్ష్మంగా తనిఖీ చేయాలని సూచించింది. జస్టిస్ జీఎస్ సిస్తానీ, జస్టిస్ వినోద్ గోయల్‌లతో కూడిన ధర్మాసనం కేసును విచారించింది. ఏ మాత్రం జాప్యం చేయకుండా నజీర్ ఆచూకీని కనిపెట్టేలా చర్యలు చేపట్టాలని పోలీసులకు సూచించింది. నజీర్ అదృశ్యమైన ఒక రోజు ముందు అతనిపై దాడి చేసిన విద్యార్థుల వాంగ్మూలాల నమోదులోనూ జాప్యం జరిగినట్టు పేర్కొంది. ముమ్మర తనిఖీలపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని పేర్కొంటూ అఫిడవిట్‌ను మరో రెండ్రోజుల్లో దాఖలు చేయాలని జేఎన్‌యూ, విద్యార్థి సంఘం జేఎస్‌యూఎస్ యులకు ధర్మాసనం సూచించింది. ఆ వర్సిటీ నుంచి అభ్యంతరం, వ్యతిరేకత ఎదురైతే అనుమతి కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించ వచ్చునని చెలిపింది. జేఎప్‌యూ చేసినది సబబా? కాదా? అన్నది ముఖ్యమని కాదని, నజీబ్ ఏమయ్యాడన్నదే ముఖ్యమని ధర్మాసనం స్పష్టం చేసింది. అక్టోబరు 14వ తేదీ అర్ధరాత్రి నుంచి తన కుమారుడు కనిపించడం లేదని నజీబ్ తల్లి ఫాతిమా నఫీస్ హేబియస్ కార్పొస్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిని విచారించిన న్యాయ స్థానం ఈ మేరకు ఆదేశాలు జారీచేసింది.

## కేబీసీ వచ్చేస్తోందట...




**ముంబై :** బాలీవుడ్ సూపర్ స్టార్ అమితాబ్ బచ్చన్ యాంకర్‌గా వ్యవహరించే పాపులర్ గేమ్ షో 'కౌన్ బనేగా కరోడ్‌పతి' (కేబీసీ) మళ్లీ వస్తోంది. వచ్చే ఏడాదిలో కౌన్ బనేగా కరోడ్‌పతి గేమ్ షో కొత్త సీజన్ ప్రారంభం కానున్నట్టు ఫేస్‌బుక్ లైవ్ చాట్‌లో అమితాబ్ ధృవీకరించారు. 2017లో కేబీసీ ఫ్రెష్‌గా మొదలు కావచ్చని బిగ్ బీ తెలిపారు.

## జనవరి 18 నుంచి జాతీయ స్థాయి వృషభరాజుల బలప్రదర్శన

**రాజధాని ప్రతినిధి–చిలకలూరిపేట :** జనవరి 18వ తేదీ నుంచి 22వ తేదీ వరకు నందమూరి తారక రామారావు పుట్టిన రోజు సందర్భంగా జాతీయ స్థాయిలో వృషభరాజుల బండ్లలాగుడు పోటీలు, గోమాతల అందాల పోటీలు స్వర్ణాంధ్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని స్వర్ణాంధ్ర ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పేర్ని వీరనారయణ తెలిపారు. ఆదివారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సరావుపేట రోడ్డులోని మల్లెల బుచ్చయ్య పాత పశుల సంతలో ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో మల్లెల రాజేష్‌నాయుడు, తేళ్ల సుబ్బారావు, తేల ప్రోలు వీరయ్య చౌదరి, వడ్లమూడి రవీంద్రబాబు, ఘంటా జగన్నాధరావు, కంచర్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## క్రిస్మస్ సందడిపై పెద్ద నోట్ల రద్దు దెబ్బ

**రాజధాని ప్రతినిధి–క్రోసూరు :** పెద్ద నోట్ల రద్దుతో క్రైస్తవులకు అత్యంత ముఖ్యమైన క్రిస్టమస్ వాతావరణం ఎక్కడా కనిసించడం లేదు. క్రిస్టమస్ వచ్చిందంటే నెల రోజులు ముందుగా పండుగ వాతావరణం నెలకొంటుంది. నవంబర్ 25 నుంచి క్రిస్టమస్ వేడుకలు నెలకొంటాయి. వీధిలో ఎక్కడ చూపినా స్టార్‌లు, విద్యుత్ దీంపాలతో దేశాలయాలు దర్శనమిసాయి. ఈ సంవత్సరం ఎక్కడా ఆ పరిస్థితి కానవరావడం లేదు. కూలీపనులు దొరక్క పోవడంతో ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అడప దడప పనులు చేస్తున్న పటికీ రైతులు తమకు చిల్లర నగదు ఇవ్వలేక పోతున్నారని దీంతో పండుగ చేసుకొనే పరిస్థితి లేకపోయిందని పలువురు అంటున్నారు. ఈసంవత్సరం ఆరుతడి పంటలకు నీరు విడుదల చేయడంతో కష్టాలు గెట్టుక్కు తాయన్న సమయంలో పెద్ద నోట్లు రద్దుతో తమకు ఇబ్బందులు పాలు చేస్తుందని అన్నారు. పెద్ద నోట్ల రద్దుతో మంచి కన్నా పేదలు జీవించడమే కష్టంగాఉందని స్పష్టం అవుతుంది. ఆయా గ్రామాల్లో ఎస్సి వాసులు పండుగ నెల రోజులనుంచి తమ కాలనీల ముఖద్వారం వద్ద, చర్చిల వద్ద క్రిస్టమస్ సర్వదినాన్నిసూచికగా స్టార్‌లను ఏర్పాటు చేస్తుంటారు. సర్వాంగసుందరంగా అలంకరిస్తుంటారు. కానీ గ్రామాల్లో ఆ వాతావరణం లేదు. చేతిలో నగదు లేకపోవడంతో పండుగకు చిన్నపిల్లలు సైతం కొత్త వస్త్రాలు కానుగోలు చేసే పరిస్థితి కూడా కనుమరుగైందని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంక్రాంతికి అయినా పరిస్థితి చక్కబడేనా అని ప్రజలు అంటున్నారు.

## సి.సి. రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శ్రీనివాసరావు భూమి పూజ

**అన్నంరెడ్డి సుబ్బారావు, రాజధాని ప్రతినిధి, కొయ్యలగూడెం :** నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో గల వీధులలోను సి.సి. రోడ్లు నిర్మించటం జరుగుతుందని పోలవరం ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని డిప్పకాయలపాడులో 28 లక్షలు ఆర్.పి.ఎఫ్ నిధులలో నిర్మించే పలు సి.సి. రోడ్ల పనులకు ఆయన భూమిపూజ చేసారు. ఎం.ఎం.సి.చైర్మన్ పారేపల్లి రామారావు, జడ్ .పి. ఉపాధ్యక్షురాలు చింతల వెంకటరమణ, ఎం.పి.పి. అయిన పర్తి చందన శ్రీదేవి, స్థానిక ఎం.పి.టి.సి. సభ్యురాలు శేషారత్నం సర్పంచ్ గొడ్డాటి రాణి, తెలుగుదేశం పార్టీ నాయకుల గడా నాగబాబు, యనమదల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే అంకాల గూడెంలో ఎం.పి. తోట సీతారామలక్ష్మీ మంజూరు చేసిన రూ.5 లక్షలు నిధులలో నిర్మించి సి.సి. రోడ్లకు భూమిపూజ చేసారు.

# మాంసాహారాన్ని మానండి

ఆరోగ్యం


డాక్టర్. మంతెన సత్యన్నారాయణ

జీవులు పుట్టకముందే జీవులు తినవలసిన ఆహారం ముందు పుట్టింది. ఆ ఆహారాలకు అనుకూలంగా జీవుల శరీర నిర్మాణం జరిగింది. కొన్ని జీవులు శాఖాహారాన్ని తినేట్లుగామరికొన్ని జీవులు మాంసాహారాన్ని తినేట్లుగా రూపొందించబడినది. తినే ఆహారాన్ని బట్టి శరీర నిర్మాణం ఏర్పడడం జరిగింది. ఏ జీవి ఏ ఆహారాన్ని తినాలో తెలుసుకుని జీవితాంతం అదే ఆహారంపై కట్టుబడి ఉంటుంది. మాంసాహారం తినేవి ఎప్పటికీ శాఖాహారం జోలికి పోవు. అన్ని జీవులు అవి తినవలసిన ఆహారమేదో తెలుసుకుని హాయిగా తినగలుగుచున్నవి. సమస్య అంతా ఇక్కడ మనదే. మనము శాఖాహారులమా? లేదా మాంసాహారులను? లేదా రెండింటినీ కలిపి తినేవారమా? దేనిని తినడానికి మనశరీరం అనుకూలంగా ఉన్నది. ఆటోచించండి. జంతువులను పీక్కుతినే బలమైన గోళ్ళేమైనా మనకు ఉన్నాయో? లేదా కోర పళ్ళేమైనా ఉన్నాయా? లేదా ఇరుకుగా ఉండే దవడలు ఉన్నాయా?లేదా ఎముకలను కొరికే దంతాలున్నాయా? వీటన్నింటికీ విరుద్ధంగా మృధువైన చేతులు, విశాలమైన దవడలు, పలుచడి గోళ్ళు, హెచ్చు తగ్గులు లేని పళ్ళ వరుస మొదలగు లక్షణాలన్నీ మెత్తటి పండ్లును చక్కగా తినడానికి వచ్చాయి. పాలు త్రాగే వయసున్న పని పిల్లడాడి ఎదురుగా ఒక యాపికల్‌ను, కుందేలు పిల్లను పెడితే అతడు ఆ యాపిల్‌ను కొరికి తినడానికి ప్రయత్నించి, ఆ కుందేలుతో ఆడుకుంటాడు. అదే కుక్క, నక్కి పిల్లకు ఇలా అందిస్తే కుందేలు పిల్లను కొరికే ప్రయత్నం చేసి, యాపిల్‌తో ఆడుకునే ప్రయత్నం చేస్తుంది. శరీరం ఏది తినటానికి పుట్టిందో అక్కడే తేలిపోతుంది. జీవులన్నీ ఆహారాన్ని తినబోయే ముందు వాసన చూస్తాయి. ఆ వాసన చూసి, ఆ ముక్కు వద్దని చెపితే ఇక ఆహారాన్ని ముట్టవు. ఆ ముక్కు ఒప్పుకుంటే శుభ్రంగాతింటాయి. మాంసాహారం యొక్క వాసన మనిషి ముక్కులకు గిట్టుతుందా? చేపలను కోసేటప్పుడు గానీ, మేకలను, కోళ్ళను కోసేటప్పుడు గానీ వచ్చే నీచు వాసన మనిషి ఆనందంగా, హాయిగా పీల్చుకోగలుగుతాడా? ఆ వాసనను అలా పీల్చుకోగలిగితే మన శరీరము దానిని తినడానికి పుట్టిందనుకోవచ్చు. ఆ నీచు వాసనను పీల్చుకోవడానికి మన ముక్కే సహించదు. అందుకే, అందరూ చేపల మార్కెట్‌లో ముక్కు మూసుకుని మరీ కొనుక్కుంటుంటారు. స్త్రీలు కోసేటప్పుడు కూడా మూతీ ముక్కు చిట్లించి మరీ కోస్తారు. మనం ఆ నీచాన్ని పీల్చడానికి కూడా పుట్టలేదు అని ముక్కు చెప్పుచున్నది. వాసన పీల్చడానికి ముక్కే ఒప్పుకోకపోతే దానిని తినడానికి ఈ నోరు, ఈ పొట్ట ఎలా ఒప్పుకుంటాయి. అదే నీచువాసన వస్తే వెంటనే కుక్క, నక్క, గ్రద్ధ ఇలాంటి జంతువులు ఆ వాసనకు వెంటనే లొట్టలు వేసుకుంటూ ఆకర్షించబడతాయి. వాటి నిర్మాణం వాటి కొరకు కాబట్టి ఇష్టపడుతున్నాయి. పైగా మనిషి ఒక లక్ష్య సాధన కొరకు పుట్టాడు. ఆ లక్ష్యం సిద్ధించాలంటే, ఒక్క సాత్విక గుణముంటేనే సాధ్యపడుతుంది. తామసిక, రాజసిక, గుణాలుంటే మనిషి అనుకున్నది ఒకటైతే జరిగేది ఇంకొకటిగా ఉంటుంది. ఆహారాన్ని బట్టి గుణాలు ఉంటాయి. కాబట్టి మనం సాత్వికాహారాన్నే తినాలి. కలలో కూడా తామసిక ఆహారాన్ని కాబట్టి స్వతహాగా మనిషి, ఈ ఆహారాన్ని వాసన పీల్చలేడు, తినలేడు. ఆ కంపు తినకుండా చేస్తున్నది కాబట్టి ఆ కంపును పోగొటుకోవడానికి వండుకొని తింటున్నారు. పొయ్యిమీద వేసే వరకూ ఆ నీచు వాసనకు ఇబ్బందిపడుతూ గాలిని ఫ్రీగా పీల్చకుండా బిగపడుతూ ఉంటారు. ముక్కలలో అంత మసాలా ముద్ద వేసిన వెంటనే, మన ముక్కులకు ఊపు వచ్చిఈ వాసనను ఎగపీల్చుతుంటాయి. అప్పటి వరకూ ఛీ! అనిపించిన నీచుపదార్థం మసాలా పడేసరికి నోరు ఊరేంతగా మన ఇంద్రియాలు మోసపోయి దానిని ఎప్పుడు తిందామా అని ఎదురుచూస్తుంటాయి. బురదకు అంత మసాలా కలిపి తాగమంటే కూడా మనిషి హాయిగా తాగుతాడు. మసాలా సహకారంతో మనిషి ఆ నీచమైన పనిని చెయ్యగలుగుచున్నారు. అతిలేకుండా, వండకుండా తినమంటే ఒక్కరు దానిజోలికి పోరు. మనకు మాంసాహారంపై కంటే మసాలాపై మక్కువ ఎక్కువ. మాంసపు ముద్దను ,చూస్తే మన మనస్సు విలవిలలాడుతుంది. ఎర్రటి రక్తాన్ని ఈ కన్ను చూస్తే చూడలేక ప్రక్కకు తిప్పుకుంటుంది. ముక్కు ఆ నీచువాసన వద్దంటున్నది. శరీర నిర్మాణం వ్యతిరేకిస్తున్నది. ఇన్ని విధాలుగా శరీర ధర్మాలు వ్యతిరేకించినా మనిషి మాత్రం దాన్నే కోరుకుని తింటున్నాడు. చివరకు ఏమి సాధిద్దాము? శరీరం వద్దన్న పని చేస్తే శరీరం మనకు ఎలా సహకరిస్తుంది. ఆరోగ్యాన్నెలా ఇస్తుంది.

### మాంసాహారం వల్ల శరీరానికి వచ్చే కష్టాలు

- తిన్న మాంసాహారం అరగాలంటే పొట్ట, ప్రేగులకు 8,10 గంటలపాటు ఏకంగా కష్టపడితే గానీ జీర్ణం కాదు. జీర్ణక్రియ జరగడానికి శరీరంలోని శక్తి చాలా అరగడానికే వృధా అయిపోతూ ఉంటుంది.
- మాంసాహారం తిన్న తరువాత మత్తు ఎక్కువగా ఉంటుంది. మన ప్రాణ వాయువు ఎక్కువగా జీర్ణకోశానికే ఖర్చు అయిపోతూ మెదడు పని చేయడానికి సరిగా చాలదు. దాంతో బుద్ధి మందం వచ్చేస్తుంది. 8,10 గంటలు నిద్రపోతే గానీ బడలిక పోదు. మాంసం తినే పులి 15,20 గంటలపాటు లేవకుండా నిద్రపోతుంది. మనకు కూడా జీవితం నిద్రకే ఎక్కువగా పోతుంది.
- తామసిక, రాజసిక గుణాలు వచ్చేస్తాయి. దానివల్ల కోపాలు, చిరాకులు ఎక్కువగా ఉంటాయి. మొండితనం పెరుగుతుంది. అందరిలో ఉన్న చెడును చూస్తామే తప్ప మంచి కనబడదు. మనస్సు ఎప్పుడూ చిరాకుగా, అశాంతిగా ఉంటుంది.
- మలబద్ధకం బాగా వస్తుంది. విరేచనంలో రక్తం పడడం, పైల్స్ రావడం మొ॥నవి జరుగుతాయి. 2,3 రోజులకొకసారి విరేచనం వస్తుంది.
- శరీరంలో క్రొవ్వు పదార్థాలు బాగా పేరుకుని పోతాయి. క్రొవ్వు, కొలెస్ట్రాల్ పదార్థాలు పేరుకోవడానికి సహకరించే లైజీన్ పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. దానివల్ల గుండె జబ్బులు, పక్షవాతాలు వచ్చే గుణం ఉన్నది
- ప్రేగులలో చెడ్డ సూక్ష్మజీవులను పెంచే గుణం ఉంటుంది.
- పోషక పదార్థాలు శరీరానికి అందవు. దానితో అనేక ఇతర సమస్యలు వస్తాయి.
- మాంసాహారం వండుకోవడానికి ఎక్కువ నూనె, ఉప్పు, మసాలాల వల్ల శరీరానికెంతో హాని కలుగుతుంది.
- ఆ ఆహారము వరీరానికి బలాన్నివ్వడానికి బదులుగా ఆ మాంసాహారం జీర్ణం కావడానికే మనలో ఉన్న శక్తి అంతా ఖర్చు ఎక్కువగా అయిపోతుంది. సుమారుగా 60,70 శాతం శక్తి మనలో ఉపయోగిస్తే గాని జీర్ణం కాదు.
- దీర్ఘరోగాలు కాన్సర్స్ లాంటి మొండి రోగాలు వచ్చే అవకాశాన్ని మూడువంతులు పైగా మానిశాఖాహారం వైపు మారుతున్నారు.

ఇన్ని కష్టాలను, నష్టాలను శరీరానికి మిగిల్చే మాంసాహారాన్ని తినవచ్చా? మనిషికి తగదు కాబట్టే మన పెద్దలు దీనికి నీచు అని పేరు పెట్టారు. అంటే, అన్నిటికంటే నీచమైనది కాబట్టి మాంసాహారాన్ని అలా పిలిచేవారు. ఆ నీచమాంసాలను తింటే మనకు కూడా నీచస్థితి లభిస్తుంది. ఎవరైనా తప్పు చేస్తే ఏరా నీచుడా, ఏమి పనిరా అని తిట్టేవారు. ఈ రోజులలో ఈ తిట్టు ఎవరూ వాడడంలేదు. ఎందుకంటే అందరూ తింటున్నారు. కాబట్టి అలాంటి తిట్లు పూర్తిగా అంతరించిపోయాయి.

మాంసాన్ని తినేవారికి కూడా చివరకు ఆ నీచువాసన అంటే గిట్టదు. అందుచేతనే, మాంసాహార భోజనం చేసాక అందరూ ఈచేతిని పూర్తిగా సబ్బుపెట్టి మరీ 2,3 సార్లుగా కడుక్కుంటారు. నోటిని మరీ పుక్కిలించి, నోట్లో నీచు వాసన పోవడానికి సోంపు కానీ, వక్క గానీ, తాంబూలంగానీ, ఏదొకటి వేసుకుని శుభ్రపరుచుకుంటారు. పావుగంట సేపు చేతిలో పట్టుకున్నందుకు చేతిని, పావుగంట సేపు తిన్నందుకు నోటిని కడుకుంటున్నాడు గానీ 8,10 గంటలపాటు ఉండే పొట్టను ఏమివేసి కడుగుతున్నాడు. ఆ సారం లోపలికి వెళ్ళి అన్ని జీవకణాలలో పేరుకుంటుంటే వాటిని ఏమి వేసి కడుగుతున్నాడు. శవాన్ని చూసి వచ్చిన భాగ్యానికి శరీరంమైల పడుతుందని భావించే మన సంస్కృతిలో, శవాలనే తినే సాంప్రదాయం మనకెందుకండి. జీవులను చంపే సంస్కృతి కాకూడదు మనది, ఈ సృష్టిలో ఇతర ప్రాణాలను మనం రక్షించాలిగానీ భక్షించకూడదు. మనిషిగా, మానవతామూర్తిగా మీరు మరొక్కసారి ఆలోచించండి! చుట్టాలొచ్చారని, అబ్బాయి సెలవులకు వచ్చాడని, అల్లుడు వచ్చాడని, బర్తడే అని, మ్యారేజ్ డే అని ఇలాంటి మాటలు చెప్పి మనసాటి ప్రాణిని, మనతోటి జీవిని గొంతుకొసి హింసించి, మనం విందులు చేసుకోవడం ధర్మమా!మనిషిగా తగినదేనా! ఇలాంటి హింసను విడనాటి మంచి మనసుతో మంచి ఆహారాన్ని తినే ప్రయత్నం చేద్దాం. కారుకు కిరోసిన్ పోస్తే ఆ కారు మన్నిక, లాగుడు, పొల్యూషన్ ఎలాగుంటాయో, మన శరీరానికి మాంసాహారం కూడా కిరోసిన్‌లాంటిది. ఇలాంటి ఆహారాన్ని తినే చెడ్డ అలవాటును వదిలిపెట్టి మంచి అలవాటును నేర్చుకుందాము. హీరో హోండాకు లీటరు ఆయిలు పోస్తే 75కి.మీ.పొల్యూషన్ లేకుండా ఎక్కువ పికప్‌తో ఎక్కువ దూరం పరిగెత్తినట్లే మన శరీరము కూడా కొబ్బరి, మొలకెత్తిన విత్తనాలను, ఖర్జూరాన్ని, పండ్లను కనుక తింటే ఎన్నోగంటలపాటు అలుపు, ఆయాసం లేకుండా, రోగాలు, మనశ్శాంతితో ప్రయాణించగలదు. రేపట్నుంచీ మీ శరీరమునే వాహనానికి ఇలాంటి మంచి ఇంధనం పోసి రిపేర్లు రాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకుంటారని ఆశిస్తున్నాను.

# విద్యార్థులు విసూత్నంగా ఆలోచించండి

- బర్డ్ కృత్రిమ అవయవాల తయారీ కేంద్రం
- సైన్స్ మ్యూజియానికి ప్రధానితో శంకుస్థాపన
- పలు ప్రారంభోత్సవాల్లో సీఎం చంద్రబాబు

**తిరుపతి :** విద్యార్థులు విసూత్నంగా ఆలోచించాలి. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఆవిష్కరణల దిశగా అడుగులు వేయాలి. ముఖ్యంగా విద్యార్థునులు చాలా తెలివైనవారు. సమర్థులు కూడాను. మీరంతా అంకితభావంతో సమాజానికి పాటుపడాలి... అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. ఒకప్పుడు కూతుళ్ల పెళ్లిళ్లు అంటే తల్లిదండ్రులకు కష్టంగా ఉండేదని, నేడు ఎదురుకట్నం ఇచ్చి వివాహాలు చేసుకునే పరిస్థితి వచ్చిందని అభిప్రాయపడ్డారు. తిరుపతిలో రూ.42.3 కోట్లతో నిర్మించిన బర్డ్ ఆసుపత్రి భవనాలు, రూ.182.11 కోట్లతో నిర్మంచిన శ్రీ పద్మావతి మహిళ వైద్మాకళాశాల భవనాలను ఆయన ప్రారంభించారు. బర్డ్‌లో వివిధ విభాగాలను పరిశీలించి రోగులతో మాట్లాడారు. జీరో ఇన్‌ఫెక్షన్ ఆస్పత్రిగా తీర్చిదిద్దుతున్నారంటూ బర్డ్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ జగదీశ్‌ను అభినందించారు. తిరుపతిలోని బర్డ్,రుయా,స్విమ్స్‌లను ఒకే గూటి కిందకు తెచ్చి సమీకృత ఆసుపత్రిలుగా తీర్చిదిద్దుతామని, ఆసియాకే మణిహారంగా నిలిచిన 'బర్డ్' ఆస్పత్రిలో త్వరలోనే కృతిమ అవయావాల తయారీ కేంద్రాన్ని ప్రారంభిస్తామని సీఎం ప్రకటించారు. వచ్చే నెలలో ఇస్కా కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ రానున్నందున మూజ్యియం నిర్మాణానికి శంకుస్థాపన చేయిస్తామని చెప్పారు. బర్డ్ ఆస్పత్రి చలవతో ఇక్కడి రోగుల కళ్లలో ఆనందం చూడగలుగుతున్నామని పేర్కొన్నారు. వైద్య రంగంలో కూడా సాంకేతికతను ఆచార్యులు, విద్యార్థులు వినియోగించుకోవాలి. ప్రతీ విశ్వవిద్యాలయంలో వైఫై సౌకర్యం కల్పిస్తున్నాం. అలిపిరి వద్ద సైన్స్ మూజ్యియం ఏర్పాటు చేయబోతున్నాం దీనిపై డీఆర్‌డీవో సలహాదారు సతీష్‌రెడ్డితో మాట్లాడాను. జనవరిలో సైన్స్ కాంగ్రెస్‌లో పాల్గొనేందుకు ప్రధాని నేరేంద్రమోదీ ఇక్కడికి వస్తున్నారు ప్రపంచంలోనే ఐదు ఉత్తమ రాజధానుల్లో ఒకటిగా అమరావతి నిలుస్తుందన్నారు. తిరుపతి పర్యటనలో భాగంగా జనవరిలో ఇక్కడ నిర్యహించనున్న జాతీయ సైన్స్ కాంగ్రెస్‌పై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ...సదస్సుకు 10,500 మంది ప్రతినిధులు హాజరవుతారు. నాలుగు స్లీనరీ హాళ్లను సిద్ధం చేస్తున్నాం. ఇస్కా కోసం రూ.170 కోట్లు ఖర్చు చేస్తున్నాం 26వ తేదీ నాటికి పనులు పూర్తి చేయాల్సిందిగా గుడువు విధించాను. ఈ నెల 26 తర్వాత పరోసారి ఇక్కడికి వచ్చి క్షేత్రస్థాయిలో పనులను పరిశీలిస్తాను. ఈ నెల 27,28,29 తేదీల్లో తిరుపతిలో జాతీయ ఎకనామిక్ అసోసియేషన్ సదస్సు కూడా జరుగుతోంది. ఫిబ్రవరిలో ఉపకులపతుల సమావేశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఎస్వీయూ కీర్తిని పెంచాలి. అని సీఎం అధికారులకు సూచించారు.

సాంకేతిక సమస్యతో నిలిచిన సీఎం బస్సు : రేణిగుంట నుంచి తిరుపతి నగరానికి బయలుదేరిన కాన్వాయ్‌లో సీఎం ప్రయాణించిన బస్సులో సాంకేతిక సమస్య ఏర్పడింది. మార్గమధ్యలో లవిలాల వద్ద ఏసీలో సమస్య రావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు కారులోకి మారారు. దాంతో రోడ్డుపై కాన్వాయ్ కొంత సమయం ఆగింది.

# చీటీల వ్యాపారాలు బంద్..

- తగ్గిన ఆర్థిక లావాదేవీలు
- తీవ్ర సంక్షోభంలో వ్యాపార రంగం

**రాజధాని ప్రతినిధి–సత్తెనపల్లి :** పట్టణంలో వ్యాపారాలన్నీ దాదాపుగా చీటిపాటలు, రోజూ వారి చెల్లింపుల పద్ధతిన నగదు వ్యాపారం పైనే ఆధారపడి నడుస్తున్నాయి. ఈ విధంగా గత ఎన్నోఏళ్ళుగా కొనసాగుతూ వ్యాపారుల వారి వ్యాపారాల నిర్వహణకు ఎంతో వెసులుబాటుగా ఉంటుంది. పెద్ద నోట్ల రద్దు ప్రభావం పుణ్యమాని అన్ని రంగాలపై ఈ ప్రభావం ఎక్కువగా చూపింది. ముఖ్యంగా వ్యాపార రంగం కుదేలైంది. దీనికితోడు ఎంతో కాలంగా నిరంతరాయంగా జరుగుతున్న చీటీపాటల వ్యాపారాలు కూడా దాదాపుగా స్థంభించాయి. ఇందుకు ప్రధాన కారణంగా ఆ వ్యాపారులు చెబుతున్న కారణాలు ఇలా ఉన్నాయి. తగినంత సంఖ్యలో నోట్లు లభించక పోవడం, పాడుకున్న పాటదారులకు సకాలంలో వారికి ఇవ్వవలసిన మొత్తాలను చెల్లించలేక పోవడం, అప్పటికే పాడిన పాట దారులు కూడా తమకు ఇవ్వవలసిన మొత్తాలను చెల్లించలేక పోవడం వంటి ఇతర కారణాలతో ఏమి చేయాలో తోచని పరిస్థితులలో మరో మూడు మాసాల వరకు తమ వ్యాపారాలను ఆపి వేసినట్లుగా వారు వివరిస్తున్నారు. పరిస్థితి మూడు మాసాల అనంతరం కొంత మేరకు మార్పు జరగవచ్చునని తాము భావిస్తున్నట్లు, లేని పక్షంలో ఈ గడువును మరి కొంత పెంచే అవకాశం కూడా ఉందని చెబుతున్నారు. దాదాపుగా రోజూ వారి నగదు చెల్లింపుల వ్యాపారులు కూడా ఇదేబాటలో పయనిస్తున్నారు. ఫలితంగా వ్యాపార వర్గాలలో ఆందోళనకర పరిస్థితులు చోటు చేసుకున్నాయి. ఇటు వ్యాపారాలు లేక, చీటీపాటలు లేక, ఖాతాదారులకు అప్పులు ఇవ్వలేక తాము పడుతున్న పాట్లు వర్ణనాతీతంగా ఉన్నాయని అంటున్నారు. పరిస్థితులు ఎప్పుడు అనుకూలంగా వస్తాయో ఎదురు చూడవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగదు రహిత లావాదేవీల విధానం అమలు మరి కొంత వ్యవధి పట్టగలదని కూడా వారు అంటున్నారు. స్వైపింగ్ మిషన్ల ఏర్పాటు, వాటి వాడకంపై పూర్తి అవగాహన, ప్రజలు కూడా వీటి వాడకంపై పూర్తి అవగాహన వంటి పద్ధతులు పూర్తి స్థాయిలో అమలైతే తప్ప వ్యాపార రంగాలు ముఖ్యంగా పట్టణాలలో కోలుకోవడం కష్టమని కూడా వ్యాపారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఈ- చెల్లింపులకు రూ.కోటి బహుమతి

- నగదు రహిత లావాదేవీల కోసం నీతి ఆయోగ్ కొత్త పథకం
- లక్కీ లాటరీలతో బంపర్ ఆఫర్లు
- సిద్ధమైన ప్రతిపాదనలు

**రాజధాని ప్రతినిధి–అమరావతి :** ఒక వైపు నల్లధనం గొడవతో సద్దుమణగళ ముందే తాజాగా నగదు రహిత లావాదేవీల హడావుడి మొదలైంది. నగదు రహిత లావాదేవీలు చేసే వారి కోసం నీతి అయోగ్ ఒక పధకాన్ని ప్రవేశపెట్టి బోతున్నట్లు సమాచారం. ప్రాధాన్యత సంతరించుకున్న ఈ స్కీమ్‌కు సంబంధించి కసరత్తు పూర్తికావచ్చింది. త్వరలోనే అధికారికంగా ఒక ప్రకటనలో వెలువడే అవకాశాలున్నాయి. ఎలక్ట్రానికి చెల్లింపులు చేస్తున్న వారికి కోటి రూపాయల బహుమతితో పాటు పలు రకాల ఆక్షరణీయమైన ఆఫర్లు ఇవ్వాలని నీతి అయోగ్ సంకల్పించినట్లు తెలిపింది. ఇందుకు సంబంధించి పూర్తియినట్లే. ఇవి చేతుల్లో మారకానికి ఉపయోగపడవు. వీటిని రద్దు చేసి నిర్మూలిస్తారు. వాటి స్థానంలో అంతే విలువగల కొత్త కరెన్సీని ముద్రించి మార్కెట్లోకి విడుదల చేస్తారు. ఈ ప్రక్రియ కోసం బ్యాంకుల్లో దాచిన శిథిలావస్థకు చేరుకున్న 100,50,20,10,5 రూపాయిల నోట్లను ఇప్పుడు బ్యాంకర్లు బయటకు తీసి కట్టలు కడుతున్నారు. వీటినే చిల్లరగా ఖాతాదార్ల కందిస్తున్నారు. చిల్లర చేతికొచ్చినా ఈ నోట్లు మార్కెట్లో మారడంలేదు. అసలీ నోట్లను గట్టిగా పట్టుకుంటేనే చినిగిపోతాయిన అప్పటికే నిలిగిపోయి.. పొరలొచ్చి.. పిండిరాలిపోయి నిర్వీర్యమైన స్థితిలో ఉన్న ఈ నోట్లు తప్ప తక్కువ విలువగల మంచినోట్లు తమ వద్దలేవని బ్యాంకర్లు చెప్పేస్తున్నారు.దీంతో ఖాతాదార్లకు మరో కొత్త సమస్య వచ్చి పడినట్లయింది. పెద్దనోట్ల రద్దు జరిగి 34 రోజులైనప్పటికీ ఇంకా ఓ స్పష్టమైన ఆర్థిక విధానాన్ని కేంద్ర ప్రకటించలేదు. ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ నుంచి సీనియర్ మంత్రులు, పార్టీ నాయకులంతా ఒకే విధమైన ప్రకటనలు చేస్తున్నారు. భావి భారత ప్రయోజనాల కోసమే పెద్దనోట్ల రద్దు ప్రక్రియ చేపట్టామని చెబుతున్నారు. దీనివల్ల భవిష్యత్‌లో ప్రజలకెంతోమేలు చేకూరుతుందంటున్నారు. అయితే జరగబోయే మేలేంటి? ఏ రకమైన ప్రయోజనాల సిద్దస్తాయన్న అంశంపై ఏ ఒక్కరు స్పష్టతివ్వడం లేదు. పైగా ఈ మధ్య మరో కొత్త తరహా ప్రచారాన్ని మొదలెట్టారు. తమ కారణంగానే రూ.100,రూ.50 నోట్లకు విలువ పెరిగిందటున్నారు. గతంలో ఈ నోట్లనెవరూపెద్దగా విలువిచ్చేవారుకాదు.. పైగా చులకనగా చూసేవారు. ఇప్పుడిచేనోట్ల కోసం జనం తాపత్రయపడుతున్నారు. భద్రంగా దాచుకుంటున్నారంటూ ప్రకటనలిస్తున్నారు. ఇవి ప్రజలకు మరింత చిర్రెత్తిస్తున్నాయి. ఓ వైపు చిల్లర లేక నానా కష్టాలు పడుతుంటే కేంద్ర తమను ఎత్తిపొడుపు మాట్లాల్డాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. 1000, 500నోట్ల కద్దు తర్వాత అంతకంటే అధిక విలువకలిగిన 2000 నోట్లను ప్రభుత్వం మార్కెట్‌లోకి విడుదల చేసింది. రోజువారి మారకానికవసరమైన 100,50,20,10,5 రూపాయల నోట్ల మాటే మార్చింది. ఈ నోట్లను ముద్రించాలన్న ఆలోచనను కూడా పక్కనపెట్టేసింది. పేదలకు రోజూ ఈ నోట్లతోనే పనిబడుతుంది. చిల్లర వ్యాపారులకు ఇవే అక్కరకొస్తాయి. ఇప్పుడు అసలు నగదులేక.. ఉన్నా చిల్లరదొరక్క దేశ వ్యాప్తంగా కోట్లాదిమంది చిల్లర వ్యాపారులు ఉపాధి కోల్పోయారు. టి, బడ్డీలు వెలువెలబోతున్నాయి. చిన్న చిన్న హోటళ్ళకు జనం కనుమరుగయ్యారు. కూరగాయలు, పాలప్యాకెట్లు నీటిప్యాకెట్లు, సిగరెట్ల విక్రయదార్లకు బోణీలు కావడంలేదు. ప్రతి కొనుగోలుకు కార్డుల్ని వినియోగించోచ్చంటూ కేంద్ర సూచనలిస్తోంది. పైగా కార్డువాడితే ప్రయోజనాలు కల్పిస్తాం.. రిబేట్ కల్పిస్తామంటూ ప్రకటనలిస్తోంది. అయితే కార్డులు కేవలం ధనికులు, వ్యాపారులు, ఉద్యోగులకే అక్కరకొస్తాయి. అది కూడా నెలవారీ నిర్ణీత ఆదాయం సమకూరేవారికే ఈ విధానం అందుబాటులో ఉంటుంది. కార్డుద్వారా కొనుగోలు చేయాలంటే ముందుగా బ్యాంకులో నగదు జమ చేయాలి. అసలు ఆదాయమే లేనివర్గాలకు ఏ విధంగా కార్డులుపయో గపడుతాయన్నది కేంద్రం వివరించడంలేదు. పెద్దనోట్ల రద్దు అనంతరం దేశవ్యాప్తంగా 40నుంచి45శాతం మందికి రోజువారి ఉపాధి కొరవడింది. చేతివృత్తులు, భవననిర్మాణ కార్మికులు, మత్స్యకారులు, తోపుడుబండ్ల వర్తకులు, బడ్డీలు, చిల్లరకొట్ల యజమానులు ,రోజువారి కూలీలకు బతుకు సందర్భంగా మారింది. ప్రతిరోజు కనీసం రెండుమూడొందలు బిచ్చం ద్వారా సంపాదించే వారంతా ఇప్పుడు ఒకపూట తిండి కోసం కళ్ళప్పగించి చూడాల్సొస్తోంది. చిల్లరలేక వీరికి బిచ్చం పడ్డంలేదు. దేశంలో వీరి సంఖ్య ఆషామాషీకాదు. కోటిన్నరకు పైగానే ఉంటుందని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. వీరంతా కూడా ఇప్పుడు తిండికి మొహం వాయాల్సిన దుస్థితినెదుర్కొంటున్నారు.

# అంతరరాష్ట్ర కరాటేలో విద్యార్థుల ప్రతిభ

**అన్నంరెడ్డి సుబ్బారావు, రాజధాని ప్రతినిధి, కొయ్యలగూడెం :** చాగల్లులో అంతరరాష్ట్ర యజెన్‌కామ్ గోజురుమో కరాటే కొబుడో సంస్థ నిర్వహించిన ఛాంపియన్ షిప్ పోటీలలో మండలలోని గవరవరం సాయి రాకేష్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు, కన్నాపురం జడ్.పి. హైస్కూల్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, కె.ఆర్.పురం ఎ.పి. గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థి ప్రతిభ కనపరిచి బహుమతులు సాధించారు. సాయిరాకేష్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్దులు వై.తేజ అనురాగ్,(కమిటీ), వి.పవన్(కటా) ,పి.రోహిత్ (కటా) పోటీలలో మొదటి స్థానాలు సాధించి బంగారు పతకాలు గెలిచారు. పి.లలితసాయి, ఎన్.బినీల్‌సాయి, బి.నరసింహాచారి, కె.రాజేష్‌లు (కటా) ద్వితీయ స్థానాలు సాధించి రజిత పతకాలు గెలిచారు. ఎస్. నాగదుర్గ, జి.మమత, జె.మోక్షిత, వై తేజ అనురాగ్‌లు (కటా) పోటీలలో తృతీయ స్థానంలోని నిలిచి కాంస్య పతకాలు పొందారు.కన్నాపురం జడ్.పి. హైస్కూల్ విద్యార్థులు సుధీర్,బోను మద్దికిరణ్, ప్రాథమిక పాఠశాల, 5 వతరగతి విద్యార్థి మోడీపల్లి దశరథ రామకృష్ణ(కటా) ప్రథమ స్థానంలో నిలిచారు. 7 వతరగతి విద్యార్థి మోడీపల్లి కార్య సుమశ్రీ గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థి బి.రాజేష్‌లు (కటా) ద్వితాయస్థానాలు సాధించారు. సాయి రాకేష్ విద్యాసంస్థ చైర్ పర్యన్ ఎస్.ఆర్.ఆర్.సుభద్రాదేవి 'కరస్పాండెంట్ నరసింహారాజు,కన్నాపురం కరాటే మాస్టర్ పారేపల్లి నాగులు విజేతలను అభినందించారు.

# సమిష్టి నాయకత్వంతో పార్టీబలోపేతం

**రాజధాని–పెనుమంట్ర :** రానున్న ఎన్నికల్లో గెలుపు వైసీపీదేనని ఆచంట నియోజకవర్గ సమన్వయ కర్త కావూరు శ్రీనివాస్ అన్నారు. మండల కన్వీనర్ వైట్ల కిషోర్ నివాసంవద్ద పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. కార్యకర్తలు, నాయకులు ప్రజాప్రతినిధులు గుర్తించి, పరిష్కారించడానికి అధికారులను సంప్రదించాలన్నారు. పెద్దనోట్ల రద్దుతో ఆర్థిక వ్యవస్థ కుంటుపడిందని, గ్రామాల్లో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, విశ్రుత ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రానున్నకాలం ప్రజాభిమానాన్ని చూరగొంటున్న పార్టీ వైఎస్ఆర్ సీపీదేనని రాష్ట్ర నాయకులు కారామూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. పెనుమాత్ర మండలం నెలమూరు గ్రామాలో పార్టీ నాయకులు కుచ్చర్లపాటి. వెంకట పతిరాజు ఇంటివద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలలో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఇప్పటికే పార్టీలోకి వలసలు ప్రారంభమయ్యాయని త్వరలో పెద్దపెద్ద నాయకులు పార్టీ మారడం భయమని తెలిపారు. చంద్రబాబు ఎన్నికలవాగ్దానాలు, మోసాలు ప్రజలకు వివరించాలని కొరారు. ఈ కార్యక్రమంలో పార్టీనాయకులు మేడపాటి సాయి చంద్రమౌళిశ్వరరెడ్డి, వైట్లకిషోర్, దాట్ల రామారాజుల, కర్రి.వేణుబాబు, వీరవల్లి.స్వామి, మునిబాబు, దొంగదుర్గ ప్రసాద్, బుర్రా రవికుమార్, నేలపూడి.రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సకల మానవులకు శాంతి సందేశం

# క్రీస్తు జన్మదినం







క్రీస్తు జననం వాగ్దానం నెరవేర్పు. ఒక ప్రపచనం నెరవేర్పు. ఒక చారిత్రాత్మక సత్యం. ఒక శాశ్వత అవసరం. యెహూవాదేవుడు సృష్టించి ఆదాము అని పేరు పెట్టారు. ఆదాముకు సహవాసానికి హవ్వను సృష్టించాడు. వారికి ఏదేను వనాన్ని అప్పగించాడు కాని దేవుని చే శిక్షించబడిన లూసీఫర్ (సాతాను) ప్రతీకారంతో హవ్వను, ఆదామును కలిపి మోసగించాడు. తత్పలితంగా వారు దేవుని సహవానం ఏదేను నివాసం పోగొట్టుకొని అనేక కష్టాలకు గురయ్యారు. కాని దేవుని ప్రేమ వారిని విడనాడలేదు. వారిని కాపాడుటకు ప్రవక్తలను న్యాయాధిపతులను నాయకులను ఎందరినో వారికై వారి నుంచి సిద్ధపరచి పంపించాడు. అయినా మానవుల తీరు మారలేదు. కనుక దేవుడు ఒక శాశ్వత ఒడంబడిక వారితో చేయదలచుకొని వారికై తన ప్రియకుమారుడు క్రీస్తును ఈ లోకానికి పంపించాడు దానికై బెత్లెహేము (రొట్టెల) గ్రామాన్ని ఎంపిక చేసుకున్నాడు. దీని ప్రవచనం మీకా గ్రంథము 5..2 వచనము బెత్లేహేము ఎఫ్రతా, యూదావరి కుటుంబములలో నీవు స్వల్పగ్రామైనను నీ కొరకు ఇశ్రాయేలీయులకు ఏలబోవువాడు నీలో నుంచి వచ్చును' మరి క్రీస్తు పూర్వము లేదా? అని అనేకమందికి సందేహము కలగవచ్చును కాని క్రీస్తు వాక్యమునుకు సజీవరూపము. దీనికి నిరూపణ యెహోవా సువార్త 1,1 వచన నుంచి 5వరకు "ఆదియందు వాక్యముండెను వాక్యము దేవునియెద్ద యుండెను ఆయన ఆదియందు దేవుని యొద్ద ఉండెను". సమస్తమును ఆయన మూలముగా కలిగెను. కలిగినదేదియు ఆయన లేకుండా కలుగులేదు. ఆయనలో జీవముండెను ఆ జీవము మనుష్యులకు వెలుగై యుండెను.

అంతే కాకుండా ప్రవక్తలు ప్రవచించిన విధంగా 'ఇదిగో కన్యక గర్భవతియై కుమారుని కనెను. ఆయనకు ఇమ్మానుయేలు పేరు పెట్టబడును. ఆయన కన్యకయైన మరియకు జన్మించి ప్రజలకు తనపాపములనుంచి రక్షించుటకై యెహోవాదేవుడు ఏర్పరిచిన ఒక శాశ్వత రక్షణయే క్రీస్తు. ఇమ్మానుయేలుగా దేవుడు మనకు తోడు అని అర్థము అంటే యెహోవా దేవుడు క్రీస్తు రూపంలో మనకు తోడై ఉన్నారని అర్థము.

క్రిస్మస్ అను మాటకు క్రీస్తు పూజించుట అని అర్థం కలదు. అమాయకులు అయిన గొర్రెలుకాపరులు, ఎంతో మేథావులు అయిన తూర్పుదేశ జ్ఞానుల, పరిశుద్ధులైన దేవదూతలు ప్రధమముగా క్రీస్తును పూజించారు. ఆ తరువాత అనేకులు గొప్ప భక్తులుగా ప్రశంసించబడిన వారు క్రీస్తును వివిధ కాలాలతో పూజించారు. మనము కూడా మనసుతో ఒక రీతిలో క్రీస్తును క్రిస్మస్ సందర్భంగా పూజిస్తాము. దీనికి ఒక చిన్న కథను ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఒక ధనంవంతుడైన పెద్ద అధికారి తనకు గల అందరినీ పిలిచాడు. ఆ కుమారుడు ఏడాది వయస్సుగల వాడు. అతనిని బంగారు ఊయలలో ఉంచి ఆ అధికారి దంపతులు అందరికీ ఎదురేగి స్వాగతము చెప్పుతూ ఉన్నారు. వచ్చిన అతిధులు అత్యంతంవిలువైన బహుమానాలు తెచ్చి అబిడ్డ ఉన్న ఊయలలో ఉంచసాగారు. ఈ లోగా అబాలుడు అలిసిపోయి, ఊయలలోనే నిద్రపోయాడు. వచ్చిన వారంతా ఇచ్చిన, బహుమతులతో ఊయల నిండిపోయింది. చాలా సేపైన తరువాత అందరూ వెళ్లిన తరువాత తల్లిదండ్రులకు బిడ్డ గుర్తుకురాగానే బిడ్డను వెతకడం ప్రారంభించారు. కాని అబిడ్డ కనపడటంలేదు. చివరకు ఊయలలోనిబహుమతులు తీసిచూడగా, ఊపిరి ఆడక ఆ ఊయలలోనే ఒక పక్క చనిపోయి కనపడ్డాడు. దీనితో వారి ఆనందం విషాదంగా మారింది. దీని సందేశం ఏమిటంటే క్రిస్మస్ అనేది క్రీస్తు మనలో జన్మించిన అనుభవం మనం మార్పుచెందాలనే ఉద్దేశ్యాన్ని నెరవేర్చుకొని మంచివారిగా మారడం, అంతేకాని కేవలం నూతన వస్త్రాలు ధరించడం, విందువినోదాలు చేసుకోవడం, టపాసుల కాల్చడం, ఊరేగింపులు జరుపుకోవడం, అడంబరంగా పండుగను ఆచరించడం కాదు. రాజధాని పాఠకులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు దేవుని నిండైన దీవెనలు కలగాలని కాంక్షిస్తూ...



# క్రిస్టమస్‌కి మేం రెడీ



## రామ్‌చరణ్ నటించిన ధృవ విజయోత్సవ వేడుకలు



**రాజధాని ప్రతినిధి, కోనసీమ న్యూస్-జివిఎన్.రావ్ :** మెగాస్టార్ చిరంజీవి తనయుడు మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ నటించిన ధృవ సినిమా విజయం కావడంతో ముమ్మిడివరంలో అభిమాన సంఘాల ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ధృవ చలనచిత్రం ప్రదర్శిస్తున్న శ్రీవెంకటేశ్వరా థియేటర్‌లో అభిమానులు ఏర్పాటుచేసిన భారీ కేక్‌ను థియేటర్ లెస్సి తోట సత్తిబాబు కట్‌చేసి అందరికీ పంచారు. పెద్ద ఎత్తున థియేటర్ బయట బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో లెస్సిస్ గణేశుల సతీష్, కె.చిట్టిరాజు, అభిమానులు మాదాల పరంకుశం, చిక్కం కుమార్, నలమాటి నాగేంద్ర, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగ్ మహాసంఘటన్ నేత సురేష్‌కు అవార్డు


నిమ్మకాయల సురేష్

**రాజధాని ప్రతినిధి, జివిఎన్.రావ్ :** వికలాంగ మహాసంఘటన్ రాష్ట్ర అధికార ప్రతినిధి నిమ్మకాయల సురేష్‌కు జిల్లాస్థాయి అవార్డు లభించింది. ఆయన దివ్యాంగులకు వివిధ రకాలకు సేవలతో పాటు సహకారాలు అందిసున్నందుకు గుర్తుగా జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ ఈ అవార్డును ఆయనకు ఇచ్చి సత్కరించింది. వికలాంగ్ సంక్షేమ శాఖ సహాయ సంచాలకుడు కెవి.సత్యనా రాయణ చేతులమీదుగా ఈ అవార్డును సురేష్ అందుకున్నారు. అలాగే ఇటీవల ఆశ్రయ జిల్లా వికలాంగ్ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా సంయుక్త కలెక్టర్ జె.రాధాకృష్ణమూర్తి చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. అవార్డు అందుకున్న నిమ్మకాయల సురేష్ పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో 1973లో ఆగష్టు 15న జన్మించారు. ఈయన తల్లిండ్రులు నిమ్మకాయల నాగేశ్వరరావు, తల్లి త్రివేణి. ఎన్నో సంత్సరాలుగా వికలాంగుల సంక్షేమ సంఘానికి సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలో నివాసం ఉంటున్నారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న నిమ్మకాయల సురేష్‌ను వికలాంగ సంక్షేమ సంఘాలతో పాటు పలువురు అభినందనలు తెలిపారు.

## కోనసీమ హ్యాపీక్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**రాజధాని ప్రతినిధి, జివిఎన్.రావ్ :** కోనసీమ హ్యాపీక్లబ్ నూతన కార్యవర్గం ఎన్నికైంది. స్థానిక సర్ సివి.రామన్ పబ్లిక్ స్కూల్‌లో జరిగిన సమావేశంలో క్లబ్ నూతన అధ్యక్షుడు ద్వారపూడి సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడిగా వేదులపల్లి మల్లేశ్వరరావు, కార్యదర్శిగా కెకెడి.ప్రసాద్, సహాయ కార్యదర్శిగా పోలిశెట్టి అకిరా దామోదరస్వామి, కోశాధికారి ఎం.నాగేశ్వరరావు, సలహాదారునిగా కానూరి అరవింద్, గౌరవాధ్యక్షుడిగా సూదా గణపతులు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం జనవరి 1వ తేదిన ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు నూతన అధ్యక్షుడు ద్వారంపూడి సత్యనారాయణరెడ్డి తెలిపారు.

## బాలయోగీశ్వరుల ఆశ్రమ కమిటీ నూతన చైర్మన్ ఎన్నిక

**రాజధాని ప్రతినిధి, కోనసీమ న్యూస్-జివిఎన్.రావ్ :** ముమ్మిడివరం శ్రీభగవాన్ బాలయోగీశ్వరుల తపో ఆశ్రమ కమిటీ నూతన చైర్మన్ వి.రామారావు ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆశ్రమ కమిటీ చైర్మన్‌గా ఉన్న మాజీ ఎంపి కెఎస్ఆర్.మూర్తి అనారోగ్యానికి గురి కావడంతో నూతన కమిటీ ఎన్నికైంది. ఆశ్రమ కమిటీ ఉపాధ్యక్షులు పెన్మత్స జగ్గపరాజు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ ప్రధాన కార్యదర్శి, కోశాధికారిగా పనిచేసిన వి.రామారావును నూతన అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎం.వెంకట్రావు, భూపతి వెంకటరమణ, మోకా మార్కండేయులు, బి.రాంజన్‌బాబు, మానేపల్లి సత్యనారాయణ, రవి పాల్గొన్నారు.

## భక్తులతో పోటెత్తిన వెంకన్న ఆలయం

**రాజధాని ప్రతినిధి, కోనసీమ న్యూస్-జివిఎన్.రావ్ :** కోనసీమ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన ఆత్రేయపురం వాడపల్లిలో వేంచేసియున్న శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయం భక్తులతో పోటెత్తింది. వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామునే స్వామివారిని ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ ఈవో బిహెచ్‌వి.రమణమూర్తి ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

## ఓటర్ల నమోదుకు 105 దరఖాస్తులు

**రాజధాని ప్రతినిధి, జివిఎన్.రావ్ :** ముమ్మిడివరం నియోజకవర్గం తాళ్లరేవు మండలంలో జరిగిన ఓటర్ల నమోదు కార్యక్రమంలో 105 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ ఎన్.జోసెఫ్ తెలిపారు. మండల పరిధిలో 69 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహించి 18 సంవత్సరాలు దాటిన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు.

## డెల్టా టింబర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బుద్ధేశ్వరరావు

**రాజధాని ప్రతినిధి, జివిఎన్.రావ్ :** శ్రీకోనసీమ డెల్టా టింబర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కర్రి బుద్ధేశ్వరరావు ఐదవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండు దశాబ్ధాలుగా ఆయన అ పదవిలోనే అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. అసోసియేషన్ ప్రతినిధుల సమావేశంలో అధ్యక్షుడిగా బుద్ధేశ్వరరావుతో పాటు కార్యదర్శిగా పొన్నాడ నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా బూరగాయల భరత్‌కుమార్, కోశాధికారిగా నిట్టాల శ్రీకృష్ణబాలాజీ, సంయుక్త కార్యదర్శిగా సురేష్‌కుమార్‌తో పాటు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. టింబర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బుద్ధేశ్వరరావు మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. అభినందనలు తెలిపివారిలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతో పాటు రేపాక సత్యనారాయణ, బోనం సత్యవరప్రసాద్, రేకపల్లి సూరిబాబు, దొమ్మేటి సాయిబాబు, గోకరకొండ హరిబాబు, నంధ్యాల బుజ్జి, నంధ్యాల దొరబాబు, నల్లా పవన్ తదితరులు ఉన్నారు.

## నగదు రహిత లావాదేవీలపై అవగాహన సదస్సు

**రాజధాని ప్రతినిధి, జివిఎన్.రావ్ :** నగదు రహిత లావాదేవీలన్నీ పారదృకంగా ఉండే విధంగా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందని అమలాపురం ఆర్డీవో జి.గణేష్‌కుమార్ పేర్కొన్నారు. రూరల్ మండలం బండారులంక గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద సర్పంచ్ బడుగు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో ఆర్డీవో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో గణేష్‌కుమార్ మాట్లాడుతూ వ్యాపారులు ఈ పాస్ మిషన్ల ద్వారా సామాన్యులను మోసం చేసే అవకాశం లేదన్నారు. తెలుగు సాఫ్ట్‌వేర్‌లోనే అన్ని వివరాలు నమోదు అవుతూ ఎప్పటికపుడు వినియోగదారులకు సమాచారం అందుతుందన్నారు. వ్యాపార లావాదేవీలన్నీ ఈ పాస్ విధానంలో జరిగితే ప్రభుత్వ ఆదాయం కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ పాస్ మిషన్లు వినియోగించే సమయంలో పిన్‌కోడ్లు అడుగుతున్నారని కొందరుచేసే తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దన్నారు. బ్యాంకుల వారీగా వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షన్లు సక్రమంగా అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సదస్సులో తహసీల్దార్ నక్కా చిట్టిబాబు, కార్యదర్శి నారాయణరావు, బ్యాంకు మేనేజర్లు, ఎంపిటిసిలు మందా నాగలక్ష్మి, పెనుమాల సునీత, మాజీ ఎంపిటిసి యాళ్ల వెంకటనాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సి అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారం

**రాజధాని ప్రతినిధి,జిన్.రావ్ :** అమలాపురం రూరల్ మండలం పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి, సలహా కమిటీ నూతన కార్యవర్గాన్ని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ప్రమాణ స్వీకారం చేయించారు. గ్రామ సర్పంచ్ పెచ్చెట్టి చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చైర్మన్‌గా జిల్లాల వెంకటశ్రీనివాస్‌రామర్స్, కమిటీ సభ్యులుగా పి.ఈశ్వరరావు, ఎ.రాముడు, డాక్టర్ సిహెచ్.పుష్కరరావు, అంబటి శారారాణి, కందేరి వెంకటక్ష్మి, కన్వీనర్‌గా ఈ.లక్ష్మిప్రసన్న ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో అమలాపురం ఎంపిపి బొర్రా ఈశ్వరరావు, జడ్పిటిసి అధికారి జయవెంటలక్ష్మి, బండారులంక పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ ఎస్‌కె.ముంతాజ్, నడింపల్లి ఉదయబాబు, ఎ.రాధానరసింహం పాల్గొన్నారు.

# నిజాలను సమాధి చేసే అవకాశవాద రాజకీయాలు



రోజురోజుకీ అవకాశవాద, కుతంత్ర రాజకీయలు పెరిగిపోతున్నాయి. అందుకు తాజా ఉదాహరణ తమిళ రాజకీయలు,సెప్టెంబరు 22న జయలలిత అపోలో ఆసుపత్రిలో చేరినప్పటినుంచి అన్ని రాజకీయ పార్టీల నాయకులు అపోలో ఆసుపత్రికి క్యూలు కట్టారు. అయితే ఒక్కరంటే ఒక్కరు కూడా ఆమె పరిస్థితిని నిజాయితీగా వెల్లడించలేక పోయారు. ఎందుకంటే జయలలిత ప్రియసఖి పేరుతో శశికళ ఆమెను చూడకుండా వెనుతిరిగేలా చేశారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, రాజ్‌నాథ్ సింగ్, ఆరాష్ట్ర గవర్నర్ విద్యాసాగర్, ఆమె నిజ పరిస్థితిని ప్రజలకు తెలపలేదు సరికదా తమ అవకాశవాద రాజకీయాలకు అనుగుణంగా పావులు కదిపారు. తమ ప్రియతమ ముఖ్యమంత్రి ఆరోగ్యంపై తమిళ ప్రజలు అందోళన చెందారు కాని, రాజకీయాల నాయకులు తాపీగా తమ పనిని చక్కబెట్టుకున్నారు. జయలలిత గుండెపోటు విషయం తెలియగానే ప్రధాని నరేంద్రమోడీ ఆఘ మేఘాలపై విద్య సాగర్‌ను చెన్నై పంపి, పరిస్థితిని గమనించమన్నారు. ఆదే తరహాలో వెంకయ్యానాయుడు కూడా పంపారు.

జయలలిత మృతదేహాన్ని ఆసుపత్రిలో ఉండగానే వీరంత సమావేశమై ముఖ్యమంత్రి ఎన్నికను మొదలు పెట్టారు. అప్పటికే ఎన్నికైన పన్నీర్‌సెల్వంను పక్కన పెట్టాలని, ఆ స్థానంలో దొరైస్వామిని నియమించలనుకున్నారు. అయితే మోడీ వెన్నుముక లేని పన్నీరు సెల్వంకే మద్దతు ఇవ్వడంతో ఆయననే పదవిలో కొనసాగించారు. మొదటి వ్యతిరేకించిన శశికళ పార్టీ నాయకత్వాన్ని మోడీ రాకతో ఆమెనే పగ్గాలు చేపట్టే విధంగా చేశారు. జయలలిత పార్థీవ దేహాన్ని సందర్శించడానికి వచ్చిన ప్రధాని శశికళ తలపై చేతులు వేసి బుజ్జగింజటాన్ని,మూడుసార్లు తలను గుండెకు ఆ నించి కన్నీరు మున్నీరైన సెల్యాన్ని ఓదార్చిన తీరు ప్రేక్షకుల వీక్షణాలనుంచి ఎవరూ తప్పించలేరు. ఆవిధంగా బీజేపీకి ఏమాత్రం స్థానం లేని తమిళనాట తమ పాదాన్ని మోపటానికి కమలదళం తహతహలాడుతోంది. నిజానికి ఆరాష్ట్రంలో ప్రాంతీయ పార్టీదే హవా... కాని డీఎంకేకు పక్కకు నెట్టి ఎలా గైనా తమ ఉనికిని అక్కడ ప్రదర్శించాలన్నదే బీజేపీ కుయుక్తి .

జయలలిత అంత్యక్రియలుకాగానే ఆసుపత్రి అందించిన చికిత్సపై అనుమానాలను సంధిస్తూ సీనియర్ నటి గౌతమి ప్రధాని నరేంద్రమోడీకి లేఖ రాశారు. దానిపై స్పందించక పోవడంతో సమాధానం చెప్పండి... అంటూ మరో ఉత్తరం రాసినా ప్రయోజనం లేకపోయింది. ఈ చర్య ద్వారా నటీమణిపై పార్టీవర్గాలు గుర్రుగా ఉన్నాయి. అవినీతి నాయకులను చెప్పుచేతల్లో ఉంచుకొని, ప్రజల సమస్యలు పట్టించు కోకుండా,ఎన్నికల కూటమితో గద్దెనెక్కాలనుకునే రాబందు రాజకీయాలకు ప్రజలు సరైన సమాధానం చెబుతారని ఆశిద్ధాం...

## ఘనంగా మాజీమంత్రి డాక్టర్ మెట్ల ప్రథమ వర్ధంతి



**రాజధాని ప్రతినిధి,జిన్.రావ్ :** మాజీ మంత్రి, దివంగత తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు మెట్ల రమణబాబు, సోదరులు డాక్టర్ మెట్ల వెంకటసూర్యనారాయణరావు, బాబ్జీలను పలువురు పరామర్శించారు. అమలా పురం పట్టణంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధికారులు, అభిమానులు మెట్ల చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి, హోంశాఖా మంత్రి నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ మాజీ మంత్రి, దివంగత డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు కోనసీమ ప్రాంత అభివృద్ధికి చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎంపి తోట నరసింహం, అమలాపురం ఎంపి పండుల రవీంద్రబాబు, జిల్లాపరిషత్ చైర్మన్ నామన రాంబాబు, డిసిసిబి చైర్మన్ వరపుల రాజా, ఎమ్మెల్యేలు అయితాబత్తుల ఆనందరావు, వరుపుల సుబ్బారావు, పెందుర్తి వెంకటేష్, పులపర్తి నారాయణమూర్తి, ఎమ్మెల్సీలు రెడ్డి సుబ్రహ్మణ్యం, కె.రవి కిరణ్‌వర్మ, మాజీమంత్రి పినిపే విశ్వరూప్, మాజీ ఎమ్మెల్యేలు కుడుపూడి చిట్టబ్బాయి, బండారు సత్యానందరావు, చెల్లి వివేకానంద, ఆల్దా చైర్మన్ యాళ్ల దొరబాబు, అమలాపురం మున్సిపల్ చైర్మన్ చిక్కాల వినాయకరావు, అమలాపురం ఆర్డీవో జి.గణేష్‌కుమార్, డిఎస్పి ఎల్.అంకయ్య, సిఐలు వైఆర్‌కె.శ్రీనివాస్, దేవకుమార్, తహసీల్దార్ నక్కా చిట్టిబాబు, కాపు నాయకులు నల్లా విష్ణుమూర్తి, కల్వకొలను తాతాజీ, పరసా పరమేశ్వరరావు, నిమ్మకాయల సురేష్, ఏఎంసి మాజీ చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మున్సిపల్ టిడిపి విప్ నల్లా స్వామి, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. కాపునాడు కాపుయువసేన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఆయన మంచి రాజకీయ నేతగా బడుగు, బలహీన వర్గాలతో అన్ని కులాలవారి మన్ననలు పొందారని అన్నారు. ఆయన లేని లోటు తీరనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు, కాపుయువసేన ఉభయగోదావరి జిల్లాల ఇన్‌చార్జ్ నిమ్మకాయల సురేష్, జాతీయ ప్రచార కార్యదర్శి గారపాటి నాగేశ్వరరావు, అమలాపురం నియోజకవర్గ కన్వీనర్ కొప్పుల భాస్కరరావు, కాపునాడు జిల్లా అధ్యక్షుడు మురమళ్ళ శివవీరారెడ్డినాయుడు తదితరులు పాల్గొన్నారు.


## నగదు రహిత లావాదేవీలకు ప్రాధాన్యతనివ్వాలి : ఆర్డీవో

**రాజధాని ప్రతినిధి,జిన్.రావ్ :** పెద్ద నోట్ల రద్దు కారణంగా ఏర్పడిన కరెన్సీ కొరతను దృష్టిలో పెట్టుకుని ప్రజలు నగదు రహిత లావాదేవీలకు ప్రాధాన్యత ఇవ్వాలని అమలాపురం ఆర్డీవో జి.గణేష్‌కుమార్ పేర్కొన్నారు. అమలాపురం రూరల్ పేరూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నగర రహిత లావాదేవీలపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆర్డీవో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛను దారులందరికీ వారి అక్కౌంట్లలో పింఛను వేయడం జరిగిందన్నారు. అలాగే కిరాణా, మందులు, ఇతర నిత్యా వసరాలను రగదు రహితంగా తీర్చుకోవడం ప్రజలు అలవర్చుకోవాలని సూచించారు. పేరూరు పంచాయతీలో 1294 పింఛన్లు ఉండగా, 915 మందికి పింఛన్లను వారి అక్కౌంట్లలో జమ అయిందని, అయితే పింఛను పడని, కదలలేని పరిస్థితుల్లో ఉన్న వృద్దులు, వితంతువులకు వారి పింఛను నగదు రూపంలో ఇస్తామని అన్నారు. పేరూరు సర్పంచ్, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పెచ్చెట్టి చంద్రమౌళిలు మాట్లాడుతూ పేరూరు అతి పెద్ద గ్రామమని, బాగా వృద్దాప్యంలో ఉన్న వృద్దులు 200కు పైగా ఉన్నారని, ఖాతాలలో పింఛను పడని వారికి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా పింఛను అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఎ.శారారాణి తదితరులు పాల్గొన్నారు.

**బ్యాంకులు పరిశీలన :** కరెన్సీ కొరత కారణంగా అమలాపురంలోని అన్ని బ్యాంకులు వద్ద నగదు తీసుకోవడానికి ప్రజలు అధిక సంఖ్యలో క్యూలైన్లలో ఉండటం జరుగుతోంది. ఈ కారణంగా అమలాపురం ఆర్డీవో జి.గణేష్ కుమార్ ఆంధ్రాబ్యాంకు మెయిన్‌బ్రాంచి, ఐడిబి బ్యాంకులను పరిశీలించి వృద్దులు నగదు కొరకు ఇబ్బంది పడకుండా ఆయాబ్యాంకు మేనేజర్లతో మాట్లాడి ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది. వృద్దులకు, వితంతువులకు బ్యాంకుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని బ్యాంకు మేనేజర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా బ్యాంకు మేనేజర్ జి.వి.వి.ఎస్.మూర్తి, ఐడీబీ బ్యాంకు మేనేజర్ వి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కొత్తలంక బాబా ఉరుసు ఉత్సవాలు



**రాజధాని ప్రతినిధి, జిన్.రావ్ :** ముమ్మిడివరం నియోజకవర్గం కొత్తలంక గ్రామంలో ఉన్న హజరత్ సయ్యద్‌అహ్మద్ ఆలిషా ఖాదర్‌వలీబాబా 70వ ఉరుసు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. వరకు గంధం పూయుట, దీపారాధన, జియారత్‌లను నిర్వహించినట్లు దర్గా నిర్వాహకులు గేదెల రఘునాథబాబు తెలిపారు. బాబా దర్గాను దర్శించేందుకు వచ్చిన భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు. మంచినీరు, వసతి, శానిటేషన్ సౌకర్యం కల్పించారు. భక్తులకు అన్నసమారాధన ఏర్పాటుచేశారు. తెలుగు రాష్ట్రాల నుండి వేలాదిమంది హిందూ, ముస్లిం భక్తులు దర్గాలో బాబాసమాధిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. గంధం పూసే కార్యక్రమాన్ని మహిళలు వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో హిందూ, ముస్లిం సోదరులు బాబా భక్తిగీతాలు ఆలపించారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. దర్గా ప్రాంగణంలో వేలాది మంది భక్తులకు అన్నదానం జరిపారు. ఉరుసు ఉత్సవాన్ని పురస్కరించుకుని ముమ్మిడివరం సిఐ కెటివివి.రామారావు, ఎస్ఐ ఎం.అప్పలనాయుడు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. గోదావరి గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర, వాటర్ బాటిల్స్‌ను పంపిణీ చేశారు. బ్యాంకు మేనేజర్ నాగాబత్తుల ప్రసాదరావు నేతృత్వంలో ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను ఎస్ఐ అప్పలనాయుడు, తహసీల్దార్ వీర్రాజు ప్రారంభించారు. బాబా సమాధిని దర్శించుకున్న భక్తులకు పులిహోర పొట్లాలను పంపిణీ చేశారు. ఈ ఉత్సవాల్లో తహసీల్దార్ ఎం.వీర్రాజు, నీటిసంఘం అధ్యక్షుడు దాసరి సాయిబాబు, గ్రామసర్పంచ్ దాసరి సుమలత, నడిమింటి సూర్యప్రభాకరం, పొత్తూరి విజయభాస్కరవర్మ తదితరులు పాల్గొన్నారు.

కొత్తలంక బాబా ఉరుసు ఉత్సవాలకు ముందు తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ జె.సత్యనారాయణ బాబా దర్గాను దర్శించి ఉత్సవ ఏర్పాట్లను దర్గా నిర్వహాకులతో సమీక్షించారు.

## కోనసీమలో వైభవంగా దత్త జయంతి

**రాజధాని ప్రతినిధి,జిన్.రావ్ :** అమలాపురం సావరంరోడ్డులో దత్త జయంతిని పురస్కరించుకుని మూడు ముఖాలతో దత్తాత్రేయునికి ప్రతిరూపంగా నిలచిన ఔదంబర వృక్షం వద్ద ఘనంగా నిర్వహించారు. దత్త వీధిలో స్వయంగా వెలసిన త్రిముఖ ఔదంబర వృక్ష సన్నిధిలో గోశాల నిర్వాహకులు పోతురాజు రామకృష్ణ-దుర్గ, అలాగే యాళ్ల సూర్యశంకర అప్పలరాజు-నాగదుర్గా శ్రీలక్ష్మి, యాళ్ల శ్రీనివాసరావు-విజయలక్ష్మి దంపతులు ఆధ్వర్యంలో పూజా ప్రత్యేకకార్యక్రమాలు నిర్వహించారు. ఎర్రవంతెన వద్ద గీతా శ్రమంలోశ్రీదత్తునికి విశేష అలంకరణ చేశారు. ఆకులఆదినారాయణ(బాబి)-శ్రీదేవి దంపతులు ఆధ్వర్యంలో దత్తహోమం నిర్వహించారు. ఐ.పోలవరం మండలం గుత్తెనదీవిలో గురుదత్తుని జయంతిని ఘనంగా నిర్వహించారు. గురుదత్త ఆశ్రమం వద్ద శ్రీశ్రీశ్రీరామచంద్రస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఊయలోత్సవం, నగర సంకీర్తన, గురుగీతాలాపన నిర్వహించారు. భక్తులకు భారీ అన్నసమారాధన నిర్వహించారు.

## మొహల్లా క్లినిక్ సేవలు భేష్

### లాన్సెట్ జర్నల్ అధ్యయనంలో వెల్లడి

**న్యూఢిల్లీ :** అందరికీ వైద్యం లక్ష్యంతో దేశ రాజధానిలో కేజ్రీవాల్ ప్రభుత్వం ప్రారంభించిన మొహల్లా క్లినిక్‌లకు గొప్ప ప్రజాదరణ లభించింది. ఈ విషయం ప్రజల్లో నిరూపితమైంది. లబ్ధిదారులకు ఇది గొప్ప అవకాశంగా రూపుదిద్దుకున్నదని లాన్సెట్ జర్నల్ పేర్కొన్నది. ఢిల్లీలో కేజ్రీవాల్ ప్రభుత్వం గతేదాడి జూలైలో ప్రారంభించిన మొహల్లా క్లినిక్‌లకు గొప్ప ప్రజాదరణ లభించినట్లు ఓ అధ్యయనంలో వెల్లడైంది. ఆప్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని చేపట్టింది. మురికివాడలు సహా ఇతర మారూమూల ప్రాంతాలకు సైతం వైద్యసేవలు విస్తరించాలన్న లక్ష్యంతో కేజ్రీవాల్ ప్రభుత్వం పథకం రూపొందించిందని ఆ నివేదన తెలిపింది. దీనిని అసాధారణమైన పథకంగా పేర్కొన్నది. ఒకే ప్రాంతంలో... ఒకే చోట అన్ని సేవలు-కన్సల్టేషన్, మెడిసిన్, వైద్య పరీక్షలు కల్పించడం సాధారణ విషయం కాదని చెప్పింది. అన్ని ఆదాయ వర్గాలకు ఈ పథకాన్ని అమలు చేస్తున్నారని లాన్సెట్ వివరించింది. ప్రస్తుతం ప్రభుత్వ నిర్వహణలో నడుస్తున్న ఆసుపత్రులు, వైద్యశాలల కోసం ప్రజలు మూడు ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుంది. ఒకటి కన్నా ఎక్కువసార్లు ఆసుపత్రులకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. డాక్టర్లు, పారామెడిక్స్ ఎక్కువ సమయం విధులు నిర్వహించడం లేదు. విధులకు గైర్హాజరీ శాతం కూడా అధికగమే. ఈసమస్యలను అధిగమించడానికి మొహల్లా క్లినిక్‌లలో పనిచేసే డాక్టర్లు, స్టాఫ్ నర్సులకు పరిహారంగా ఎక్కువ మొత్తం చెల్లిస్తున్నారు. దీనికి అనుగుణంగా వైద్యులు సైతం ఎక్కువమంది రోగులకు చికిత్స అందించాల్సి ఉంటుంది. ఎంతమంది రోజులకు వైద్యం అందిస్తారో అంతమేరకు పరిహారం చెల్లిస్తున్నారు. సమీప సమీప క్లినిక్‌లలో రోగులకు తాము సంప్రదించామని, 100 నుంచి 120 మంది ప్రతిరోజు వైద్యసేవలు పొందుతున్నారు. అంతకు ముందు ఈ రోగులు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లడమే లేదు. చిన్న రోగమొచ్చినా ప్రైవేట్ ఆసుపత్రికి పరుగులు తీశారు. అటు ప్రభుత్వ వైద్యులు లేదా ప్రైవేట్ వైద్యులు ఈ పథకం కింద సేవలందిస్తే అధికమొత్తంలో చెల్లింపులు ఉంటున్నాయని సుల్తాన్‌పురి మొహల్లా క్లినిక్ ఇన్‌చార్జి డాక్టరు రమేష్ బన్సల్ చెప్పారు. ఢిల్లీలో 106 మొహల్లా క్లినిక్‌లు ఉన్నాయని, ఏడాదిలో 15 లక్షల మంది రోగులు ఈ క్లినిక్‌లను సందర్శించినట్టు ఆయన వివరించారు. భిన్న సంస్కృతులకు నిలయం ఢిల్లీ, ఇక్కడ అద్భుతమైన ఆరోగ్య వ్యవస్థ ఉంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, ఏజెన్సీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో ఈ క్లినిక్‌లు పనిచేస్తున్నాయి. ఢిల్లీ ప్రభుత్వం నిర్వహణలోనే పదివేల బెడ్ల సామర్థ్యం గల 36 ఆసుపత్రులు, 185 డిస్పెన్సరీలు, డజన్ల కొద్దీ ఇతర సదుపాయాలు, ప్రతి ఏడాది 33 మిలియన్ల మంది ఈ వైద్యశాలలను సందర్శిస్తున్నారని ఆ నివేదన తెలిపింది. నాలుగు మున్సిపల్ కార్పొరేషన్లు సొంతంగా డిస్పెన్సరీలు నడుపుతున్నాయి, అయినా ఇంకా చాలా ప్రాంతాలకు వైద్య సేవలు అందడంలేదు.

## దేశంలో స్థాయికి మించిన కాలుష్యం

**కోచి :** దేశంలో కాలుష్యం స్థాయి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్లూహెచ్‌వో) సూచించిన స్థాయి కన్నా ఎక్కువ ఉందని గుండె శస్త్ర చికిత్స వైద్యులు తెలిపారు. కాలుష్యం పెరుగుతున్న కారణంగా గుండె సంబంధిత వ్యాధులు ఎక్కువవుతున్నాయని, ప్రత్యేకంగా ఈ సమస్య పట్టణ ప్రాంతాల్లో అధికంగా ఉందని వారు తెలిపారు. 'గాలి కాలుష్యం పొగతాగడంతో వచ్చే ప్రమాదానికి సమానంగా ఉంది. ఈ కారణంగా గుండె, ఊపిరితిత్తుల వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. దేశంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేయాలని డాక్టర్ దొరైరాజ్ ప్రభాకరన్ తెలిపారు. ఈయన ఢిల్లీ సెంటర్ ఆఫ్ క్రానిక్ డిసీస్ కంట్రోల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా, పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడిగా పని చేస్తున్నారు. గుండె వ్యాధులు రానురాను ప్రమాదకర స్థాయిని దాటుతున్నాయి. పట్టణీకరణ ప్రభావం విపరీతంగా ఉందని ఆయన తెలిపారు. గుండె సంబంధిత వ్యాధులతో బాధపడే రోగులు యోగా చేస్తే సాధారణ జీవనానికి ఉపయోగం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## సుష్మ త్వరగా కోలుకోవాలి : కిరణ్ బేడీ

**పుదుచ్చేరి :** కిడ్నీ మార్పిడి చేయించుకున్న కేంద్ర మంత్రి సుష్మా స్వరాజ్ త్వరితగతిన కోలుకోవాలని పుదుచ్చేరి గవర్నర్ కిరణ్‌బేడి ట్విట్టర్‌లో పేర్కొన్నారు. వేగంగా కోలుకునేందుకు సుష్మకు దేవుడు శక్తినివ్వాలని, త్వరలో కోలుకుని ఆమె ప్రజాసేవకు అందుబాటులో ఉండాలని కోరారు. కేంద్ర ప్రభుత్వానికి, దేశానికి సుష్మా ఓ ఆస్తి అని అభివర్ణించారు. సుష్మా స్వరాజ్‌కు న్యూఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స జరిగింది. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని ఆస్పత్రి వైద్యులు తెలిపారు.

# కార్పొరేట్ వర్గాల కోసం ప్రజలు బలి

## పెరుగుతున్న అసహనం

నల్లధనం నిరోధించగం కోసం రూ.500,1000 లను నవంబరు 8 అర్ధరాత్రి నుంచి తొలగిస్తామని ప్రకటించిన ప్రధాని ఆపై నకిలీ నగదును దేశం నుంచి వెళ్లగొడతామన్నారు. ఆ తర్వాత నోట్ల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్లాస్టిక్ నోట్లను ప్రవేశపెడతామన్నారు. వీటన్నింటినీ మంచి ప్రస్తుతం నగదు రహిత లావాదేవీలు జరపాలని ప్రజలకు ఉద్బోధిస్తున్నారు. ప్రజల్ని ఇంతగా మభ్య పెట్టే ప్రధానులో మోడీనే ప్రథమం అనుకోవాలి. ఎప్పుడు ఏం చెబుతున్నారో తెలియని పరిస్థితి, ప్రజల్ని అయోమయానికి గురిచేస్తూ, నోరేసుకొని పరిపాలిస్తున్న మోడీ ప్రజాగ్రహాన్ని గ్రహించడం లేదు. రెండువేల కోసం బారులు తీరిన ప్రజలు, కోట్లరూపాయలు దొడ్డిదారిన తెచ్చుకుంటున్న బడాబాబులు... దేశంలో గందరగోళ పరిస్థితులను నెలకొల్పాయి.

సరిహద్దు దేశాలైన చైనా, పాకిస్థాన్‌లు యుద్ధం జరపకుండానే ఆ పరిస్థితులను ప్రజలకు కల్పించారు మోడీ తన నోట్లరద్దుతో . ప్రస్తుత పరిస్థితి యుద్ధరోజుల్లో రేషన్ పంపిణీ చేస్తుండటాన్ని తలపిస్తోంది. నిజానికి ప్రభుత్వం పెద్దనోట్ల రద్దుతో ప్రజలు జీవించే హక్కుపై దాడి చేసింది. బ్యాంకుల్లోని వారి సొంత డబ్బు తీసుకోవడంపై ఆంక్షలు విధించింది. ఇది అత్యంత దారుణమైంది. సామాన్య ప్రజలు వారి కష్టార్జితాలను బ్యాంకుల్లో డిపాజిట్ చేసుకున్నందున వారిని నల్లధనం కలిగిఉన్న వారుగా ముద్రవేయడం హేయం. సామాన్య ప్రజల జీవనాన్ని దుర్భరం చేసిన తన దుస్సాహస చర్యలకు గాను ప్రధానమంత్రి జాతికి క్షమాపణ చెప్పాలని వామపక్షాలు కోరుతున్నాయి. నోట్ల రద్దుపై నవంబరు 8న రాత్రి ఆయన టీవీలో 25 నిమిషాలు ప్రసంగించారు. దాంట్లో నల్లధనం అనే పదం 18 సార్లు ఉపయోగించగా, నకిలీ కరెన్సీ పదాన్ని ఐదు సార్లు ఉపయోగించారు. అయితే చెలామణిలో ఉన్న 86 శాతం కరెన్సీని ఉపసంహరిస్తే నల్లధనం ఎలా సమసిపోతుందో చెప్పలేకపోయారు. టెర్రరిస్టులకు నిధులు అందుతున్నాయన్నారు. అవి అందకుండా ఉంటటానికే ఈ నోట్ల రద్దు అని చెప్పారు. మొదటి ప్రసంగంలో లేని క్యాష్‌లెస్, డిజిటల్ అనే పదాలు వాడనేలేదు. కాని తెల్లవారి పేటియం (మొబైల్ ద్వారా చెల్లింపుల యాప్ ) సంస్థ ప్రధాని నిర్ణయాన్ని హర్షిస్తూ అన్ని వార్తా పత్రికల్లోనూ పూర్తి పేజీల వ్యాపార ప్రకటనలు వచ్చాయి. దేశంలో ఇప్పటికీ 30-40 శాతం మంది నిరక్షరాసులు ఉన్న సమాజంలో నగదురహిత సమాజం సాధ్యమవుతుందా ?


మొబైల్ బ్యాంకింగ్ చేయాలని ప్రధానిమోడీ, దేశప్రజలకు హిత బోధ చేస్తున్నారు. ఎందుకో తెలుసా! ప్రపంచ వ్యాప్తంగా నెట్ వ్యాపార వ్యవస్థపై గుత్త హక్కులు బిల్‌గేట్స్‌కు చెందిన మైక్రోసాఫ్ట్ కంపెనీలకు ఉంది. వాటికి అపరిమితమైన వ్యాపార లాభాలను తెచ్చిపెట్టడానికి ఆ పన్నాగం పన్నారని తెలుస్తోంది. దేశంలో ఏడాదికి కోటిన్నర రూపాయలు లావాదేవీలు (పెద్ద, చిన్న వ్యాపారాలలో సహా) జరుగుతున్నాయనుకుంటే అవన్ని కార్డులపై జరిగితే నెట్ మధ్యవర్తులకు 1-2 శాతం కమీషన్ వస్తుంది. అంటే ఏటా నెట్ వ్యాపారంలో లక్షన్నర కోట్లరూపాయలు లాభం గడిస్తారన్నమాట. అందుకే మోడీ నగదురహిత లావాదేవీలు అనగానే ఏటిఎం వంటి కంపెనీలు మోడీని పొగుడుతూ ప్రకటనలు చేశాయి.

సింగపూర్, స్వీడన్ వంటి దేశాల్లో పూర్తిగా నెట్ వ్యాపార వ్యవస్థకు మార్పు చెందాయని మోడీ అనుకూల మీడియా ప్రచారం చేస్తున్నా. ఆయా దేశాల్లో నేటికీ 25 నుంచి 30శాతం లావాదేవీలు నగదుతోనే జరుగుతున్నాయి. మనదేశంలో కోట్లాదిమంది సామాన్య పూజలు నగదు రూపంలోనే అమ్మకాలు, కొనుగోళ్ళు చేస్తారు. వాటికి క్రెటిట్ / డెబిట్ కార్డులలో జరిపితే బడా కంపెనీలకు లక్షల కోట్లు... ఒళ్లో వాలతాయి. బ్యాంకు ఎకౌంట్ తెరవడానికే సరిపడా డబ్బులు ఉండని సామాన్య చిరు వ్యాపారి, ఆ రోజు తాను సంపాదించిన మొత్తాన్ని మరునాడు బ్యాంకులో జమచేయాలని సర్కారు ఆదేశించింది. ప్రజల అందరికీ అవసరం ఉన్నా... లేకున్నా.. అప్పులలో ముంచి తద్వారా లాభాలను పెంచుకోవడం అనేది పెట్టుబడేదారి వ్యవస్థలో, అందునా నేటి నయా ఉదారవింద ఆర్థిక విధానంలో ఒక ప్రధానమైన ఎత్తుగడ. బడా పెట్టుబడుదార్లకు ఊడిగం చేస్తున్న మోడీ సర్కారు ప్రజా సమస్యలను ప్రక్కకు పెట్టి అందరి బతుకులూ చిందరవందర చేసి, పెట్టుబడేదార్లకోసమే ' నగదు రహిత ఆర్థిక వ్యవస్థను ప్రవేశపెట్టాలని , చూస్తోంది. ప్రతి ఏటా బడ్జెల్‌లో మూడవ వంతు అంటే అక్షరాలా రూ. లక్ష కోట్లకు రూపాయలకు పైబడి పన్నులు రూపంలో పెద్దలకు ధారపోస్తోంది. విద్య, వైద్యం, రహదారులకు డబ్బులు లేవని కుంటిసాకులు చెబుతూ కొత్తపన్నులు విధుస్తూ ప్రజల నడ్డి విరుస్తుంది. సామాన్యుడు ఒక లీటరు పాలు కొంటే 20 శాతం పన్ను కడుతున్నారు. బడాబాబులు కేజీ బంగారం కొంటే వారికి 1.6 శాతం మాత్రమే పన్ను ఉంటుంది. ఇప్పుడు చెప్పండి ఎవరి కోసం సర్కారు పనిచేస్తోందో? చేతిలో డబ్బులు లేక చిన్నా చితకా వ్యాపారాలు చతికిల పడ్డాయి. బడా కంపెనీలు వ్యాపారులకు తిరుగులేకుండా పోయింది. దేశంలోని ఉత్పత్తి, పంపిణీ వ్యవస్థను తన గుప్పెట్లో పెట్టుకోవడానికే ప్రభుత్వం ఈ ప్రక్రియను ప్రారంభించింది. ప్రస్తుత పరిస్థితుల్లో పేదరైతులు ఉన్న కాడికి పొలాలను అమ్ముకొని, అప్పులు తీర్చి పట్టణాలకు వలస కూలీలుగా మారడం తప్ప వేరే మార్గం లేదు.



ప్లాస్టిక్ లేదా పాలీమర్ అధారిత కరెన్సీ నోట్ల ముద్రణకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రక్రియ ప్రారంభం అయిందని ఆర్థిక శాఖ సహాయ మంత్రి అర్జున్ రాం మేఘవాల లోక్‌సభలో లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. ప్రధాని మోడీ పెట్టుబడుల కోసం కాలికి బలపం కట్టుకొని తిరిగితే 80 బిలియన్ డాలుర్లు మాత్రమే వచ్చాయి. ప్రపంచ బ్యాంకు విమర్శ, రేటింగ్ ఏజెన్సీలు భారత రేటింగ్‌ను పెంచడానికి నిరాకరించడంలో ప్రభుత్వం గందరగోళంలో పడింది. దీంతో ప్రభుత్వాలు, కార్పొరేట్ల ప్రయోజనాలకు గ్లోబల్ ద్రవ్య పెట్టుబడులుగా సౌలభ్యాలు అందించుటకు నరేంద్రమోడీ పాటు పడుతున్నారు. దేశీయంగా పెరుగుతున్న నిరుద్యోగాన్ని పట్టించుకోవడం లేదు. సెప్టెంబరు 30 వరకు అదనపు సొమ్ము వెల్లడికి అవకాశం ఇచ్చినా రూ.65 కోట్లు మాత్రమే జమఅయ్యాయి. దానిపై 45 శాతం పన్ను తీసుకొని జైట్లీ సంబరపడ్డారు. సుప్రీంకోర్టు ఒత్తిడి పెట్టినా రూ.500 కోట్ల పైగా బకాయిదారులను పేర్లను ప్రభుత్వం తెలపకపోవడాన్ని బట్టి ఎవరిపై ఆపేక్షను పెంచుకుందో అర్థం చేసుకోవచ్చు.

భారతదేశంలో మొత్తం వర్క్‌ఫోర్సు 474 మిలియన్లు అందులో 75 శాతానికి సంబంధించిన కాంట్రాక్టులు లేబరువే... 80 శాతం మందికి సామాజిక భద్రతా సౌకర్యాలు లేవు. వ్యవసాయ రంగం నిర్మాణ రంగం, మైక్రో, స్మాల్, మధ్యతరహా ఎంటర్‌ప్రైజెస్‌లో పనిచేస్తున్నారు . వీరందరికి ఆదాయం రోజువారీ కూలీ ద్వారానే జరుగుతోంది. వీరందరినీ కల్లోల పరచి సుప్రీం కోర్టు ఆదేశాలను కూడా లెక్కచేయకుండా రూ. 500 కోట్లు బ్యాంకులకు బకాయిపడ్డ కార్పొరేట్లు, వ్యాపారుల పేర్లు ఎందుకు బయట పెట్టడం లేదో ప్రజలు అర్థం చేసుకోవాలి. పేదలగురించి మోడీ చెప్పేవన్నీ బూటకమే.. బడాబాబులు డబ్బును భూమిపైనా, ఆస్తులపైన, జ్యూయలరీ రియల్ ఎస్టేట్ , స్టాక్‌మార్కెట్ పైన పెట్టబడిగా పెట్టారు. వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో ప్రజలు నిలదీయాలి. దేశం నుంచి ప్రతి ఏడాది లక్షల కోట్లు బయటికి వెళ్లి తిరిగి మారిషస్, సింగపూర్, సైప్రస్‌ల నుంచి పెట్టుబడులుగా దేశంలోకి వస్తుంది. దీంతో నల్లకుబేరులంతా అదనపు సొమ్ము సంపాదిస్తూనే ఉన్నారు. అయితే గ్రామీణులు, పేదలు, వ్యవసాయదారులు, పొందుత్ను నష్టాన్ని ఎలా తీర్చగలరు ? రబీ పంట నష్టం ఇప్పటికే లక్షల కోట్లలో ఉంది.




**యువత బలిపశువు**

నకిలీ కరెన్సీ రూ.400 కోట్లు తొలగించడానికి 12 వేల కోట్లు ఖర్చు చేయడం సబబేనా ? ఇది ప్రజలకోసం చేపట్టిన చర్యగా వారు చెప్పకోవడం ఎంత సిగ్గుచేటు? దేశంలో 30 కోట్ల మంది పేదలు ఉపాధిలేక ఆకలితో నిద్రిస్తున్నారు. ధరల పెరుగుదల, ఉపాధిలేమి, ఆర్థిక అసమానతలు, కరప్షన్, విద్య, ఆరోగ్య రక్షణ వ్యాపారీకరణతో యువతను బలిపుశువు చేసింది మోడీ ప్రభుత్వం.

**డిజిటల్ లావాదేవీలపై అవగాహనకు టోల్‌ఫ్రీ నంబరు**

నగదు రహిత లావాదేవీలకు సంబంధించిన అంశాల్లో ప్రజలకు అవగాహన కల్పించడానికి, వారికి తోడ్పాటునందించేందుకు ప్రభుత్వం దేశవ్యాప్తంగా '14444' టోల్‌ఫ్రీ నంబరును ప్రారంభించనుంది. ఈ విషయంలో సహకరించాల్సిందిగా నాస్కామ్‌ను ప్రభుత్వం కోరింది. ఇందుకు సంబంధించి నాస్కామ్ కాల్‌సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ వారంలో సేవలు అందుబాటులోకి వస్తాయని నాస్కామ్ అధ్యక్షుడు ఆర్.చంద్రశేఖర్ చెప్పారు.

### ప్రపంచ బ్యాంకు వల్లే 'డిజిటల్'

భారత ఆర్థిక వ్యవస్థను డిజిటల్ కరెన్సీ లావాదేవీల వైపుకు తీసుకు వెళుతున్నది ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్‌ల పథకమే. (నిజానికి ఇది తీవ్ర గందరగోళానికి దారితీస్తుంది) అవినీతి, నల్లధనం బదలాయింపులను తొలగించడం అసాధ్యం.. దీని ద్వారా డబ్బు ఎవరికి ఎక్కడికి బదలాయిస్తారో చెప్పడం కష్టమని ఆర్థిక నిపుణులు చెపుతున్నారు. ఒక లావాదేవీని ఎక్స్ నుంచి మొదలు బెట్టి దాన్ని వై కి బదలాయించి ఆపై జెడ్‌కు మార్చితే ఎవరికి ఎప్పుడు ఎంత బదలాయించామో తెలపడం చాలా కష్టమని ఆర్థిక నిపుణులు అంచనా... సైబర్ మోసగాళ్ల ఆచూకీ తెలుసుకోడానికి రూపే /వీసా/ మాస్టర్ కార్డులను వినియోగించి చూసినా లాభం లేకపోయింది. డిజిటల్ కుంభకోణాలు సోషల్ ఇంజనీరింగ్, మీడియాల ద్వారా ఫేస్‌బుక్, వాట్సప్, ఈ- మెయిల్, మేసేజ్ బోర్డులు వెబ్‌సైట్ల ద్వారా జరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు.

**లక్కీ డ్రా పథకానికి రూ.125 కోట్లు !**

డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించేందుకు లక్కీ డ్రాలు నిర్వహించి నగదు బహుమతులు అందజేయాలని ప్రతిపాదించిన నీతిఆయోగ్ ఇందుకు రూ.125 కోట్లు కేటాయించాలని సూచించింది. లక్కీడ్రాలతో పథకాన్ని రూపొందించాలని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు నీతిఆయోగ్ ప్రతిపాదించింది. ప్రజాధనాన్ని ఎంత తేలిగ్గా ప్రభుత్వం కార్పొరేట్లకోసం ఖర్చుపెడుతుందో చూడండి.

## ఫకీరు కాదు... నియంత

### అసుదుద్దీన్ ఒవైసీ



నోట్ల రద్దు నిర్ణయంపై మోదీపై ఏఐఎంఐఎం చీఫ్, పార్లమెంటు సభ్యుడు అసుదుద్దీన్ ఒవైసీ నిప్పులు చెరిగారు. ఆయనో 'నియంత' అని అభివర్ణించారు. తన అహాన్ని సంతృప్తి పరుచుకునేందుకు ప్రతి ఇంటినీ కష్టాల్లోకి నెట్టేశారని ఆరోపించారు. ఆయన తీసుకున్న నిర్ణయంతో ప్రజలు కష్టాల కడలిలో పడి కొట్టుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకుల ఏటీఎంల వద్ద నిలబడుతున్న జనాలే ఎన్నికల రోజు పోలింగ్ బూత్‌ల వద్ద నిలబడి ఆయనను ఇంటికి సాగనంపుతారని అన్నారు. తాను ఓ ఫకీర్‌నంటూ మోదీ చెప్పుకోవడాన్ని ఆయన ఎద్దేవా చేశారు. 'ఒక ఫకీరు రూ.15 లక్షల సూట్ ధరిస్తారా? ప్రతిరోజూ కొత్త దుస్తులు, కొత్త షాల్ ధరించే వ్యక్తిని ఏ తరహా ఫకీర్ అనాలి? పేద ప్రజలను 50 రోజులపాటు కష్టాలు ఓర్చుకోమంటూ చెబుతున్న ఆయన 120 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినా ఏమాత్రం బాధపడటం లేదు. ఫకీరు కాదు...నియంత' అని ఒవైసీ మండిపడ్డారు.

నోట్ల రద్దు కారణంగా జీడీపీ 3 శాతం పడిపోతుందని, రూ.4 లక్షల కోట్ల మేరకు నష్టం వాటిల్లుతుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారని ఆయన గుర్తుచేశారు. నవంబర్ 30 వరకూ 12.5 లక్షల కోట్ల విలువైన 500, 1000 రూపాయల నోట్లు బ్యాంకుల్లో డిపాజిట్ అయ్యాయని, ఇదంతా నల్లధనమేనా అని ప్రశ్నించారు. సెప్టెంబర్ 15 నుంచి 30 వరకూ రూ.3.5 లక్షల కోట్లు బ్యాంకు అకౌంట్లలో జమ అయ్యాయని, ఆ ప్రకారం రెండు వారాల్లో సగటున రూ.1.5 లక్షల కోట్లు జమ అయ్యాయని, ఈ డబ్బంతా ఎవరిదని నిలదీశారు. మోదీ ఏమి చేస్తున్నారో ఆయనకే తెలియదని, ఒక్కోసారి నవ్వుతారని, ఒక్కోసారి ఏడుస్తారని, తన ప్రాణాలకు ముప్పు ఉందని అంటుంటారని, అయితే తాము మాత్రం ఆయన 150 ఏళ్లు బ్రతకాలని కోరుకుంటున్నామని ఒవైసీ అన్నారు. నోట్ల రద్దుతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పేదలు, ఆపన్నులకు తోచిన సాయం చేయాలని ముస్లింలకు ఆయన పిలుపునిచ్చారు.

## పన్ను చెల్లించకపోతే పెనాల్టీ : కలెక్టర్

**రాజధాని ప్రతినిధి ,(ఏలూరు) :** పశ్చిమగోదావరిజిల్లాలో మున్సిపాల్టీల్లో పన్నులపై పెనాల్టీ వేసే విధంగానే పంచాయతీల్లో కూడా పన్నులు సకాలంలో చెల్లించనివారికి పెనాల్టీలు విధించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా.కాటంనే ని భాస్కర్ చెప్పారు. స్థానిక కలెక్టర్ కార్యాయంలో పంచాయతీ పన్నులు, పారిశు ద్ధ్యం, బయోమెట్రిక్, డంపింగ్ యార్డుల నిర్మాణం, తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ డా. భాస్కర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణప్రాంతాలలో పన్నులు సకాలంలో చెల్లించనివారికి పెనాల్టీ విధించడంవల్ల ప్రజలు భయంతోనైనా సకాలంలో పన్నులు కడుతున్నారని, పంచాయతీలలో పన్నులు ఎప్పుడుకట్టినా పెనాల్టీ వేయకపోవడంవల్ల ప్రజలు పన్నులు చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. పెదవేగి వంటి కొన్ని ప్రాంతాలలో ఒక ఎకరంభూమీ 30 నుండి 40 లక్షల వరకు ధరపలుకుతున్నా 250 నుండి 300 రూపాయలు పన్ను కూడా చెల్లించడంలేదన్నారు. పూర్తిచేసి గ్రామాలలో ఎక్కడా చెత్తలేకుండా చేయవచ్చని ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి కె.సుధారక్, జడ్‌పి,సిఇఒ సత్యనారాయణ, డ్వామాపిడి వెంకటరమణ, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్‌ఇ అమరే శ్వరరావు, డివిజనల్ పంచాయతీ అధికారులు రాజ్యలక్ష్మి, అమ్మాజి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రూ.6 కోట్లతో అభివృద్ధి పనులు

**ఎ.ఎం.సి. చైర్మన్ పారేపల్లిరామారావు.**

**అన్నంరెడ్డి సుబ్బారావు, రాజధాని ప్రతినిధి, కొయ్యలగూడెం :** కొయ్యలగూడెం మండలంలో 7500 మంది తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్నారని సభ్యత్వ నమోదు గడువు ఈ నెలాఖరు వరకు పెంచినందుకు ఇంకా జరుగుతున్నాయని పోలవరం ఎ.ఎం.సి. చైర్మన్, మండల పార్టీ అధ్యక్షుడు పారేపల్లి రామారావు పేర్కొన్నారు. స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో బుధవారం జరిగిన మండల పార్టీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. మొడియం శ్రీనివాస్‌రావు పాల్గొని జనచైతన్య యాత్ర ప్రజల సమస్యలు తెలుసుకున్నారని రామారావు అన్నారు. గడచిన రెండున్నర సంవత్సరాలలో ఎమ్మెల్యే శ్రీనివాసరావు మండలంలో సి.సి. రోడ్లు, తాగునీటి సరఫరా పథకాలు, గ్రావెల్ లింకురోడ్ల నిర్మాణాలకు అభివృద్ధికి వివిధ పథకాల ద్వారా ఆరుకోట్ల రూపాయలు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించి పనులు చేపట్టారని రామారావు తెలిపారు. జడ్.పి. ఉపాధ్యక్షురాలు చింతల వెంకటరమణ మాట్లాడుతూ మండలంలోని మంగపతిదేవి పేట, బయ్యనగూడెంలో పంచాయితీ కార్యాలయాల భవనాలు నిర్మాణానికి ఉపాధి హామి పథకాలు ఒక్కొక్క భవనానికి రూ.12 లక్షలు వంతున మంజూరయ్యాయని వెల్లడించారు. గ్రామాలలో పంచాయితీలు కానీ దాతలుకాని ముందుకు వచ్చి మూడు లక్షలు వంతున భరిస్తే జిల్లా పరిషత్ నుంచి ఆయా గ్రామలలో స్మశానాలు అభివృద్ధికి,మౌలిక వసతులు కల్పించటానికి మరో ఏడు లక్షలు రూపాయలు గ్రాంటును మంజూరు చేయటానికి జడ్.పి.చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు సంసిద్ధాత వ్యక్తం చేసారని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటి పార్టీ విభాగం గౌరవాధ్యక్షుడు బాలిన సత్యమోషే, బొబ్బరరాజు రాష్ట్ర పార్టీ ఎస్.సి. విభాగం కార్యవర్గ సభ్యుడు యండపల్లి అబ్బులు, రాజవరం ఎం.పి.టి.సి. వంకదారి రామచంద్రరావు కూడా ప్రసంగించారు. పార్టీ నాయకులు మంతెన సోమరాజు కొడవటి రామకృష్ణ, నిమ్మగడ్డ రవీంద్ర, తాకట రమేష్, ముప్పన పల్లి వెంకటేశ్వరరావు తదితరులు వేదికనలంకరించారు.

## ఆద్యంతం ఆకట్టుకున్న శోభయాత్ర





**రాజధాని ప్రతినిధి-నరసాపురం :** తెలుగు అక్షరాలకు నడకలు నేర్పిన, చిత్రకళకు కొత్తరూపును తీసుకు వచ్చిన బాపు జయంతి సందర్భంగా నరసాపురంలో వైభవంగా వివిధ కళాకారులతో నిర్వహించిన "శోభాయాత్ర" ప్రజలను మంత్రముగ్ధులను చేసింది. రాష్ట్ర సాంస్కృతిక శాఖ, జిల్లాయంత్రాగం ఆధ్వర్యంలో ఘనంగా బాపు జయంతి వేడుకలను నరసాపురంలో నిర్వహించారు. పశ్చి మగోదావరి జిల్లా పరిషత్తు ఛైర్మన్ శ్రీముళ్ళపూడి బాపిరాజు నరసాపురం శాసనసభ్యులు బండారు. మాధవనాయుడు జెండాఊపి శోబాయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్తు ఛైర్మన్ శ్రీముళ్ళపూడి బాపిరాజు మాట్లాడుతూ కళారంగానికి తన జీవితాన్ని అంకితం చేసిన బాపు నరసాపురంకు చెందిన వారు కావటం, పర్చిమగోదావరి జిల్లా ఎంతో గర్వకారణం అని ఆయన అన్నారు. సామాజిక గృహ ఉన్నా, వినోతభారిత మైనవిన్నో చలన చిత్రాలకు దర్శకత్వం వహించిన శ్రీబాపు తన చిత్ర లేఖనం ద్వారా ఎన్నో అపురూపమైన బొమ్మలను గీచి ప్రపంచఖ్యాతిని గడించారన్నారు. శ్రీబండారు మాధవనాయుడు శాసన సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కళారంగానికి శ్రీబాపు చేసి సేవలను గుర్తించి నరసాపురంలో ప్రతిసంవత్సరం శ్రీబాపు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తోందన్నారు. ఈ కార్య క్రమాములో మున్సిపల్ ఛైర్‌పర్సన్ శ్రీమతి పసుపులేటి రత్నామాలపాయి, జిల్లానీటి సంఘం అద్యక్షులు పొత్తురి రామరాజు ఏయంసి ఛైర్మన్ రాముడు శ్రీరాములు సబ్ కలెక్టరు శ్రీసుమీత్ కుమార్ గాంధీ జడ్‌పీటీసీలు బాలం వ్రతాలే గుబ్బలనాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు

## వెల.... వెల..

**పెద్ద దెబ్బ నోట్ల రద్దు నేపత్యంలో ఆర్థిక మాంద్యం**

**అన్నంరెడ్డి సుబ్బారావు, రాజధాని ప్రతనిధి, కొయ్యలగూడెం :** పెద్ద కరెన్సీ కోట్లు రద్దు, బ్యాంకులలో నగదు లావాదేవీలు, చెల్లింపులు నామమాత్రంగా ఉన్న పరిస్థితుల్లో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, రైతులు వ్యాపారుల పరిస్థితి భిన్నా భిన్నమై దయినీయంగా మారింది. ఆరుగాలం శ్రమించి, పంపించిన వరి పంట చేతి కంది వచ్చే సమయంలో పెద్ద కరెన్సీ నోట్ల రద్దు రైతుల పరిస్థితి మూలిగే నక్క పై తాటికాయ పడినట్లుగా అయింది. రైతులు పంపించిన ధాన్యాన్ని వారి నుంచి కొనుగోలు చేసి గిట్టు బాటు ధర ఇవ్వటానికి ప్రభుత్వం డ్వాక్రా గ్రామ సంఘాల ద్వారా ఏర్పాటు చేయించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులు ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులకే అమ్మకొంటుండంటంతో వెల వెలబోతున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాకుండా ప్రైవేటు వ్యాపారులకు ధాన్య అమ్మటం వల్ల రైతులు క్వింటాలకు రూ.4000 వరకు నష్టపోతున్నారు. కొనుగోలు కేంద్రాలకు అమ్మితే డబ్బు సకాలంలో అందటంలేదని, బ్యాంకు ఖాతాలలో జమ అవుతోందని వారు వాపోతున్నారు. మూడు వారాల క్రితం ప్రారంభమైన గంగవరం కొనుగోలు కేంద్రంలో 14 వేలు ఖాళీ గోనెసంచులు, సిద్దాలపై చేసుకొని కూర్చున్నటికే కనీసం ఒక్క క్వింటాలు ధాన్యం కూడ కొనుగోలు జరగలేదు. ధాన్యంలోని తేమ శాతాన్ని పరీక్షించే యంత్రాన్ని కానీ, ధాన్యం బస్తాలను తూకం రాళ్లను కూడ సరఫరా చేయలేదు. ఖాళీ గోనె సంచులు పంపి ఊరుకున్నారు. ఇక బయ్యనగూడెం కొనుగోలు కేంద్రానికి కూడా రైతులు ధాన్యం అమ్మకానికి తీసుకురావటంలేదు. ఈ కేంద్రానికి కూడా జిల్లా అధికారులు 14 వేల ఖాళీ గోనె సంచులు పంపారు. ప్రస్తుతం నెలకొన్న క్లిష్ట ఆర్థిక పరిస్థితులలో కొనుగోలు కేంద్రాలు నిర్వహణ డ్వాక్రాను మహిళల కుటుంబాల వారే ఆర్థిక గడ్డు పరిస్థితి నుంచి బయటపడటానికి తమ ధాన్యం పంటను ప్రైవేటు వ్యాపారులకు నష్టానికే అమ్ముకొంటున్న పరిస్థితి ఏర్పడింది.

## రూ.70 లక్షలతో బాపు కళాక్షేత్రం

**రాజధాని ప్రతినిధి-నరసాపురం :** బాపు ఆలోచనలను అమలు చేయుల ద్వారా కళల అభివృద్ధికి రూ.70 లక్షలతో బాపు కళాక్షేత్రాన్ని ఏర్పాటుచేయనున్నామని పశ్చిమగోదావరి జిల్లా పరిషత్తు ఛైర్మన్ శ్రీముళ్ళపూడి బాపిరాజు అన్నారు. రాష్ట్ర సంస్కృతిక శాఖ, జిల్లాయంత్రాగం గత నాలుగు రోజులుగా నరసాపురంలో నిర్వహిస్తున్న శ్రీబాబు జయంతి ఉత్సవాలు ముగింపుసభలో శ్రీముళ్ళపూడి బాపిరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీబాపిరాజు మాట్లాడుతూ కళారంగానికి ఎనలేని సేవలు అందించి కార్టూనిస్ట్‌గా, చలనచిత్ర దర్శకుడిగా దేశ, విదేశాలలో పేరు ప్రఖ్యాతలు పొందించిన శ్రీబాపి 83వ జయంతి ఉత్సవాలను నరసాపురంలో ఘనంగా నిర్వహించడం, పశ్చిమగోదావరి జిల్లాకు ఎంతో గర్వకారణం మానసిక ఉల్లాసానికి,ఆరోగ్య పరిరక్షణకు కూడా కళలు ఎంతో ఉపయోగమని, అందువలన ప్రతీ ఒక్కరూ కళలను, కళాకారులను ప్రోత్సహించ వలసిన అవసరం ఉందని జిల్లా పరిషత్తు ఛైర్మన్ శ్రీ బాపిరాజు అన్నారు.

**శ్రీబాండారు. మాధవనాయుడు. శాసనసభ్యులు మాట్లాడుతూ :** మూడు ఏళ్లుగా శ్రీబాపి జయంతి ఉత్సవాలను నరసాపురంలో నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని, బాపు పుట్టిన ఊరు అయన నరసాపురంలో బాపు విగ్రహాన్ని ఏర్పాటు చేయడం తెలుగు దేశం ప్రభుత్వం కళలు పల్లె, కళాకారుల పలు చూపుతున్న గుర్తింపుకు నిదర్శనం అని ఆయన అన్నారు. బాపు అభిమానులు జిల్లాలోనే కాకుండా, దేశ, విదేశాలలో ఎంతో మంది ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు అందింస్తున్నసహ కారానికి తోడుగా అనేకమంది దేశ, విదేశాలలో ఉన్నవారిసైతం సహకారం అందిస్తున్నారని ఆయన అన్నారు. ఉత్సవాలను అధికార కార్యక్రమంగా నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం 2 రోజుల్లో ప్రభుత్వ జివో విడుదల చేసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీనారాచంద్రబాబు నాయుడు, రాష్ట్ర సమాచార, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీపల్లె నఘునాధరెడ్డికి, శాసనసభ్యులు బండారు. మాధవనాయుడు కృతజ్ఞతలు తెలియజేసారు. బాపుసోదరుడు, ప్రముఖచిత్రకారుడు శ్రీ సత్తిరాజు శంకర్‌కు బాపు స్మారక సత్కారం చేసారు. జిల్లా పరిసత్తు ఛైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు, నరసాపురం శాసనసభ్యులు బండారు. మాధవనాయుడు కలిపి పూలమాలలు, శాలువాకప్పి, జ్ఞాపికను అందించి ఘనంగా సంత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్స్‌న్ శ్రీమతి పసుపులేటి రత్మమాలసాయి, సినీ దర్శకులు ధవళసత్యం, సంగాత దర్శకులు మాదం పెద్ది. సురేష్, సబ్ కలెక్టర్ శ్రీసుమిత్ కుమార్ గాంధీ ప్రముఖ కారులు



నిస్ట్ సత్తిరాజు శంకర్, శ్రీమతి ముళ్ళపూడి శ్రీదేవి, జిల్లానీటి సంఘ అధ్యక్షులు పొత్తూరి రామారాజు, ఏయంసీ ఛైర్మన్ రాముడు శ్రీరాములు జిల్లి మత్సహిరసంఘం అధ్యక్షులు అంద్రాజు. బాపు జయంతి వేడుకలు సభ్యులు శ్రీ చక్రివాధునుల రెడ్డిపృద్వీజి, మంగళగిరి హరిప్రసాద్‌లు పాల్గొన్నారు.

# 3000 మందితో అంతర్జాతీయ ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సదస్సు






సదస్సులో పాల్గొన్న పారిశ్రామికవేత్తలు, ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న అలియాబట్

**రాజధాని డెస్క్ ,న్యూఢిల్లీ :** దేశరాజధాని ఢిల్లీలోని తాజ్ ప్యాలెస్ లో డిసెంబరు 16,17ల్లో అంతర్జాతీయ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల సదస్సు టీఐఈ (టై) జరిగింది. దీనికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న 3000 మంది పారిశ్రామిక వేత్తలంతా హాజరయ్యారు. ఒకరి భావాలను, ఆలోచనలను, సృజనాత్మకతను పంచుకునేందుకు ఈ వేదిక రూపుదిద్దుకుందని సంస్థ అధ్యక్షుడు పేర్కొన్నారు. రానున్న తరంలో అత్యుత్తమ పారిశ్రామిక వేత్తలను రూపొందించేందుకు టై కృషి చేస్తుందని వక్తలు పేర్కొన్నారు. భారత్, అమెరికా, సింగపూర్, ఆస్ట్రేలియా, దుబాయ్, నుంచి వినియోగదారులు, సలహాదారులు, పెట్టుబడీదార్లు, భాగస్వాములు ఈ సదస్సులో పాల్గొన్నారు. మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ , ఇంటర్‌నెట్ , పారిశ్రామిక అవకాశాలపై చర్చించారు. భారతదేశంలో బ్రాండెడ్ వస్తువుల ఉత్పత్తిలో వ్యవస్థాపకులకు ఉన్న అవకాశాలను వెల్లడించారు. ఎస్‌బ్యాంకు ఎండీ, సీఈఓ రానా కపూర్, నీతి అయోగ్ సీఈఓ అమితాబ్ కాంత్, ఊబర్ సహ వ్యవస్థాపకుడు ట్రావిస్ కలానిక్, ఇండస్ట్రియల్ పాలసీ, ప్రమోటర్ కార్యదర్శి రమేష్ అభిలేష్, సంజయ్ మల్హోత్రా, ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వశాఖ కార్యదర్శి అరుణ సౌందర్యరాజన్ , కొటక్ మహీంద్ర ఎండీ ఉదయ్‌కొటక్ ఇంకా దేశ, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలంతా ఈ సమావేశాల్లో పాల్గొని అమూల్యమైన సలహాలను అందించారు.

ప్రపంచవ్యాప్తంగా విజయం సాధించిన పారిశ్రామికవేత్తలంతా 1992లో సిలికాన్ వ్యాలీలో ఈ 'టై'ను ప్రారంభించారు. ముందు తరంలో అత్యున్నత పారిశ్రామికవేత్తలను అందించే దిశలో కృషి సల్పుతున్నారు. దీనిలో పేర్కొన్న అంశాలు ప్రపంచంలోని టాప్ 10లో చోటు చేసుకున్నాయని వర్త్ మ్యాగజైన్ తెలిపింది. సమావేశంలో ప్రతిపాదనలను ఎకనామిక్ ఫోరం ప్రశంసించింది. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను అందించడంలో టై అతిపెద్ద సంస్థగా పేరొందింది. పరిశ్రమలు స్థాపించి అజేయంగా నిలిచిన ,యువ పారిశ్రామికవేత్తలకు, ఉత్పత్తి రంగంల్లో అత్యంత ప్రతిభను కనబరచిన వారికి పురస్కారలను అందచేశారు.

**అలియాభట్**


సినిమానటిగా ఉత్పత్తుల ప్రచారకార్యకర్తగా పాల్గొన్నప్పటికీ, ఆ సంస్థ ఉత్పత్తిలోని న్యాణ్యతాప్రమాణాల విషయంలో అవగాహన ఉండదని అందువల్ల సదరు కంపెనీనే బాధ్యులను చేయాలని ఆమె టై లో కోరారు.ఇకపై నిపుణులతో చర్చించి ఏ బ్రాండులైనా ప్రమోట్ చేయాలో నిర్ణయించుకుంటామన్నారు.




**ఉదయ్‌కొటక్, కొటక్ మహీంద్ర ఎండీ**

ప్రభుత్వం అమలు జరిపిన నోట్లరద్దు, నగదురహిత లావాదేవీలతో బ్యాంకింగ్ రంగం అభివృద్ధి చెందుతుందన్నారు.

## ఐలా ఎన్నికల్లో సాధిక్‌కే విజయావకాశాలు



**రాజధాని ప్రతినిధి, ఆటోనగర్ :** విజయవాడ జవహర్ ఆటోనగర్‌లో జరగనున్న ఐలా చైర్మన్ ఎన్నికల్లో ఎండీ సాధిక్‌కే అధిక శాతం మద్దతు వస్తోంది. నిరంతరం కార్మికులతో మమేకమై వారి సాధకబాధకాల్లో పాలుపంచుకొని, కార్మికుల సమస్యలపై పోరాడే సాధిక్‌నే గెలిపించుకుంటామని ఇండస్ట్రీయల్ ఎస్టేట్ ఫెస్ 1, ఫేస్ 2 సభ్యులు ఆదాయపు చెల్లింపుదారులు, సాంకేతిక నిపుణులు, షాపు యజమానులు తెలిపారు. ఐలా ఏర్పాటుకు సాధిక్ అశేష కృషి చేశారని లారీ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ తెలిపింది. అందరికి అందుబాటులో ఉండే సాధిక్ ఆటోనగర్‌లోని అన్ని వర్గాల వారి సంక్షేమానికి కృషి చేయగల సత్తాని తెలివితేటలు ఉన్నాయన్నారు. ప్రభుత్వంలోను,ప్రతినిధులతోనూ ఆయనకు గల పరిచయాలు ఐలా అభివృద్ధికి దోహదపడతాయని భావిస్తున్నామన్నారు. గతంలో జరిగిన ఎన్నికల కన్నా ఈ సారి ఎన్నికలు రసవత్తరంగా ఆసక్తికరంగానూ ఉంటాయని తెలుస్తోంది. ఈ ఎన్నికలను అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీల ప్రముఖులు నిశితంగా పరిశీలుస్తున్నట్లు సమాచారం. సానుకూల వాతావరణం మరింత పెరిగి ఐలా ఎన్నికల్లో ఎండీ సాధిక్ విజయం సాధించే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

## ఎయిర్‌పోర్టుల్లో బయోమెట్రిక్ షురూ....



**న్యూఢిల్లీ:** ఇప్పటి వరకు విమానాశ్రయంలోకి ప్రవేశించాలంటే టికెట్‌తో పాటు సంబంధిత గుర్తింపు పత్రాలు తీసుకెళ్లాల్సి వచ్చేది. ఒక్కోసారి అవి మర్చిపోతే ఇక అంతేసంగతులు. ఇకపై ఇటువంటి బాధలకు స్వస్తి పలుకుతూ, కేవలం వేలిముద్ర సాయంతో విమానాశ్రయాల్లోకి ప్రవేశించొచ్చు. ఈ విధానం అమలుపై విమానయాన శాఖ అధ్యయనం చేస్తోంది. ఇప్పటికే దీన్ని హైదరాబాద్‌లో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నారు. ఇప్పటి వరకు దేశంలో 100 కోట్ల మందికి ఆధార్ కార్డులను జారీ చేశారు. ఆ సమయంలో వేలిముద్రలతో పాటు, ఐరిస్ స్కాన్స్‌ను తీసుకున్నారు. వాటిని ఇప్పటికే నేషనల్ డిజిటల్ రిజిస్ట్రీకి పంపారు. అయితే, ఇకపై విమాన టికెట్ బుక్ చేసుకునేటప్పుడే ఆధార్ వివరాలను నమోదు చేసుకుంటారు. దీంతో విమానాశ్రయాల్లో కేవలం వేలిముద్ర వేయడం ద్వారా లోపలికి ప్రవేశించే వీలుంటుంది. అయితే దేశీయ విమానాల్లో ప్రయాణించేందుకు మాత్రమే ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుందని, విదేశీ విమనాల్లో ప్రయాణించాలంటే పాస్‌పోర్టు తప్పనిసరిగా కలిగి ఉండాలని విమానయానశాఖకు చెందిన ఓ సీనియర్ అధికారి తెలిపారు. హైదరాబాద్‌లో చేపట్టిన పైలట్ ప్రాజెక్టు సత్ఫలితాలు రావడంతో రానున్న రోజుల్లో ఢిల్లీ, ముంబయి, బెంగళూరు విమానాశ్రయాల్లో అమలు చేయనున్నట్లు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ గురుప్రసాద్ మహాపాత్ర తెలిపారు.

## క్రిస్మస్, సంక్రాంతికి ఉచితంగా సరకుల పంపిణీ

**రాజధానిప్రతినిధి, అమరావతి :** రాష్ట్రంలోని 1.34 కోట్ల మంది రేషన్ కార్డుదారులకు ఉచితంగా 6 రకాల సరుకులతో క్రిస్మస్, సంక్రాంతికి చంద్రన్న కానుకను అందజేయనున్నట్లు పౌర సరఫరాల శాఖ మంత్రి పరిటాల సునీత తెలిపారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 20 నుంచి 25 వరకు క్రిస్మస్ కానుకను, జనవరి 1 నుంచి 15 వరకు సంక్రాంతి కానుకను డీలర్ల ద్వారా పంపిణీ చేస్తామని చెప్పారు. 'చంద్రన్న కానుక' సరుకుల్లో నాణ్యత లోపిస్తే సరఫరా చేసిన కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. నోట్ల రద్దు వల్ల ప్రజలు ఇబ్బంది కలగకుండా ఈ నెల రేషన్ నగదు చెల్లించకుండానే అంద జేశామన్నారు. త్వరలో రూ.300తో ఒక కిట్‌లాగా పెట్టి రేషన్ దుకాణాల ద్వారానే సరుకులను ప్రజలకు అందించబోతున్నామని మంత్రి సునీత తెలిపారు. ఇక, గుంటూరు జిల్లా తెనాలిలోని పౌర సరఫరా గోదాములో పంపిణీకి సిద్ధంగా ఉన్న 'చంద్రన్న కానుక' సరుకులను మంత్రి సునీత శుక్రవారం పరిశీలించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో తర్వరలోనే 100 అన్న క్యాంటీన్లు ప్రారంభించబోతున్నట్లు తెలిపారు.




## కుల, మత గొడవలు మనకొద్దు : లోకేశ్




**రాజమహేంద్రవరం, :** ఏపీ భవిత యువతమీదే ఆధారపడి ఉంది. అనేక కష్టాలున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. 'కుల మతాలు మనకొద్దు. ప్రాంతాల గొడవలు వద్దు. ఓర్వలేక కొందరు కుల, మతాల చిచ్చు పెడుతున్నారు. మన భవిష్యత మన చేతుల్లోనే ఉంది. ఐక్యంగా ముందుకు సాగుదాం' అని టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేశ్ పిలుపునిచ్చా రు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో ఎన్టీఆర్ ట్రస్టు, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, వికాస ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగే భారీ జాబ్‌మేళాను శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగసభలో లోకేశ్ మాట్లాడారు. రూ.16వేల కోట్ల లోటు బడ్జెట్ అయినా చంద్రబాబు ఇబ్బందులన్నింటినీ అవకాశాలుగా మార్చుకుని అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని చెప్పారు. 'సైబరాబాద్ ఒకప్పుడు రాళ్లు రప్పలతో నిండి ఉండేది. దానిని చంద్రబాబు హైటెక్ సిటీగా తీర్చిదిద్దారు. అదేవిధంగా నేడు ఏపీ అభివృద్ధి పునాది వేస్తున్నారు.' అని తెలిపారు. సీఎం చంద్రబాబు కృషివల్లనే రాష్ట్రానికి హీరోమోటార్స్, ఆసియన్ పెయింట్స్ వంటి ప్రముఖ కంపెనీలు వస్తున్నాయని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులు, ఎన్టీఆర్‌ను ఆదర్శంగా తీసుకున్నట్టుగా చంద్రబాబును కూడా యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కాగా, రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల, ఎస్‌కేవీటీలలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 19,929 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు.




## రాయపూడిలో ఘనంగా సెమీక్రిస్మస్

**రాజధానిప్రతినిధి- తుళ్లూరు :** మండల కేంద్రమైన రాయపూడి గ్రామంలో లూర్ధుమాత దేవాలయములో విచారణ గురువులు ఫాదర్ ప్రానిన్స్, శౌరిరెడ్డి అధ్వర్యంలో బుధవారం రాత్రి 7 గంటలకు సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆ తరువాత జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పెద్ద సంఖ్యలో భక్తులు,సంఘ పెద్దలు పాల్గొన్నారు. క్రిస్మస్ పండగ ఘనతను చాటి చెప్పే విధంగా చిన్నారులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. అనంతరం ఫాదర్, సంఘ పెద్దలు, ఉపదేశి ప్రసాద్, సిస్టర్లు సెమీ క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి క్రిస్మస్ సంబరాలు జరిపారు.







## పైడమ్మ అమ్మవారి గ్రామ ఊరేగింపు


**రాజధానిప్రతినిధి, పెడన :** పైడమ్మ అమ్మవారి గ్రామ ఊరేగింపు ఈనెల 23 శుక్రవారం రాత్రి పెడన పురవీధుల్లో మంగళవాయిద్యాలు, విద్యుత్ దీపాలంకరణ, బాణా సంచాలతో ఘనంగా జరుపబడును. కావున భక్తులందరూ అమ్మవారి ఊరేగింపులో పాల్గొని అమ్మవారి ఆశీస్సులకు పాత్రులు కావాలని వ్యవస్థాపక ధర్మకర్తలు తోటనాగేశ్వరరావు, తోట వెంకటరామారావులు కోరారు . 25 తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు ఆలయ ప్రాంగణంలో అన్నసమారాధన జరుగుతుందని ఆలయ మేనేజర్ జక్కా ధర్మారాయుడు తెలిపారు

## ఏటీఎం పిన్ మర్చిపోయినా పర్వాలేదు

**గుంటూరు, చిలకలూరిపేట :** ఏటీఎం నుంచి డబ్బులు తీసుకోవాలన్నా, జమ చేయాలన్నా, ఆన్ లైన్ లో ఏమైనా వస్తువులు కొనుగోలు చేయాలన్నా, సరుకులు ఆర్డర్ చేసి స్వైపింగ్ మిషన్ ద్వారా చెల్లింపులు చేయాలన్నా ఏటీఎం కార్డును ఉపయోగించాల్సిందే. ఇందులో పిన్ నంబర్ చాలా కీలకం. సాధారణంగా ఏటీఎం పిన్ మరిచిపోతే కార్డు బ్లాక్ చేయడం లేదా కొత్త కార్డుకు అప్లయ్ చేయడం లాంటివి చేస్తాం. బ్లాక్ చేసిన ఏటీఎం కార్డు స్థానంలో కొత్త కార్డు పొందాలంటే ఎంతో వ్యయప్రయాసలతో కూడుకున్నది. ఇప్పుడున్న సాంకేతికతను ఉపయోగించి సులువుగా పిన్ నంబరును తెలుసుకోవచ్చు.

**ఏం చెయ్యాలంటే...**

దగ్గరలోని బ్యాంకు ఏటీఎం సెంటర్‌కు వెళ్లి ఏటీఎంలో కార్డును పెట్టాలి. అలా పెట్టిన వెంటనే కొన్ని ఆప్షన్లు వస్తాయి. వాటిలో బ్యాంకింగ్ ఆప్షన్‌ను సెలక్ట్ చేయాలి. దీనిలో పిన్ జనరేట్ లేదా ఏటీఎం పిన్ రీసెట్ ఆప్షన్ సెలక్ట్ చేసుకోవాలి. అలా సెలక్ట్ చేసిన వెంటనే బ్యాంకు అకౌంట్ నంబరు ఎంటర్ చేయమని అడుగుతుంది. వెంటనే ఆ నంబరును ఎంటర్ చేయాలి. అనంతరం ఫోన్ నంబరును ఎంటర్ చేయమనే ఆప్షన్ వస్తుంది. అప్పుడు బ్యాంకు ఖాతాకు అనుసంధానమైన ఫోన్ నంబరును ఎంటర్ చేయాలి. వెంటనే ఫోనుకు ఓటీపీ (వనటైం పాస్‌వర్డ్) వస్తుంది. ఓటీపీని ఎంటర్ చేసిన తరువాత చేంజ్ పిన్ నంబరు ఆప్షన సెలక్ట్ చేసి నచ్చిన, బాగా గుర్తుండే నాలుగు అక్షరాల పిన్ నంబరును పెట్టుకోవచ్చు. దీంతో పాత పిన్ నంబరు తొలగిపోయి కొత్త పిన్ నంబరు యాక్టివేట్ అవుతుంది. ఇలా కేవలం నిమిషాల వ్యవధిలోనే ఏటీఎం పిన్ నంబరును తెలుసుకోవచ్చు.




Editor : Pattan Hussain Khan, Printed and Published by him on behalf of Vastitude media pvt ltd. Published at 6-45/1, Rayapudi Post, Thullur Mandal, Guntur District, AP. 522237. Printed at Jagathi Publications Ltd.D.No: 5-625,Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. Cell: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622. Postal Regd. No.GTR/84/2016-18